# లోకల్ గైడ్

LGTV

జాతీయ దినపత్రిక

LOCAL NEWS GOBAL FOCUS

తెలంగాణ www.localguidenews.com RNI No:APBIL/2013/50718 ఆంధ్రప్రదేశ్

ప్రచురణ : , తెలంగాణ | సంపుటి 14, | సంచిక ,132 | పేజీలు -12 | మంగళవారం - 10 - మార్చి - 2026 | వెల రూ.2/-

PUBILSHED FROM RANGAREDDY, HYDERABAD, circulated by Adilabad,Bhadradri Kothagudem,Hanumakonda. Jagtial,,Jangoan,Jayashankar Bhupalapally,Jogulamba Gadwal, Kamareddy,Karimnagar,Khammam, Kumuram Bheem Asifabad, Mahabubabad, Mahabubnagar, Mancherial, Medak ,Medchal Malkajgiri, Mulugu, Nagarkurnool,Nalgonda, Narayanpet, Nirmal, Nizamabad, Peddapalli, Rajanna Sircilla, Sangareddy, Siddipet, Suryapet, Vikarabad, Wanaparthy, Warangal, Yadadri Bhuvanagiri



లోకల్ గైడ్ తెలంగాణ www.localguidenews.com

విలేకరులు కావలెను

సరికొత్త హంగులతో నూతన ఒరవడితో వెలువడుతున్న లోకల్ గైడ్ జాతీయ తెలుగు దినపత్రికలో పని చేయుటకు తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలలో జిల్లా ఇన్చార్జీలు, స్టాఫ్ రిపోర్టర్లు, నియోజకవర్గాల ఆర్సీలు,మరియుమండలాల వారిగా రిపోర్టర్లు కావలెను. ADVERTISEMENT మేనేజర్లు కావలెను అనుభవము ఉన్నవారికి ప్రాధాన్యత ఇవ్వబడును సంప్రదించండి

8977761499/9110308094


## భారత్‌కు కృతజ్ఞతలు తెలిపిన ఇరాన్...!

ఢిల్లీ: పశ్చిమాసియాలో ఉద్రిక్త పరిస్థితులు కొనసాగుతున్న వేళ, కొచ్చి ఓడరేవులో తమ యుద్ధనౌకకు ఆశ్రయం కల్పించినందుకు భారత్‌కు ఇరాన్ కృతజ్ఞతలు తెలిపిందని విదేశీ వ్యవహారాల శాఖ మంత్రి ఎస్. జైశంకర్ వెల్లడించారు. రాజ్యసభలో పశ్చిమాసియా పరిస్థితులపై ఆయన కీలక ప్రకటన చేశారు. శ్రీలంక సమీపంలో మిగతా..2లో



## ఢిల్లీ లిక్కర్ స్కామ్... కవిత, కేజ్రీవాల్ కు ఢిల్లీ హైకోర్టు నోటీసులు



- సీబీఐ కేసులో నిందితులను విముక్తి చేసిన రౌస్ అవెన్యూ కోర్టు
- కోర్టు తీర్పును ఢిల్లీ హైకోర్టులో సవాల్ చేసిన సీబీఐ
- రివిజన్ పిటిషన్ పై వివరణ ఇవ్వాలంటూ నిందితులకు హైకోర్టు నోటీసులు

2లో

# ఒలింపిక్స్ లక్ష్యంగా క్రీడాకారులకు శిక్షణ ఇవ్వాలి...


## గచ్చిబౌలి ఔట్‌డోర్ స్టేడియంను పునరుద్ధరించాం

- ప్రభుత్వానికి మద్దతుగా నిలబడండి
- ఒలంపిక్స్‌లో రాష్ట్ర క్రీడాకారులు సత్తా చాటడమే లక్ష్యంగా క్రీడా ప్రణాళికలు సిద్ధం చేయాల
- క్రీడాకారులకు శిక్షణ ఇచ్చేందుకు వీలుగా తెలంగాణలో అన్ని సౌకర్యాలతో పాటు స్పోర్ట్స్ యూనివర్సిటీ నిర్మాణాలు ఉండాలి
- యంగ్ ఇండియా స్పోర్ట్స్ వర్సిటీపై సీఎం రేవంత్ రెడ్డి సమీక్ష





తెలంగాణలోని స్పోర్ట్స్ యూనివర్సిటీ నిర్మాణంపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సమీక్షించారు. ఒలింపిక్స్, కామన్‌వెల్త్ క్రీడలకు తెలంగాణ ఆతిథ్యమిచ్చేలా, ఒలంపిక్స్‌లో రాష్ట్ర క్రీడాకారులు మిగతా..2లో




## ఇంకా ఏం కావాలో చెప్పండి

- ఎన్ని నిధులైనా ఇచ్చేందుకు సర్కారు సిద్ధంగా ఉంది
- మీరాలం చెరువుపై రూ.300 కోట్లతో తీగల వంతెన నిర్మిస్తున్నాం
- పర్యాటక కేంద్రాలుగా తటాకాలు
- బతుకమ్మకుంటను ఇటీవల అభివృద్ధి చేశాం
- బమ్‌రుఖ్‌నుద్దౌలా చెరువు ప్రారంభోత్సవంలో సీఎం రేవంత్‌రెడ్డి

2లో

## ఏపీలో డ్రగ్స్ సంస్కృతి పెరిగిపోవడానికి జగన్ ప్రభుత్వమే కారణం



అమరావతి: వైసీపీ అధినేత జగన్ లక్ష్యంగా ఏపీ కాంగ్రెస్ చీఫ్ షర్మిల ధ్వజమెత్తారు. తూర్పుగోదావరి జిల్లా దేవరపల్లి మండలం దుద్దుకూరులో నిర్వహించిన 'ఉపాధి హామీ పరిరక్షణ యాత్ర'లో భాగంగా ఆమె వైసీపీ ఐదేళ్ల పాలనపై నిప్పులు చెరిగారు. జగన్ హయాంలో లిక్కర్ మాఫియా రాజ్యమేలిందని, నాసిరకం మద్యంతో ప్రజల ఆరోగ్యాన్ని పాడుచేయడమే కాకుండా రాష్ట్ర ఆదాయాన్ని కూడా కొల్లగొట్టారని ఆమె ఘాటుగా విమర్శించారు. రాష్ట్రంలో డ్రగ్స్ సంస్కృతి పెరిగిపోవడానికి మిగతా..2లో

## ఆడబిడ్డల కన్నీళ్లు మీకు మంచిది కాదు



ఖమ్మం జిల్లా వెలుగుమట్లలో ఇళ్ల కూల్చివేతల బాధితులను తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు, ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత ఇవాళ పరామర్శించారు. ఇళ్లు కోల్పోయి కన్నీరు పెట్టుకుంటున్న మహిళలను చూసి ఆమె చలించిపోయారు. ఈ సందర్భంగా కవిత మాట్లాడుతూ.. ఆడబిడ్డల దుఃఖం, మిగతా..2లో

# వైకాపా హయాంలోని తప్పులను సరిదిద్దుతున్నాం

## పేదవాడి ఆరోగ్యం కంటే వాళ్లకు డబ్బులే ముఖ్యమా?

- కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ల్యాండ్ టైటిలింగ్ చట్టం రద్దు
- రికార్డులు తారుమారు చేయకుండా పక్కాగా పట్టా ఇవ్వాలి
- క్యూఆర్ కోడ్‌తో పట్టాదారు పాసుపుస్తకాలు ఇస్తున్నాం
- ఒక్క పైసా కూడా అవినీతి లేకుండా పట్టా ఇప్పించే బాధ్యత కూటమి ప్రభుత్వానిది




నంద్యాల: వైకాపా హయాంలో జరిగిన తప్పులను సరిదిద్దుతున్నామని సీఎం చంద్రబాబు అన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ల్యాండ్ టైటిలింగ్ చట్టాన్ని రద్దు చేసినట్లు గుర్తు చేశారు. రికార్డులు తారుమారు చేయకుండా పక్కాగా పట్టా ఇవ్వాలని నిర్ణయించినట్లు చెప్పారు. మిగతా..2లో



2లో

## ఏపీలో టెన్త్ హాల్‌టికెట్లపై క్యూఆర్ కోడ్.. ఇక పరీక్షా కేంద్రం వెతకడం ఈజీ!

- క్యూఆర్ కోడ్ స్కాన్ చేస్తే సులభంగా పరీక్షా కేంద్రం గుర్తింపు
- విద్యార్థుల ఇబ్బందుల నివారణకు ప్రభుత్వ కొత్త ఆలోచన
- హాల్‌టికెట్‌తో ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణ సౌకర్యం

## రాహుల్ బంధు కింద రేవంత్ రెడ్డి రూ.1000 కోట్లు పంపిస్తున్నారు: కేటీఆర్



- కేసీఆర్ హయాంలో డిసెంబర్ నెలలో రైతుబంధు పడేదన్న కేటీఆర్

మిగతా..2లో

## వైసీపీ ప్రభుత్వ నిర్లక్ష్యం వల్ల రాష్ట్రంలో చెత్త సమస్య తీవ్ర రూపం దాల్చింది: నారాయణ



2లో

వైసీపీ పాలనను చెత్త పాలనగా అభివర్ణించిన నారాయణ

ఇప్పటి వరకు కోటి 15 లక్షల టన్నుల చెత్తను క్లియర్



## దేశంలో మహిళా బిలియనీర్ ప్రజాప్రతినిధులు.. టాప్-3 ఏపీ నుంచే!

- దేశంలో 14 మంది మహిళా ప్రజాప్రతినిధులు బిలియనీర్లుగా గుర్తింపు
- అత్యంత సంపన్నుల జాబితాలో తొలి మూడు స్థానాలు ఏపీ ఎమ్మెల్యేలవే
- రూ.716 కోట్లతో టీడీపీ ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డికి మొదటి స్థానం
- చట్టసభల్లో మహిళల ప్రాతినిధ్యం కేవలం 10 శాతమేనన్న ఏడీఆర్

2లో

## విద్యార్థినులకు ఎలక్ట్రిక్ స్కూటర్లు ఇస్తామన్న రేవంత్ వ్యాఖ్యలపై బండి సంజయ్ విమర్శలు

- ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలు పెండింగ్‌లో ఉన్నాయన్న సంజయ్
- పెన్షన్లు ఇవ్వడానికి నిధులు లేవని సాకులు చెబుతున్నారని మండిపాటు
- మూసీ ప్రాజెక్టు కోసం వేల కోట్లు ఎక్కడి నుంచి వస్తున్నాయని ప్రశ్న



హైదరాబాద్: కాలేజీ విద్యార్థినులకు ఎలక్ట్రిక్ స్కూటర్లు పంపిణీ చేస్తామని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేసిన ప్రకటన రాష్ట్ర రాజకీయాల్లో మిగతా..2లో

## రూ.294 కోట్లతో కృష్ణా నదికి వరద రక్షణ గోడ నిర్మాణం

తాడేపల్లి వాసుల దశాబ్దాల కల సాకారం

- ఇచ్చిన మాట నిలబెట్టుకున్న మంత్రి లోకేశ్..
- తాడేపల్లి రిటైనింగ్ వాల్‌కు శంకుస్థాపన చేసిన మంత్రి లోకేశ్
- 50 వేల మందికి వరద ముంపు నుంచి శాశ్వత పరిష్కారం
- పైల్-రాఫ్ట్ టెక్నాలజీతో భూకంపాలను తట్టుకునేలా నిర్మాణం
- నులకపేటలో రూ.65 లక్షలతో కమ్యూనిటీ హాల్ ప్రారంభం



అమరావతి: ఏపీ మంత్రి నారా లోకేశ్ తన నియోజకవర్గం మంగళగిరి ప్రజలకు ఇచ్చిన మరో కీలక హామీని నెరవేర్చారు. దశాబ్దాలుగా పెండింగ్‌లో ఉన్న తాడేపల్లి రిటైనింగ్ వాల్ (వరద రక్షణ గోడ) నిర్మాణ పనులకు ఆయన శంకుస్థాపన చేశారు. రూ.294.20 కోట్ల అంచనా వ్యయంతో మిగతా..2లో

## ఢిల్లీ లిక్కర్ స్కామ్...
# కవిత, కేజ్రీవాల్ కు ఢిల్లీ హైకోర్టు నోటీసులు

ఢిల్లీ: దేశ రాజకీయాల్లో ప్రకంపనలు సృష్టించిన ఢిల్లీ లిక్కర్ స్కామ్ మళ్లీ కీలక మలుపు తిరిగింది. ఫిబ్రవరి 27న రౌస్ అవెన్యూ కోర్టు అరవింద్ కేజ్రీవాల్, మనీశ్ సిసోడియా, కల్వకుంట్ల కవిత సహా మొత్తం 23 మందిని ఈ కేసు నుండి విముక్తి చేస్తూ తీర్పును వెలువరించిన సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలో కోర్టు తీర్పును ఢిల్లీ హైకోర్టులో సీబీఐ సవాల్ చేసింది. ఈ క్రమంలో సీబీఐ పిటిషన్ పై ఈరోజు హైకోర్టు విచారణ జరిపింది. ఈ విచారణలో భాగంగా ధర్మాసనం కేజ్రీవాల్, కవిత, సిసోడియాతో పాటు మిగిలిన నిందితులందరికీ నోటీసులు జారీ చేసింది. సీబీఐ దాఖలు చేసిన ఈ రివిజన్ పిటిషన్‌పై వివరణ ఇవ్వాలని ఆదేశించింది. విచారణ సందర్భంగా సీబీఐ తరపున హాజరైన సొలిసిటర్ జనరల్ తుషార్ మెహతా వాదనలు వినిపిస్తూ... విచారణాధికారిపై కోర్టు చేసిన వ్యాఖ్యలు దర్యాప్తు సంస్థల మనోధైర్యాన్ని దెబ్బతీసేలా ఉన్నాయని పేర్కొన్నారు. దీనిపై స్పందించిన హైకోర్టు, దర్యాప్తు సంస్థ, విచారణాధికారిపై ట్రయల్ కోర్టు చేసిన ప్రతికూల వ్యాఖ్యలపై స్టే విధిస్తూ కీలక ఉత్తర్వులు జారీ చేసింది. అంతేకాకుండా, సీబీఐ కేసులో నిందితులు విడుదలయ్యారు కాబట్టి ఈడీ దాఖలు చేసిన మనీ లాండరింగ్ కేసు విచారణను కూడా నిలిపివేయాలని నిందితుల తరపు న్యాయవాదులు కోరగా.. హైకోర్టు భిన్నంగా స్పందించింది. సీబీఐ రివిజన్ పిటిషన్‌పై నిర్ణయం తీసుకునే వరకు మనీ లాండరింగ్ కేసు విచారణను వాయిదా వేయాలని ట్రయల్ కోర్టుకు సూచించింది. తదుపరి విచారణను వచ్చే సోమవారానికి వాయిదా వేసింది.

# దిగివచ్చిన బంగారం..
# భారీగా తగ్గిన వెండి ధరలు

ఢిల్లీ: కొంతకాలంగా నిలకడగా కొనసాగుతున్న బంగారం, వెండి ధరలు ఇవాళ ఒక్కసారిగా కుప్పకూలాయి. అంతర్జాతీయంగా పలు అనిశ్చితులు కొనసాగుతున్నప్పటికీ కీలకమైన లోహాల ధరలు తగ్గడం మార్కెట్ వర్గాలను ఆశ్చర్యానికి గురిచేస్తోంది. ఈ రోజు బులియన్ మార్కెట్‌లో పసిడి, వెండి ధరలు భారీగా పతనమయ్యాయి. ఉదయం 10:30 గంటల సమయానికి హైదరాబాద్ మార్కెట్‌లో 24 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ. 1960 తగ్గి రూ. 1,61,680కి చేరుకుంది. అలాగే, 22 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ. 1800 తగ్గి రూ. 1,48,200 వద్ద నిలిచింది. దీంతో పసిడి కొనుగోలు చేయాలనుకునే వారికి కాస్త ఊరట లభించినట్లయింది.

వెండి ధరలోనూ భారీ తగ్గుదల

మరోవైపు వెండి ధరలోనూ భారీ తగ్గుదల నమోదైంది. ఇవాళ ఒక్కరోజే కిలో వెండిపై ఏకంగా రూ. 5 వేలు తగ్గింది. ఈ తగ్గుదల తర్వాత హైదరాబాద్‌లో కిలో వెండి ధర రూ. 2.90 లక్షలకు చేరగా, దేశ రాజధాని ఢిల్లీలో రూ. 2.80 లక్షలుగా ఉంది. స్థిరంగా సాగుతున్న ధరలు ఒక్కసారిగా భారీగా తగ్గడంతో మార్కెట్లో ఆసక్తి నెలకొంది.

## రాష్ట్రపతికి అవమానం..
## పాత ఫొటోతో మోదీని ఇరుకునపెట్టిన మమత

ఢిల్లీ: పశ్చిమ బెంగాల్ ముఖ్యమంత్రి మమతా బెనర్జీ, ప్రధాని నరేంద్ర మోదీ మధ్య రాజకీయ వివాదం మరోసారి తారస్థాయికి చేరింది. రాష్ట్రపతి ద్రౌపది ముర్ముకు తమ ప్రభుత్వం అగౌరవం కలిగించిందంటూ ప్రధాని చేసిన విమర్శలకు సీఎం మమత ఒక పాత ఫోటోతో ఘాటుగా బదులిచ్చారు. రాష్ట్రపతి నిలబడి ఉండగా ప్రధాని కూర్చున్న ఫోటోను చూపిస్తూ.. అసలు గౌరవం ఇవ్వనిది ఎవరని ఆమె నిలదీశారు. మార్చి 7న రాష్ట్రపతి ద్రౌపది ముర్ము బెంగాల్ పర్యటనకు వెళ్లారు. ఈ సందర్భంగా బాగ్డోగ్రా విమానాశ్రయంలో తనకు స్వాగతం పలికేందుకు ముఖ్యమంత్రిగానీ, కేబినెట్ మంత్రులుగానీ రాకపోవడంపై రాష్ట్రపతి అసంతృప్తి వ్యక్తం చేశారు. దీనిపై స్పందించిన ప్రధాని మోదీ, టీఎంసీ ప్రభుత్వం ఒక గిరిజన మహిళా రాష్ట్రపతిని తీవ్రంగా అవమానించిందని, ఇది సిగ్గుచేటని విమర్శించారు. ఈ ఆరోపణలను సీఎం మమత తీవ్రంగా ఖండించారు. తాను ప్రజా సమస్యలపై కోల్‌కతాలో ధర్నాలో ఉన్నందునే రాలేకపోయానని, రాష్ట్ర ప్రభుత్వం తరపున మేయర్ హాజరయ్యారని వివరణ ఇచ్చారు. అంతేకాకుండా, 2024 మార్చిలో ఎల్‌కే అద్వానీకి భారతరత్న పురస్కారం అందించినప్పటి ఫోటోను ఆమె మీడియా ముందు ప్రదర్శించారు. ఆ ఫోటోలో రాష్ట్రపతి నిల్చుని ఉండగా ప్రధాని మోదీ కూర్చుని ఉన్నారని గుర్తుచేస్తూ.. బీజేపీ నేతలు తమకు గౌరవం గురించి నీతులు చెప్పవద్దని ఎదురుదాడికి దిగారు. ఈ రాజకీయ వివాదం ముదురుతున్న నేపథ్యంలో, కేంద్ర హోంమంత్రిత్వ శాఖ రంగంలోకి దిగింది. రాష్ట్రపతి పర్యటనలో జరిగిన ప్రోటోకాల్ ఉల్లంఘనలపై సమగ్ర నివేదిక ఇవ్వాలని పశ్చిమ బెంగాల్ ప్రభుత్వాన్ని ఆదేశించింది. దీంతో ఈ ఘటన పరిపాలనపరంగా కూడా ప్రాధాన్యం సంతరించుకుంది.

## వైసీపీ ప్రభుత్వ నిర్లక్ష్యం వల్ల రాష్ట్రంలో
# చెత్త సమస్య తీవ్ర రూపం దాల్చింది

అమరావతి: గత వైసీపీ ప్రభుత్వంపై ఏపీ మంత్రి నారాయణ విమర్శనాస్త్రాలు సంధించారు. జగన్ ఐదేళ్ల పాలనను 'చెత్త పాలన'గా అభివర్ణిస్తూ, ఆ సమయంలో పేరుకుపోయిన వ్యర్థాల సమస్య రాష్ట్రానికి పెను సవాలుగా మారిందని ఆయన మండిపడ్డారు. వైసీపీ హయాంలో పట్టణాల్లో పారిశుద్ధ్యం పడకేయడం వల్లే నేడు భారీస్థాయిలో చెత్త నిల్వలు పేరుకుపోయాయని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్రవ్యాప్తంగా సుమారు కోటి 53 లక్షల టన్నుల చెత్త నిల్వలు పేరుకుపోయాయని గుర్తించినట్లు మంత్రి వెల్లడించారు. ముఖ్యమంత్రి చంద్రబాబు ఆదేశాల మేరకు యుద్ధ ప్రాతిపదికన పారిశుద్ధ్య పనులు చేపట్టి, ఇప్పటివరకు కోటి 15 లక్షల టన్నుల చెత్తను క్లియర్ చేశామని వివరించారు. గత టీడీపీ ప్రభుత్వ హయాంలోనే పది 'వేస్ట్ టు ఎనర్జీ' (చెత్త నుంచి విద్యుత్) ప్లాంట్లు ప్రారంభించామని, వాటిలో రెండు పూర్తి చేశామని గుర్తుచేశారు. జగన్ ప్రభుత్వం ఆ ప్లాంట్లను పట్టించుకోకుండా నిర్లక్ష్యం చేయడం వల్లే నేడు రాష్ట్రంలో చెత్త సమస్య ఇంత తీవ్రరూపం దాల్చిందని ఆయన ధ్వజమెత్తారు. భవిష్యత్తులో ఈ సమస్య తలెత్తకుండా ప్రధాన నగరాల్లో పీపీపీ పద్ధతిలో అత్యాధునిక వేస్ట్ ఎనర్జీ పవర్ ప్లాంట్లు ఏర్పాటు చేస్తున్నామని నారాయణ పేర్కొన్నారు. వ్యర్థాల నిర్వహణలో శాస్త్రీయ పద్ధతులను అనుసరిస్తూ రాష్ట్రాన్ని పరిశుభ్రంగా తీర్చిదిద్దడమే తమ ప్రభుత్వ లక్ష్యమని ఆయన స్పష్టం చేశారు. నెల్లూరు జిల్లా అభివృద్ధి పనులపై సమీక్ష నిర్వహించిన ఆయన, పెండింగ్‌లో ఉన్న డ్రైనేజీ, తాగునీటి ప్రాజెక్టులను త్వరలోనే పూర్తి చేస్తామని ప్రజలకు హామీ ఇచ్చారు.

## రాహుల్ బంధు కింద రేవంత్ రెడ్డి
# రూ.1000 కోట్లు పంపిస్తున్నారు: కేటీఆర్

హైదరాబాద్: 'రాహుల్ బంధు' పథకం కింద ప్రతి సంవత్సరం రూ.1000 కోట్లు ఇచ్చి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తన పదవిని కాపాడుకుంటున్నారని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆరోపించారు. సిరిసిల్లలో జరిగిన ఒక కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ, కేసీఆర్ హయాంలో డిసెంబర్ నెలలో రైతుబంధు పడేదని, కానీ ఇప్పుడు కోతల సమయం వచ్చినా కాంగ్రెస్ ప్రభుత్వం వేయలేదని విమర్శించారు. రేవంత్ రెడ్డి ప్రభుత్వ పాలనలో రైతుబంధును నిలిపివేసి 'రాహుల్ బంధు' పేరుతో కొత్త పథకం తెచ్చారని ఎద్దేవా చేశారు. తన పదవిని కాపాడుకోవడం కోసం రేవంత్ రాహుల్ బంధు పథకం కింద గాంధీ కుటుంబానికి వెయ్యి కోట్ల రూపాయలు ఇస్తున్నాడని ఆరోపించారు. అందుకే కేసీఆర్ ముందే చెప్పారని, ఆలోచించి జాగ్రత్తగా ఓటు వేయాలని సూచించారని తెలిపారు. రేవంత్ రెడ్డి మూడుసార్లు రైతుబంధును ఎగ్గొట్టారని విమర్శించారు. "నేను రుణ మాఫీ చేశానని అనుకుంటున్నా, రైతుబంధు వేశానని అనుకుంటున్నా" అని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇటీవల అన్నారని, అసలు ఆయన ముఖ్యమంత్రేనా అని నిలదీశారు. మరి ముఖ్యమంత్రిగా మీరెందుకు ఉన్నారని ప్రశ్నించారు. రైతుబంధు వేస్తే, రుణమాఫీ ఇస్తే మీకు తెలియకుండా ఉండటమేమిటని అన్నారు. హైదరాబాద్‌లో దోమలు బాగా పెరిగిపోయాయని, కానీ నగరంలో చెత్తను మాత్రం తీయడం లేదని విమర్శించారు.

## విద్యార్థినులకు ఎలక్ట్రిక్ స్కూటర్లు ఇస్తామన్న
## రేవంత్ వ్యాఖ్యలపై బండి సంజయ్ విమర్శలు

హైదరాబాద్: కాలేజీ విద్యార్థినులకు ఎలక్ట్రిక్ స్కూటర్లు పంపిణీ చేస్తామని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేసిన ప్రకటన రాష్ట్ర రాజకీయాల్లో కొత్త చర్చకు దారితీసింది. అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా ప్రజా భవన్‌లో జరిగిన కార్యక్రమంలో సీఎం ఈ కీలక ప్రకటన చేయగా, దీనిపై కేంద్ర సహాయ మంత్రి బండి సంజయ్ 'ఎక్స్' వేదికగా తీవ్రస్థాయిలో విమర్శలు గుప్పించారు. ప్రభుత్వ ప్రాధాన్యతలు ఎటు వెళుతున్నాయో అర్థం కావడం లేదని ఆయన మండిపడ్డారు. బండి సంజయ్ తన విమర్శల్లో ప్రధానంగా కాలేజీ విద్యార్థుల ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలను ప్రస్తావించారు. ఓవైపు వేల కోట్ల ఫీజులు పెండింగ్‌లో ఉన్నాయని, దీని కారణంగా విద్యార్థులు ఇబ్బందులు పడుతుంటే... మరోవైపు, అవేమీ పట్టించుకోకుండా ఉచిత ఈవీ స్కూటర్లు ఇస్తామని వాగ్దానాలు చేయడం ప్రజలను వంచించడమేనని ధ్వజమెత్తారు. దళితులు, గిరిజనులకు పంపిణీ చేయడానికి భూములు లేవని చెబుతున్న ప్రభుత్వం, జర్నలిస్టులు, మూసీ బాధితులకు ఫ్యూచర్ సిటీలో స్థలాలు ఎలా ఇస్తుందని ఆయన ప్రశ్నించారు. పెన్షన్లు ఇవ్వడానికి నిధులు లేవని సాకులు చెబుతున్నారని... మరి, మూసీ ప్రాజెక్టు కోసం వేల కోట్లు ఎక్కడి నుంచి వస్తున్నాయని నిలదీశారు. రాష్ట్రంలో పాలన గాడి తప్పిందని బండి సంజయ్ అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తర్వాత ప్రజలకు దోమల బెడద పెరిగిందని... ప్రజలు తమ పని తాము చేసుకుంటున్నా, కాంగ్రెస్ నేతలు దోమల్లా వచ్చి ఇబ్బంది పెడుతున్నారని ఘాటు వ్యాఖ్యలు చేశారు.

# ఆడబిడ్డల కన్నీళ్లు మీకు మంచిది కాదు

ఈ సందర్భంగా కవిత మాట్లాడుతూ.. ఆడబిడ్డల దుఃఖం, వారి కన్నీళ్లు ప్రభుత్వానికి మంచిది కాదని హెచ్చరించారు. "నేను టూరిస్ట్‌ను కాదు. మీ సమస్యకు పరిష్కారం చూపేవరకూ ఇక్కడే ఉండి పోరాడతా" అని కవిత బాధితులకు భరోసా ఇచ్చారు. జిల్లా కలెక్టర్, మంత్రులు తక్షణమే వెలుగుమట్లకు వచ్చి బాధితులతో మాట్లాడి, వారి సమస్యలకు పరిష్కారం చూపాలని డిమాండ్ చేశారు. పేదల ఇళ్లపై బుల్డోజర్లు పంపడం అన్యాయమని మండిపడ్డారు. కొన్ని రాజకీయ పార్టీలు ఈ దుఃఖాన్ని కూడా రాజకీయం కోసం వాడుకుంటున్నాయని ఆమె ఆరోపించారు. గతంలో బీఆర్ఎస్ వాళ్లు కూడా ఇళ్లు కూల్చడానికి ప్రయత్నాలు చేశారని కవిత అన్నారు. ఎక్కడైతే ఇళ్లు కూల్చివేశారో అక్కడే తిరిగి స్థలాలు ఇచ్చి, ప్రభుత్వమే ఇళ్లు నిర్మించి ఇవ్వాలని ఆమె డిమాండ్ చేశారు. బాధితులకు న్యాయం జరిగే వరకు, సమస్యకు శాశ్వత పరిష్కారం దొరికేంత వరకు ప్రభుత్వంపై ఒత్తిడి తెస్తానని కవిత స్పష్టం చేశారు.

# ఒలింపిక్స్ లక్ష్యంగా
# క్రీడాకారులకు శిక్షణ ఇవ్వాలి...



ఒలంపిక్స్‌లో రాష్ట్ర క్రీడాకారులు సత్తా చాటడమే లక్ష్యంగా క్రీడా ప్రణాళికలు సిద్ధం చేయాలని సీఎం రేవంత్ రెడ్డి ఆదేశించారు. ఒలింపిక్స్ లక్ష్యంగా క్రీడాకారులకు శిక్షణ ఇచ్చేందుకు వీలుగా తెలంగాణలో అన్ని సౌకర్యాలతో పాటు స్పోర్ట్స్ యూనివర్సిటీ నిర్మాణాలు ఉండాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశించారు. ఒలింపిక్స్, కామన్‌వెల్త్ క్రీడలకు తెలంగాణ ఆతిథ్యమిచ్చేలా, ఒలంపిక్స్‌లో రాష్ట్ర క్రీడాకారులు సత్తా చాటడమే లక్ష్యంగా క్రీడా ప్రణాళికలు సిద్ధం చేయాలని చెప్పారు. క్రీడలకు అవసరమైన మైదానాలు, యూనివర్సిటీ, శిక్షణ తదితర అంశాలపై క్రీడాశాఖకు సంబంధించి ముఖ్యమంత్రి ఉన్నతస్థాయి సమావేశంలో సమీక్షించారు. రాష్ట్రంలో తలపెట్టిన యంగ్ ఇండియా స్పోర్ట్స్ యూనివర్సిటీ అంతర్జాతీయ ప్రమాణాలు కలిగిన మైదానాలతో పాటు అన్ని సౌకర్యాలు కల్పించడంపై చర్చించారు. ఈ సందర్భంగా నిర్మాణాలకు సంబంధించిన పలు డిజైన్లను పరిశీలించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధికారులకు పలు సూచనలు చేశారు.

గచ్చిబౌలి ఔట్‌డోర్ స్టేడియంను పునరుద్ధరించాం

'గచ్చిబౌలి ఔట్‌డోర్ స్టేడియంను పునరుద్ధరించడంతో పాటు, స్టేడియం ఆవరణలో ఇండోర్ స్టేడియం, యూనివర్సిటీ కాంప్లెక్స్, హాస్టల్ భవనాలు, అన్ని రకాల క్రీడా మైదానాలు, శిక్షణకు అవసరమైన ఇతర సౌకర్యాలు ఉండేలా చర్యలు తీసుకోవాలి'అని సీఎం ఆదేశించారు. నగరంలోని కోట్ల విజయభాస్కర్ రెడ్డి స్టేడియం, ఎల్బీ స్టేడియం, సరూర్‌నగర్ స్టేడియంలను భవిష్యత్ అవసరాలు, క్రీడాకారులకు శిక్షణ, పోటీలకు అనుగుణంగా ఆధునీకరించాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశించారు. ఈ సమీక్షా సమావేశంలో మంత్రులు వాకిటి శ్రీహరి సైతం పాల్గొన్నారు.

ప్రభుత్వానికి మద్దతుగా నిలబడండి

'హైదరాబాద్ అత్యంత పురాతన, ప్రాముఖ్యత కలిగిన నగరం. ఆ ప్రాభవం కోల్పోయే ప్రమాదం ఉంది. దీన్ని ఒక సుందరమైన నగరంగా తీర్చిదిద్దాలన్న సంకల్పంతో పనిచేస్తున్నాం. బతుకమ్మ కుంటను అభివృద్ధి చేశాం. ఏడాది కిందట బుమ్-రుక్న్-ఉద్-దౌలా చెరువు ఎలా ఉంది. ఇప్పుడేలా ఉంది'అని సీఎం రేవంత్ రెడ్డి ప్రకటించారు. 'ఈ ఒరిజినల్ సిటీని అభివృద్ధి చేయడానికి అవసరమైన నిధులు మంజూరు చేయడానికి ప్రభుత్వం సిద్ధంగా ఉంది. ప్రస్తుతం కొనసాగుతున్న పనులను చూడండి. ఆ పనులను చూసి ప్రభుత్వానికి మద్దతుగా నిలవండి... అని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ముస్లిం సోదర సోదరీమణులకు ఈ సందర్భంగా రంజాన్ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ ప్రారంభోత్సవ కార్యక్రమంలో మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి , ఎంపీలు అసదుద్దీన్ ఓవైసీ,రాజ్యసభ సభ్యులు అనిల్ కుమార్ యాదవ్‌తో పాటు ప్రజా ప్రతినిధులు, ఉన్నధికారులు పాల్గొన్నారు.

హైదరాబాద్ గచ్చిబౌలి జీఎంసీ బాలయోగి స్టేడియంలో ప్రతిష్టాత్మక మహిళల FIH Hockey World Cup 2026 క్వాలిఫయర్స్ టోర్నమెంట్‌ను ముఖ్యమంత్రిరేవంత్ రెడ్డి ప్రారంభించారు. భారత్‌కు ఉరుగ్వే టీమ్‌కు మధ్య మ్యాచ్‌ను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి లాంఛనంగా ప్రారంభించారు. వచ్చే ఆగస్టులో బెల్జియం, నెదర్లాండ్స్‌లో జరగనున్న ప్రపంచ హాకీ కప్ కోసం క్వాలిఫయర్స్ మ్యాచ్‌లు హైదరాబాద్‌లో జరుగుతున్నాయి. 8వ తేదీ నుంచి 14వ తేదీ వరకు జరగనున్న ఈ క్వాలిఫైయింగ్ మ్యాచ్ టోర్నమెంట్‌లో 8 దేశాలు పాల్గొంటున్నాయి. గ్రూప్ - ఏ లో ఆస్ట్రియా, ఇంగ్లండ్, ఇటలీ, కొరియా దేశాలు, గ్రూప్ - బీ లో ఇండియా, స్కాట్‌లాండ్, ఉరుగ్వే, వేల్స్ జట్లు పాల్గొంటున్నాయి. ఈ ఈ కార్యక్రమంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితోపాటు మంత్రులు వాకిటి శ్రీహరి,పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, ఇతర ఎమ్మెల్యేలు పాల్గొన్నారు.

## రూ.294 కోట్లతో కృష్ణా నదికి
# వరద రక్షణ గోడ నిర్మాణం
### తాడేపల్లి వాసుల దశాబ్దాల కల సాకారం

మొదటి పేజి తరువాయి

రూ.294.20 కోట్ల అంచనా వ్యయంతో ఈ ప్రాజెక్టును చేపట్టనున్నారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీ మేరకు ఏడాదిలోనే పరిపాలన అనుమతులు, టెండర్ల ప్రక్రియ పూర్తి చేసి పనులకు శ్రీకారం చుట్టడం గమనార్హం. ప్రకాశం బ్యారేజీకి దిగువన కృష్ణా నది కుడి వైపున 0.9 కి.మీ నుంచి 2.610 కి.మీ వరకు ఈ గోడను నిర్మించనున్నారు. సాధారణ గోడలా కాకుండా భూమిలోకి 26 నుంచి 38 మీటర్ల లోతు వరకు 1,920 పైల్స్ వేసి, ఆధునిక పైల్-రాఫ్ట్ సాంకేతికతతో దీన్ని నిర్మిస్తారు. భవిష్యత్తులో 15 లక్షల క్యూసెక్కుల వరద ప్రవాహం వచ్చినా, భూకంపాలు సంభవించినా తట్టుకునేలా దీన్ని డిజైన్ చేశారు. ఈ రిటైనింగ్ వాల్ నిర్మాణం పూర్తయితే తాడేపల్లి పరిధిలోని సుందరయ్య నగర్, మహానాడు కాలనీ సహా పలు లోతట్టు ప్రాంతాల్లోని సుమారు 50 వేల మంది ప్రజల వరద కష్టాలు శాశ్వతంగా తీరనున్నాయి. అంతేకాకుండా అమరావతిలోని కొన్ని ప్రాంతాలకు, జాతీయ రహదారి 65కు కూడా ఈ గోడ రక్షణగా నిలుస్తుంది. ఈ కార్యక్రమాలతో పాటు మంత్రి లోకేశ్ నులకపేటలో నూతనంగా నిర్మించిన కమ్యూనిటీ హాల్‌ను కూడా ప్రారంభించారు. శ్రీరంగం ఫౌండేషన్ సహకారంతో రూ.65 లక్షల సీఎస్ఆర్ నిధులతో ఈ భవనాన్ని నిర్మించారు. నియోజకవర్గంలో మరిన్ని అభివృద్ధి కార్యక్రమాలకు శ్రీకారం చుట్టనున్నట్లు ఆయన తెలిపారు.

## భారత్‌కు కృతజ్ఞతలు తెలిపిన ఇరాన్...!

మొదటి పేజి తరువాయి

శ్రీలంక సమీపంలో ఇరాన్‌కు చెందిన 'ఐఆర్ఐఎస్ దేనా' యుద్ధనౌక అమెరికా జలాంతర్గామి దాడికి గురై మునిగిపోయిన సంగతి తెలిసిందే. సాంకేతిక సమస్యలు ఎదుర్కొంటున్న మరో ఇరాన్ యుద్ధనౌక 'ఐఆర్ఐఎస్ లావన్' భారత్ సాయం కోరింది. అందుకు భారత్ వెంటనే స్పందించి, కొచ్చి పోర్టులో డాక్ చేసేందుకు అంగీకరించింది. దీనిపై స్పందించిన జైశంకర్.. "ఫిబ్రవరి 20న ఇరాన్ మూడు నౌకల కోసం అనుమతి కోరగా, మార్చి 1న కేంద్రం ఆమోదం తెలిపింది. దీంతో మార్చి 4న కొచ్చికి చేరుకున్న ఆ నౌక సిబ్బందికి ప్రస్తుతం భారత నౌకాదళ కేంద్రాల్లో ఆశ్రయం కల్పిస్తున్నాం. మానవతా దృక్పథంతో తీసుకున్న ఈ నిర్ణయం సరైనదే" అని స్పష్టం చేశారు. ఫిబ్రవరి 20, మార్చి 5 తేదీల్లో ఇరాన్ విదేశాంగ మంత్రి అరాఘ్చీతో తాను మాట్లాడినట్లు ఆయన సభకు తెలిపారు. పశ్చిమాసియా సంక్షోభంపై భారత్ మూడు విధానాలకు కట్టుబడి ఉందన్నారు. చర్చల ద్వారా శాంతిని నెలకొల్పడం, ఆ ప్రాంతంలో ఉన్న భారతీయుల భద్రత, అలాగే దేశ ఇంధన భద్రత, వాణిజ్య ప్రయోజనాలకు అత్యంత ప్రాధాన్యం ఇస్తున్నట్లు వివరించారు. మరోవైపు, జైశంకర్ ప్రకటన సమయంలో విపక్షాలు వ్యవహరించిన తీరుపై సభా నాయకుడు జేపీ నడ్డా తీవ్ర స్థాయిలో మండిపడ్డారు. విపక్షాలకు జాతీయ ప్రయోజనాల కంటే రాజకీయాలు, సభలో గందరగోళం సృష్టించడం మీదే ఆసక్తి ఎక్కువని విమర్శించారు. గతంలో వక్ఫ్ బిల్లు, బడ్జెట్ సమావేశాలు, ఆపరేషన్ సిందూర్ వంటి కీలక అంశాలపై చర్చ జరుగుతున్నప్పుడు కూడా విపక్షాలు ఇలాగే సభ నుంచి వాకౌట్ చేశాయని ఆయన గుర్తుచేశారు. ఆత్మనిర్భర్ భారత్ పట్ల వారికి ఏమాత్రం చిత్తశుద్ధి లేదని నడ్డా ధ్వజమెత్తారు.


## ఏపీలో డ్రగ్స్ సంస్కృతి పెరిగిపోవడానికి
# జగన్ ప్రభుత్వమే కారణం

మొదటి పేజి తరువాయి

రాష్ట్రంలో డ్రగ్స్ సంస్కృతి పెరిగిపోవడానికి గత ప్రభుత్వమే కారణమని, కంటైనర్ల కొద్దీ మాదకద్రవ్యాలు రాష్ట్రంలోకి వచ్చాయని ఆరోపించారు. రాజకీయ అంశాలపైనా స్పందిస్తూ... ప్రత్యేక హోదా కోసం మోదీ కాలర్ పట్టుకుంటానని చెప్పిన జగన్, అధికారంలోకి వచ్చాక బీజేపీకి సాగిలపడ్డారని విమర్శించారు. మూడు రాజధానుల పేరుతో రాష్ట్రానికి రాజధాని లేకుండా చేశారని, పోలవరం ప్రాజెక్టును కూడా నిర్వీర్యం చేశారని మండిపడ్డారు. కాంగ్రెస్ పార్టీ ఎప్పుడూ మహిళలకు 50 శాతం రిజర్వేషన్లతో అండగా ఉంటుందని, కానీ బీజేపీ పాలనలో మహిళలకు రక్షణ కరువైందని ఆవేదన వ్యక్తం చేశారు. ఇదే సభలో పాల్గొన్న పార్టీ మహిళా అధ్యక్షురాలు అమర్ జహాబేగ్ మాట్లాడుతూ, సొంత తల్లికి, చెల్లికి న్యాయం చేయలేని వ్యక్తి రాష్ట్రానికి ఎలా మేలు చేస్తారని వ్యాఖ్యానించారు.

# వైకాపా హయాంలోని
# తప్పులను సరిదిద్దుతున్నాం

మొదటి పేజి తరువాయి



పక్కాగా పట్టా ఇవ్వాలని నిర్ణయించినట్లు చెప్పారు. క్యూఆర్ కోడ్‌తో పట్టాదారు పాసుపుస్తకాలు ఇస్తున్నామన్నారు. నంద్యాల జిల్లా పర్యటనలో ఉన్న సీఎం చంద్రబాబు.. కొత్తబురుజు గ్రామసభలో పాల్గొని రైతులకు పట్టాదారు పాసుపుస్తకాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఒక్క పైసా కూడా అవినీతి లేకుండా పట్టా ఇప్పించే బాధ్యత కూటమి ప్రభుత్వానిదన్నారు. సమస్యలన్నీ పరిష్కరించాకే కొత్త పాసుపుస్తకాలు ఇస్తున్నామని, భవిష్యత్‌లోనూ ఎక్కడా తప్పులు జరగకుండా చూస్తామని హామీ ఇచ్చారు. " గత ప్రభుత్వ హయాంలో మద్యాన్ని కల్తీ చేసి వేల మందిని పొట్టన పెట్టుకున్నారు. పేదవాడి ఆరోగ్యం కంటే వాళ్లకు డబ్బులే ముఖ్యమా? తిరుమల ప్రసాదాన్ని కూడా కల్తీ చేశారు. తిరుమల పవిత్రతను దెబ్బతీయాలని చూశారు. వేంకటేశ్వరస్వామిని అపవిత్రం చేయాలని చూస్తే ఎట్టి పరిస్థితుల్లోనూ ఉపేక్షించను. ఇతర మతాల సంప్రదాయాలను కాపాడతాం. కుట్రపూరితంగా మత విద్వేషాలు రెచ్చగొట్టాలని చూస్తే ఊరుకునేది లేదు. ప్రజల జీవితాలు, ఆరోగ్యంతో ఆడుకున్నారు. గత ప్రభుత్వ హయాంలో అంతా కల్తీ.. కుంభకోణాలే. ముఠాలు వద్దు.. గ్రామాల ప్రశాంతతే ముద్దు అని అందర్నీ కలిపా. రౌడీయిజం, ముఠా కక్షలు లేకుండా చేశాం. రాయలసీమను రతనాల సీమగా మారుస్తా. ఉద్యానవనంగా చేసి చూపిస్తాం. ఇక్కడి ఉత్పత్తులకు ప్రపంచస్థాయిలో మార్కెట్ కల్పిస్తాం" అని చంద్రబాబు అన్నారు.

## స్వల్పంగా తగ్గిన భారత్ ఆయుధ దిగుమతులు..
# పెరిగిన పాకిస్థాన్ కొనుగోళ్లు

ఢిల్లీ: ప్రపంచవ్యాప్తంగా ఆయుధాలను అత్యధికంగా దిగుమతి చేసుకుంటున్న దేశాల్లో భారత్ రెండో స్థానంలో నిలిచింది. 2021-2025 మధ్య కాలంలో ప్రపంచ ఆయుధ దిగుమతుల్లో భారత్ వాటా 8.3 శాతంగా ఉందని స్టాక్‌హోమ్ ఇంటర్నేషనల్ పీస్ రీసెర్చ్ ఇన్‌స్టిట్యూట్ తన తాజా నివేదికలో వెల్లడించింది. రష్యాతో యుద్ధం నేపథ్యంలో ఉక్రెయిన్ 9.7 శాతం వాటాతో ఈ జాబితాలో మొదటి స్థానంలో ఉంది. సిప్రి విడుదల చేసిన 'ట్రెండ్స్ ఇన్ ఇంటర్నేషనల్ ఆర్మ్స్ ట్రాన్స్‌ఫర్స్-2025' నివేదిక ప్రకారం.. గత ఐదేళ్లతో (2016-20) పోలిస్తే 2021-25 మధ్యకాలంలో భారత్ ఆయుధ దిగుమతులు 4.0 శాతం తగ్గాయి. దేశీయంగా ఆయుధాలను డిజైన్ చేసి, తయారు చేసే సామర్థ్యం పెరగడమే ఇందుకు ఒక కారణంగా నివేదిక పేర్కొంది. అయితే, దేశీయ ఉత్పత్తిలో తరచూ జరుగుతున్న జాప్యం వల్ల విదేశీ సరఫరాదారులపై ఆధారపడటం కొనసాగుతోందని కూడా తెలిపింది. ఫ్రాన్స్ నుంచి 140 యుద్ధ విమానాలు, జర్మనీ నుంచి 6 జలాంతర్గాముల కొనుగోలుకు ఇటీవల కుదుర్చుకున్న ఒప్పందాలు ఇందుకు నిదర్శనమని వివరించింది. గత దశాబ్ద కాలంగా భారత్ తన ఆయుధాల కొనుగోళ్ల కోసం రష్యాపై ఆధారపడటాన్ని తగ్గించుకుని, పశ్చిమ దేశాల వైపు మొగ్గు చూపుతోంది. 2021-25 మధ్య కాలంలో భారత్‌కు రష్యా అతిపెద్ద ఆయుధ సరఫరాదారుగా ఉన్నప్పటికీ, దాని వాటా 40 శాతానికి పడిపోయింది. గతంలో ఇది 70 శాతం వరకు ఉండేది. ఇదే సమయంలో ఫ్రాన్స్ (29 శాతం), ఇజ్రాయెల్ (15 శాతం) నుంచి భారత్ దిగుమతులు గణనీయంగా పెరిగాయి. చైనా, పాకిస్థాన్‌లతో ఉన్న ఉద్రిక్తతల కారణంగానే భారత్ తన ఆయుధ దిగుమతులను కొనసాగిస్తోందని సిప్రి నివేదిక విశ్లేషించింది. మరోవైపు, పాకిస్థాన్ ప్రపంచంలో ఐదో అతిపెద్ద ఆయుధ దిగుమతిదారుగా (4.2 శాతం వాటా) ఉంది. గత ఐదేళ్లతో పోలిస్తే పాకిస్థాన్ దిగుమతులు 66 శాతం పెరిగాయి. పాకిస్థాన్‌కు చైనా 80 శాతం ఆయుధాలను సరఫరా చేస్తోంది. ప్రపంచవ్యాప్తంగా అమెరికా 42 శాతం వాటాతో అతిపెద్ద ఆయుధ ఎగుమతిదారుగా తన స్థానాన్ని మరింత పదిలం చేసుకుంది. ఫ్రాన్స్ (9.8 శాతం) రెండో స్థానంలో నిలవగా, రష్యా మూడో స్థానానికి పరిమితమైంది.

## దేశంలో మహిళా బిలియనీర్ ప్రజాప్రతినిధులు..
## టాప్-3 ఏపీ నుంచే!

ఢిల్లీ: దేశ రాజకీయాల్లో మహిళల ప్రాతినిధ్యం, వారి ఆర్థిక స్థితిగతులపై అసోసియేషన్ ఫర్ డెమొక్రటిక్ రిఫార్మ్స్ (ఏడీఆర్) విడుదల చేసిన నివేదికలో సంచలన విషయాలు వెలుగులోకి వచ్చాయి. దేశవ్యాప్తంగా ఉన్న మహిళా ప్రజాప్రతినిధుల్లో (ఎంపీలు, ఎమ్మెల్యేలు) 14 మంది బిలియనీర్లు ఉండగా, వీరిలో అత్యంత సంపన్నుల జాబితాలో తొలి మూడు స్థానాలనూ ఏపీకి చెందిన ఎమ్మెల్యేలే కైవసం చేసుకోవడం గమనార్హం. వీరిలో టీడీపీకి చెందిన కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి రూ.716 కోట్ల ఆస్తితో దేశంలోనే అత్యంత సంపన్న మహిళా ప్రజాప్రతినిధిగా మొదటి స్థానంలో నిలిచారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని ఏడీఆర్ 'ఉమెన్ పొలిటికల్ పార్టిసిపేషన్ అండ్ రిప్రజెంటేషన్ ఇన్ ఇండియా' పేరుతో ఈ నివేదికను విడుదల చేసింది. 2024 సార్వత్రిక ఎన్నికల అఫిడవిట్ల ఆధారంగా ఈ విశ్లేషణ చేసింది. ఈ నివేదిక ప్రకారం రూ.716 కోట్ల ఆస్తితో ప్రశాంతి రెడ్డి మొదటి స్థానంలో ఉండగా, కడప టీడీపీ ఎమ్మెల్యే రెడ్డెప్పగారి మాధవి రెడ్డి రూ.388 కోట్ల ఆస్తితో రెండో స్థానంలో ఉన్నారు. ఇక, నెల్లిమర్ల నుంచి గెలిచిన జనసేన ఎమ్మెల్యే లోకం నాగమాధవి రూ.291 కోట్ల ఆస్తులతో మూడో స్థానంలో నిలిచారు. ఈ 14 మంది మహిళా బిలియనీర్ల మొత్తం ఆస్తి విలువ రూ.8,234 కోట్లుగా ఏడీఆర్ పేర్కొంది. ఈ నివేదిక చట్టసభల్లో మహిళల ప్రాతినిధ్యం చాలా తక్కువగా ఉందని స్పష్టం చేసింది. దేశవ్యాప్తంగా ఉన్న 4,666 మంది ప్రజాప్రతినిధుల్లో (ఎంపీలు, ఎమ్మెల్యేలు) మహిళలు కేవలం 464 మంది (10 శాతం) మాత్రమే ఉన్నారని తెలిపింది. లోక్‌సభలోని 543 మంది ఎంపీలలో 74 మంది మహిళలు ఉండగా, దేశంలోని 4,123 మంది ఎమ్మెల్యేలలో 390 మంది మహిళలున్నారు.

తెలుగు రాష్ట్రాల మధ్య ఆస్తుల విషయంలోనూ ఏడీఆర్ ఆసక్తికరమైన పోలికను చూపింది. ఏపీలో ఉన్న 24 మంది మహిళా ప్రజాప్రతినిధుల సగటు ఆస్తి రూ.74 కోట్లుగా ఉండగా, తెలంగాణలోని 11 మంది మహిళా ప్రజాప్రతినిధుల సగటు ఆస్తి కేవలం రూ.14 కోట్లుగానే ఉన్నట్లు నివేదిక వెల్లడించింది. మొత్తం మీద ఒకవైపు మహిళా ప్రాతినిధ్యం తక్కువగా ఉన్నప్పటికీ, రాజకీయాల్లో ఉన్న కొద్దిమంది మహిళల్లో కొందరు అత్యంత సంపన్నులుగా ఉండటం ఈ నివేదిక ద్వారా స్పష్టమైంది.

## ఏపీలో టెన్త్ హాల్‌టికెట్లపై క్యూఆర్ కోడ్..
# ఇక పరీక్షా కేంద్రం వెతకడం ఈజీ!

అమరావతి: ఏపీలో పదో తరగతి విద్యార్థుల కోసం ప్రభుత్వం ఒక కొత్త సౌకర్యాన్ని అందుబాటులోకి తెచ్చింది. పరీక్షా కేంద్రాలను గుర్తించడంలో విద్యార్థులు పడుతున్న ఇబ్బందులను తొలగించేందుకు ఈ ఏడాది నుంచి హాల్‌టికెట్లపై క్యూఆర్ కోడ్‌ను ముద్రిస్తోంది. దీంతో పరీక్షా కేంద్రాలను సులభంగా గుర్తించేందుకు వీలు కలుగుతుంది. గతంలో ముఖ్యంగా పట్టణాలు, నగరాల్లోని విద్యార్థులు తమకు కేటాయించిన పరీక్షా కేంద్రాలను వెతుక్కోవడానికి ఇబ్బందులు పడేవారు. ఈ సమస్యను అధిగమించేందుకే ప్రభుత్వం ఈ నూతన విధానాన్ని ప్రవేశపెట్టింది. స్మార్ట్‌ఫోన్‌తో ఈ క్యూఆర్ కోడ్‌ను స్కాన్ చేస్తే చాలు, పరీక్షా కేంద్రం చిరునామా, రూట్ మ్యాప్ వంటి వివరాలు కనిపిస్తాయి. దీనివల్ల విద్యార్థులు ఎలాంటి గందరగోళం లేకుండా సమయానికి కేంద్రానికి చేరుకోవచ్చు. ఈ కొత్త హాల్‌టికెట్‌పై విద్యార్థి ఫొటో, రోల్ నంబర్‌తో పాటు లీప్ యాప్, ప్రభుత్వ రాజముద్ర కూడా ఉన్నాయి. పరీక్షల సమయ పట్టికను కూడా స్పష్టంగా పొందుపరిచారు. ఇప్పటికే విడుదలైన ఈ హాల్‌టికెట్లను పాఠశాలల యాజమాన్యాలు డౌన్‌లోడ్ చేసి విద్యార్థులకు అందిస్తాయి. ఇదిలా ఉంటే.. విద్యార్థులకు మరో సౌకర్యం కూడా కల్పించారు. పరీక్షల సమయంలో హాల్‌టికెట్ చూపిస్తే ఆర్టీసీ బస్సుల్లో ఉచితంగా ప్రయాణించే అవకాశం ఉంది.

# ఇంకా ఏం కావాలో చెప్పండి
## ఎన్ని నిధులైనా ఇచ్చేందుకు సర్కారు సిద్ధంగా ఉంది

హైదరాబాద్: హైదరాబాద్‌లోని చెరువులకు ఆక్రమణల నుంచి విముక్తి కల్పించి పర్యాటక, ఆర్థిక కేంద్రాలుగా తీర్చిదిద్దుతామని సీఎం రేవంత్‌రెడ్డి స్పష్టం చేశారు. కబ్జా కోరల్లో చిక్కుకున్న అంబర్‌పేటలోని బతుకమ్మకుంటను ఇటీవల అభివృద్ధి చేశామని, గతేడాది దసరాకు వేలమంది ఆడబిడ్డలు అక్కడ బతుకమ్మ ఆడిన సందర్భాన్ని గుర్తు చేశారు. పాతబస్తీ శివరాంపల్లి హసన్‌నగర్‌లో ఆక్రమణల చెరవీడి, సుందరీకరణ పనులు పూర్తి చేసుకున్న బమ్‌రుఖ్‌నుద్దౌలా చెరువును సీఎం ప్రారంభించారు. అనంతరం సభలో ప్రసంగిస్తూ.. "పాతబస్తీని మరింత అభివృద్ధి చేయాలన్న లక్ష్యంతో.. బెంగళూరు జాతీయ రహదారిపై పొడవైన పైవంతెనను పూర్తిచేశాం. నిధులను ఎప్పటికప్పుడు విడుదల చేస్తుండటంతో మెట్రోరైలు పనులు శరవేగంగా సాగుతున్నాయి. మీరాలం చెరువుపై రూ.300 కోట్లతో తీగల వంతెన నిర్మిస్తున్నాం. ఇంకా ఏం కావాలో చెప్పండి. ఎన్ని నిధులైనా ఇచ్చేందుకు సర్కారు సిద్ధంగా ఉంది. మాకు కావాల్సిందల్లా మీ ఆశీర్వాదమే' అని పాతబస్తీ ప్రజలనుద్దేశించి మాట్లాడారు. 'నగరంలో ఎక్కడ చూసినా చెత్త కనిపిస్తోంది. మీ ఎమ్మెల్యే అక్బరుద్దీన్‌ను లండన్‌లోని థేమ్స్ నది సందర్శనకు, ఇతర ప్రజాప్రతినిధులను దక్షిణ కొరియా, సింగపూర్ నగరాలకు తీసుకెళ్లాం. అక్కడి నదులు, నగరాలు ఎంత స్వచ్ఛంగా ఉన్నాయో తిలకించాం. అదే స్థాయిలో హైదరాబాద్ అభివృద్ధి జరగాలి. మూసీ ప్రక్షాళనకు కార్యకర్తలు, పార్టీ నేతలు సహకరించాలని ఎంఐఎం పార్టీ పిలుపునివ్వాలి. అభివృద్ధి జరిగితే నది పొడవునా నైట్ టూరిజం వృద్ధి చెందుతుంది. హిమాయత్‌సాగర్ నుంచి రామోజీ ఫిల్మ్‌సిటీ వరకు పర్యాటకం పెరుగుతుంది' అని వివరించారు. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక పాతబస్తీలో అనేక అభివృద్ధి పనులు మొదలయ్యాయని ఎంపీ అసదుద్దీన్ ఒవైసీ సంతోషం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి, ఎంపీ అనిల్‌కుమార్‌యాదవ్, ఎమ్మెల్సీ రెహ్మత్ బేగ్, మైనారిటీ విద్యాసంస్థల సొసైటీ వైస్‌ఛైర్మన్, అధ్యక్షుడు ఫహీమ్ ఖురేషీ, హైడ్రా కమిషనర్ రంగనాథ్, జీహెచ్ఎంసీ కమిషనర్ ఆర్వీ కర్ణన్ తదితరులు పాల్గొన్నారు.

## భగవాన్ శ్రీ అనంత విష్ణు దేవప్రభు ఆధ్వర్యంలో

అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు.

ఇంటర్నేషనల్ ఉమెన్స్ డే అవార్డ్ సెలబ్రేషన్ 2026

జై మహాభారత్ పార్టీ నేషనల్ లెవెల్ పార్టీ అధ్యక్షుడు భగవాన్ శ్రీ అనంత విష్ణు దేవ ప్రభు



కుత్బుల్లాపూర్ మార్చి 9 ( లోకల్ గైడ్ ప్రతినిధి) ఆదివారం రవీంద్రభారతలో అంతర్జాతీయ మహిళా దినోత్సవం శ్రీ భగవాన్ అనంత దేవప్రభు ఆధ్వర్యంలో నిర్వహించారు ఆయన ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాట్లాడుతూప్రతీ ఏడాది మార్చిన 8వ తేదీన అంతర్జాతీయ మహిళా దినోత్సవం జరుపుకుంటారు. 1908లో న్యూయార్క్ పని గంటలు, వేతనాలపై మహిళా వస్త్ర కార్మికులు మొదటిసారిగా నిరసన చేశారు. ఐకరాజ్య సమితి 1975లో మార్చి 8న తేదీనఅంతర్జాతీయమహిళాదినోత్సవాన్నిఅధికారికంగా గుర్తించింది అని.ఆయన తెలియ చేశారు. ఈ సందర్భంగా కార్యక్రమంలో పాల్గొన్న మహిళలకు ప్రశంసపత్రంతో మెమొంటో అందజేసి ఘనంగా సత్కరించారు స్నేహితులు,ఆత్మీయులు, బంధుమిత్రులకు అంతర్జాతీయ మహిళా దినోత్సవ శుభాకాంక్షలు శ్రీ భగవాన్ అనంత విష్ణుదేవప్రభు తెలిపారు ఈ కార్యక్రమంలో జై మహాభారత పార్టీ కార్యకర్తలు అభిమానులు వివిధ జిల్లా నాయకులు పాల్గొని విజయవంతం చేశారు

## ప్రజాపాలన ప్రగతి ప్రణాళికలో రైతు వేదికకు మహర్దశ

-సర్పంచ్ మోతె వీరస్వామి , అడ్డగోడ ఐలయ్య



ఖమ్మం జిల్లా, కారేపల్లి : లోకల్ గైడ్, మార్చి 9 : సింగరేణి మండలం రేగులగూడెం గ్రామ పంచాయతీ సర్పంచ్ వీసం మోతి వీరస్వామి , కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకుడు, మాజీ దేవస్థాన చైర్మన్ అడ్డగోడ ఐలయ్య పంచాయతీ పాలకవర్గం సభ్యులు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టమ్మకంగా తలపెట్టిన ప్రజాపాలన – ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణ ప్రణాళిక లో భాగంగా రొట్టమాకురేవు గ్రామంలో నీ రైతు వేదిక ప్రాంగణలో ఎన్నో రోజులుగా పేరుకుపోయిన చెత్త, కలుపు మొక్కలను, ముళ్లపొదలను సర్పంచ్ మోతి వీరస్వామి , అడ్డగోడ ఐలయ్య పలుగు పారా చేతినా పట్టి శుభ్రం చెయ్యడం జరిగింది. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తలపెట్టిన ప్రణాళిక కు కార్యాచరణ అమలుకై జిల్లా కలెక్టర్ అనుదిప్ దూరిశెట్టి, ఎమ్మెల్యే మాలోత్ రాందాస్ నాయక్ కు అనుగుణంగా కార్య ప్రణాళిక లో ఎటువంటి జాప్యం దొరల్లకుండా గ్రామ పంచాయతీ లోనీ రహదారులు, డ్రైనేజీ వ్యవస్థ లో పేరుకుపోయిన చెత్త చేదారాలు, మురికినీరు పల్లె రహదారుల వెంబడి ముళ్ళ పొదలను అన్నీ పనులను విధిగా నిర్వహించడం జరుగుతుంది. ఈ కార్యక్రమం లో భాగంగా ప్రతి ఒక్క పౌరుడు విధిగా తనవంతు గ్రామ పంచాయతీ అభివృద్ధి కై తమతో పలుపంచుకోవాలని కోరడం జరిగింది. కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకుడు ఐలయ్య మాట్లాడుతూ గత ప్రభుత్వం హయాంలో రైతు వేదిక ఎటువంటి కార్యక్రమాలకు గాను నోచుకోవడం జరగలేదని, కాంగ్రెస్ ప్రభుత్వం పుణ్యమని రైతు వేదికలో అనే ప్రభుత్వ సంబంధిత కార్యక్రమలు జరుపుకోవడం రైతులకు ఇదే వేదికలో ఎమ్మెల్యే రాందాస్ నాయక్ చొరవతో రైతుల పంట పొలాలు ముఖ్యం గా మొక్క జొన్న పంటలకు సంమృద్ధిగా యూరియా ను ప్రభుత్వం అందజేయడం జరిగింది అనీ పలికినాడు.ఈ కార్యక్రమం లో ఉపసర్పంచ్ ఆవుల సత్యనారాయణ, వార్డ్ మెంబర్ ఇర్ప నరసింహారావు, ఎన్. సైదులు, పంచాయతీ కార్యదర్శి వీసం రవికుమార్, పంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## ప్రయాణికులపై డ్రైవర్ ప్రతాపం చేయి ఎత్తినా ఆగని ఆర్టీసీ చక్రం!

అశ్వారావుపేట ప్రభుత్వ ఆసుపత్రి వద్ద బస్సు ఆపని డ్రైవర్

ప్రశ్నిస్తే దురుసు ప్రవర్తన – టీజీఎస్ ఆర్టీసీ ప్రతిష్టకు భంగం


ఉన్నతాధికారులు చర్యలు తీసుకోవాలని ప్రయాణికుల డిమాండ్




అశ్వారావుపేట, లోకల్ గైడ్ :ప్రజారవాణాలో అగ్రగామిగా, సామాన్యుడి నేస్తంగా పేరుగాంచిన టీజీఎస్ ఆర్టీసీ ప్రతిష్టకు కొందరు డ్రైవర్ల తీరు మచ్చ తెస్తోంది. ప్రయాణికులే దేవుళ్లు అని సంస్థ నినదిస్తుంటే, క్షేత్రస్థాయిలో మాత్రం కొందరు డ్రైవర్లు ప్రయాణికులను చిన్నచూపు చూస్తూ, వారి పట్ల అమర్యాదగా ప్రవర్తిస్తున్నారు. సోమవారం అశ్వారావుపేటలో చోటుచేసుకున్న ఘటనే దీనికి నిదర్శనం. సోమవారం ఉదయం 11 గంటల సమయంలో అశ్వారావుపేట ప్రభుత్వ ఆసుపత్రి సమీపంలోని రిక్వెస్ట్ స్టాప్ వద్ద మండలపల్లి వెళ్లేందుకు ప్రయాణికులు వేచి ఉన్నారు. సత్తుపల్లి డిపోకు చెందిన టీఎస్ 04 యూసి 0068 నంబర్ గల బస్సు రాగానే వారు ఆపమని చేయి ఎత్తారు. అయితే, ప్రయాణికులను చూసినప్పటికీ డ్రైవర్ మారేషు బస్సును ఆపకుండా వేగంగా వెళ్ళిపోయారు. డ్రైవర్ తీరుతో విస్తుపోయిన ప్రయాణికుడు వెంటనే మోటార్ సైకిల్‌పై బస్సును వెంబడించి మండలపల్లి వద్ద నిలదీశారు. బస్సు ఖాళీగా ఉన్నప్పటికీ ఎందుకు ఆపలేదని ప్రశ్నించగా, డ్రైవర్ అత్యంత దురుసుగా సమాధానమిచ్చారు. బస్సులో ఖాళీ లేదు వెనుక వచ్చే బస్సులో రండి అంటూ పొంతన లేని సమాధానం చెప్పడమే కాకుండా, ఏం చేసుకుంటావో చేసుకో అంటూ సవాల్ విసిరారు. తీరా బస్సు లోపల చూస్తే కేవలం సీట్లు మాత్రమే నిండి ఉండటం, నిలబడి ప్రయాణించేంత స్థలం ఉన్నా ఆపకపోవడం డ్రైవర్ నిర్లక్ష్యాన్ని చాటుతోంది. ప్రభుత్వం మహిళలకు ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పించి ఆర్టీసీని ప్రజలకు మరింత చేరువ చేస్తుంటే, ఇలాంటి కొందరు సిబ్బంది ప్రవర్తన వల్ల సంస్థకు చెడ్డపేరు వస్తోంది. ముఖ్యంగా ఆసుపత్రుల వద్ద రోగులు, మహిళలు బస్సు కోసం ఎదురుచూస్తుంటే ఆపకుండా వెళ్లడం అమానుషమని స్థానికులు మండిపడుతున్నారు. ఈ ఘటనపై ఉదయ రాఘవేంద్ర సత్తుపల్లి డిపో మేనేజర్‌కు లిఖితపూర్వక ఫిర్యాదు చేశారు. నిబంధనలను అతిక్రమించి, ప్రయాణికులతో దురుసుగా ప్రవర్తించిన డ్రైవర్ మారేషుపై కఠిన చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు. ఇలాంటి వారిపై చర్యలు తీసుకోకపోతే ఆర్టీసీపై ప్రజలకు నమ్మకం సన్నగిల్లే ప్రమాదం ఉందని విశ్లేషకులు భావిస్తున్నారు.

## మార్క్ఫెడ్ ద్వారా మొక్కజొన్నల కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయాలి

ధర్నా చౌక్ లో చింతకాని మండల అఖిలపక్ష రైతు సంఘం ధర్నా



ఖమ్మం:లోకల్ గైడ్ :ఈ నెల 15 లోగా మార్క్ఫెడ్ కేంద్రాలు ఏర్పాటు చేసి మొక్కజొన్నలను కొనుగోలు చేయాలని చింతకాని మండలం రైతు సంఘం ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. జిల్లా కలెక్టరేట్ వద్ద ధర్నా చౌక్ లో చింతకాని మండల అఖిలపక్ష రైతు సంఘం ఆధ్వర్యంలో సోమవారం ధర్నా నిర్వహించారు. ప్రభుత్వం ప్రకటించిన మద్దతు ధర 2,400 రూపాయలకు మార్క్ఫెడ్ కేంద్రాల ద్వారా మొక్కజొన్నలను కొనుగోలు చేసి తమను ఆదుకోవాలని అఖిలపక్ష రైతు సంఘం ప్రభుత్వాన్ని డిమాండ్ చేసింది.

# అర్హులైన బాలికలకు పూర్తి స్థాయిలో హెచ్.పి.వి. వ్యాక్సినేషన్ అందించాలి...

అదనపు కలెక్టర్ శ్రీనివాస రెడ్డి...

మార్చి 8 నుంచి మార్చి 14 వరకు

గ్లకోమా అవగాహన కార్యక్రమాలు..

హెచ్.పి.వి. వ్యాక్సినేషన్ పై సూచనలు

జారీ చేసిన అదనపు కలెక్టర్..




ఖమ్మం,మార్చి 09 (లోకల్ గైడ్):అర్హులైన బాలికలకు పూర్తి స్థాయిలో హెచ్.పి.వి. వ్యాక్సినేషన్ అందించాలని అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డి తెలిపారు.కలెక్టరేట్ సమావేశ మందిరంలో సోమవారం అదనపు కలెక్టర్, హెచ్.పి.వి. వ్యాక్సినేషన్ కార్యక్రమంపై జిల్లా అధికారులకు పలు సూచనలు జారీ చేశారు.ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వ ఆదేశాల మేరకు ఖమ్మం జిల్లా ఆసుపత్రిలో మహిళా దినోత్సవం సందర్భంగా హెచ్.పి.వి. వ్యాక్సినేషన్ కార్యక్రమాన్ని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి ప్రారంభించడం జరిగిందన్నారు.14 సంవత్సరాలు పూర్తి చేసుకొని 15 సంవత్సరాల వరకు వయస్సు ఉన్న బాలికలకు హెచ్.పీ.వి. టీకా అందించడం ద్వారా గర్భాశయ ముఖ ద్వారా వచ్చే క్యాన్సర్ ను కట్టడి చేసే అవకాశం ఉంటుందని అన్నారు.ఖమ్మం ప్రభుత్వ జనరల్ ఆసుపత్రి, సి.హెచ్.సి. లు నేలకొండపల్లి, తిరుమలాయపాలెం,కల్లూరు,మధిర,పెనుబల్లి, సత్తుపల్లి,వైరా,ఏరియా ఆసుపత్రి నందు ప్రతి రోజూ ఉదయం 9:00నుంచి మధ్యాహ్నం 1:00 గంట వరకు వ్యాక్సినేషన్ అందిస్తున్నట్లు తెలిపారు.ప్రభుత్వ,ప్రైవేటు పాఠశాలల్లో చదువు తున్న బాలికల్లో 14వ సంవత్సరం పూర్తి చేసుకుని 15వ సంవత్సరంలోకి వస్తున్న ఆడపిల్లలందరూ వారి తల్లిదండ్రులతో ఏదైనా సి.హెచ్.సి.,జిల్లా ప్రభుత్వ ఆసుపత్రి వద్దకు వెళ్లి తప్పనిసరిగా హెచ్.పి.వి. వాక్సినేషన్ తీసుకునేలా మండల విద్యా శాఖ అధికారులు చర్యలు తీసుకునేటట్లు ఆదేశాలు జారీ చేయాలని డిఈఓను ఆదేశించారు.బాలికల తల్లిదండ్రుల ఆమోదంతోనే హెచ్.పీ.వి. టీకా వేస్తామని,హెచ్.పి.వి. వ్యాక్సినేషన్ అనంతరం అరగంట పాటు పరిశీలించిన తర్వాత వారిని పంపడం జరుగుతుందని,ఈ వ్యాక్సిన్ వల్ల ఎటువంటి ఇబ్బందులు ఉండవని,జిల్లా వ్యాప్తంగా 11 వేల 460 మంది బాలికలు 14 సంవత్సరాలు పూర్తి చేసుకొని 15 సంవత్సరాల వరకు వయస్సు మధ్య ఉండవచ్చని అంచనా ఉందని,వీరందరికీ వ్యాక్సినేషన్ అందించాలని తెలిపారు. హెచ్.పీ.వి. టీకా వేసుకోవడం వల్ల కలిగే లాభాలను తల్లిదండ్రులకు విస్తృతంగా వివరించి అధిక సంఖ్యలో బాలికలకు టీకా అందేలా చూడాలని అదనపు కలెక్టర్ తెలిపారు.మార్చి 8 నుంచి మార్చి 14 వరకు గ్లకోమా అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు.గ్లకోమా ఎటువంటి లక్షణాలు లేకుండా కంటి చూపు ఇబ్బంది ఎదురయ్యే అవకాశం ఉందని,కంటిపై ఎటువంటి ఒత్తిడి ఉన్న వెంటనే పరిశీలించి అవసరమైన చికిత్స తీసుకోవాలని అన్నారు.గ్లకోమా పై ప్రజలకు అవగాహన కల్పించే విధంగా అవసరమైన ఐఈసి మెటీరియల్ తయారు చేసి ప్రతి గ్రామపంచాయతీ,అంగన్వాడి కేంద్రాలకు అందించాలని.అదనపు కలెక్టర్ డిఎం అండ్ హెచ్ఓ ను ఆదేశించారు.ఈ సమావేశంలో డిఆర్ఓ ఏ.పద్మశ్రీ,జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ రామారావు,జిల్లా అధికారులు, కలెక్టరేట్ ఏఓ శ్రీనివాస రావు,తదితరులు పాల్గొన్నారు....



## పెనుబల్లి ప్రభుత్వ ఆసుపత్రిలో లంకాసాగర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వారు నిర్వహించిన హెచ్పివి వ్యాక్సిన్ పంపిణీ కార్యక్రమాన్ని ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ ప్రారంభించారు




. సత్తుపల్లి( లోకల్ గైడ్ :ఈసందర్భంగవారు మాట్లాడుతూ గర్భాశయ ముఖద్వార క్యాన్సర్ నివారణకు 14 ఏళ్ల బాలికలకు హ్యూమన్ పాపిలోమా వైరస్ టీకా ప్రత్యేక కార్యక్రమాన్ని తెలంగాణ రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ వారు ప్రవేశపెట్టేరు,ఎమ్మెల్యే గారు స్వయంగా బాలికలకు టీకా వేశారు..ఈ కార్యక్రమంలో సత్తుపల్లి మున్సిపల్ చైర్మన్ మహమ్మద్ రెహానా కమల్ పాషా, సత్తుపల్లి మున్సిపల్ వైస్ చైర్మన్ బొంతు సుమలత వేణుపెనుబల్లి మండలం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పంది వెంకటేశ్వరరావు,పెనుబల్లి మండలం నాయకులు,కార్యకర్తలు, వైద్య అధికారులు, తదితరులు పాల్గొన్నారు

## ప్రపంచాన్ని జయించిన టీమ్ ఇండియా




(ఖమ్మం: లోకల్ గైడ్)టీ20 వరల్డ్ కప్ 2026 విజేతలకు అభినందనలు– మొహమ్మద్ మతీన్ఖమ్మం, టీ20 వరల్డ్ కప్ 2026 ను ఘనంగా కైవసం చేసుకున్న కెప్టెన్ సూర్యకుమార్ యాదవ్ నాయకత్వంలోని భారత క్రికెట్ జట్టుకు మొహమ్మద్ మతీన్ హృదయపూర్వక అభినందనలు తెలిపారు. ప్రపంచ క్రికెట్ వేదికపై భారత జట్టు అద్భుత ప్రతిభను కనబరిచి టైటిల్‌ను సాధించడం దేశ ప్రజలందరికీ గర్వకారణమని పేర్కొన్నారు.టోర్నమెంట్ మొత్తం భారత జట్టు సమిష్టి కృషి, పట్టుదల మరియు అద్భుత ఆటతీరుతో అభిమానులను అలరించిందని ఆయన అన్నారు. ప్రతి మ్యాచ్‌లో ఆటగాళ్లు చూపిన పోరాటస్ఫూర్తి, జట్టు భావన భారత జట్టును విజేతగా నిలబెట్టిందని అభినందించారు.ముఖ్యంగా కెప్టెన్ సూర్యకుమార్ యాదవ్ సమర్థ నాయకత్వం, ఆటగాళ్ల మధ్య ఉన్న సమన్వయం ఈ విజయానికి ప్రధాన కారణమని మతీన్ కొనియాడారు. న్యూజిలాండ్‌పై జరిగిన ఫైనల్ మ్యాచ్‌లో భారత జట్టు ప్రదర్శించిన అద్భుతమైన ఆటతీరు భారత క్రికెట్ చరిత్రలో చిరస్మరణీయంగా నిలిచిపోతుందని అన్నారు.ఈ విజయం దేశ యువతకు గొప్ప స్ఫూర్తినిచ్చేదిగా నిలుస్తుందని, క్రీడల్లో కృషి, క్రమశిక్షణ, జట్టు భావన ఉంటే ప్రపంచ స్థాయిలో విజయాలు సాధించవచ్చని భారత జట్టు నిరూపించిందని తెలిపారు. భవిష్యత్తులో కూడా భారత జట్టు ఇదే విజయోత్సాహంతో ముందుకు సాగుతూ దేశ ప్రతిష్టను మరింతగా పెంచాలని మొహమ్మద్ మతీన్ ఆకాంక్షించారు.

## " ఛలో హైదరాబాద్ " -నేడు రవన్న పదవ వర్ధంతి సభను జయప్రదం చేయండి




-సీ పీ ఐ ఎం ఎల్ మాస్ లైన్ ప్రజా పంథా సింగరేణి



ఖమ్మం జిల్లా, కారేపల్లి : లోకల్ గైడ్, మార్చి 9 : కామ్రేడ్ రాయల సుభాష్ చంద్రబోస్ అలియాస్ రవన్న పదవ వర్ధంతి సభ పోస్టర్ ఆవిష్కరణ సింగరేణి మండలం పోలంపల్లి గ్రామంలో ఘనంగా ఆవిష్కరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో సిపిఐ ఎంఎల్ మాస్ లైన ఖమ్మం జిల్లా డివిజన్ నాయకులు గూగులోతు తేజా నాయక్ హాజరై మాట్లాడుతూ కామ్రేడ్ రవన్న వర్ధంతి 10వ తేదీ మూడో నెల 2026 సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో హైదరాబాదులో జరుగుతుంది. ఖమ్మం జిల్లా పోరాట కౌగిళ్ళ లోంచి విప్లవ శక్తిగా శ్రమికుడుగా ఎదిగిన ఎదిగినాడు కామ్రేడ్ రాయల సుభాష్ చంద్రబోస్ రవన్న ఆదర్శవంతమైన కమ్యూనిస్టు నాయకుడిగా కామ్రేడ్ రవన్న ప్రజాపంథా బాటను నమ్మి ఆచరించాడు అతివాద మితవాద విధానాలను వ్యతిరేకించాడు ప్రతి కమ్యూనిస్టు ప్రజలతో మరింత సన్నిహితంగా అభిమాన నాయకుడి లాగా ఎదగాలని కోరుకున్నాడు తన ప్రత్యేక కృషి ద్వారా ఎందర్నో కార్యకర్తలుగానూ నాయకులుగాను సాన్నుభూతిపరులుగాను తయారు చేశాడు నిత్యం నిత్య కృషి శీలుడు జీవితాన్ని విప్లవానికి స్వార్థకతగా మార్చుకున్నాడు. 1984 సైజ్ గాంధీ పోరాటంలో 20 సంవత్సరాల సమీక్ష అడవి ఉద్యమం పాటల ఆచరణలో ఆ తర్వాత ప్రజాపంథా రాజకీయాలలో ఆయనదొక ముఖ్య పాత్ర పార్టీకి దాదాపు 26 ఏళ్లు పైగా రాష్ట్ర కార్యదర్శిగా పనిచేసే పని చేశారు, కేంద్ర కమిటీ సభ్యుడిగా రెండు శతాబ్దాలు పైగా పనిచేశాడు , కొంతకాలం పాటు పోల్ట్ బ్యూరో సభ్యుడిగా కూడా ఉన్నాడు 16లో మార్చి 9 వ తేదీన రైలు ప్రమాదంకు గురై చనిపోయాడు చనిపోయేనాటికి కామ్రేడ్ రవన్న వయసు 68 సంవత్సరాలు కామ్రేడ్ రవన్న ఆశించిన విశ్వసించిన సోషలిస్టు సమాజం స్వప్నం నూతన ప్రజాస్వామిక ఆశయం ఉన్నతమైనది. కామ్రేడ్ రవన్న బోధనల ద్వారా మనకు అర్థమవుతున్నది పాసిస్టు పడగల బిజెపి ఆర్ఎస్ఎస్ శక్తులు స్వైర విహారం చేస్తున్న సమయంలో కామ్రేడ్ రవన్న పదో వర్ధంతిని జరుపుకుంటున్నాం దానికి వ్యతిరేకంగా ప్రజాస్వామిక పోరాటాన్ని అలాగే బలమైన సైదా అధిక విప్లవ పోరాట ఉద్యమాన్ని నిర్మించడమే మన కర్తవ్యం గా తీసుకోవాలని కోరుతున్నాం రేపు హైదరాబాదులో జరిగే రవన్న పదవ వర్ధంతి సభను జయప్రదం చేయవలసిందిగా పిలుపునిచ్చారు ఈ.పోస్టర్ ఆవిష్కరణ పోలంపల్లిలో పాల్గొన్న ఖమ్మం జిల్లా నాయకుడు తిమ్మిడి హనుమంతరావు, అఖిల భారత రైతు సంఘం సింగరేణి మండలం అధ్యక్షులు పుల్లకాని సత్తిరెడ్డి, అఖిలభారత ప్రగతిశీల వ్యవసాయ కార్మిక సంఘం డివిజన్ సభ్యుడు రావుల నాగేశ్వరరావు , సింగరేణి మండల సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ మండల నాయకుడు రాము , మహిళా సంఘం నాయకురాలు , రంగి ,శుక్లాల, సుగుణ, లయ తదితరులు పాల్గొన్నారు.

## జూబ్లీహిల్స్‌లో వాసవి గోల్డ్ అండ్ డైమండ్స్ గ్రాండ్ ఓపెనింగ్



కుత్బుల్లాపూర్ మార్చి 09( లోకల్ గైడ్ ప్రతినిధి)నగరంలోని ప్రముఖ ఆభరణాల సంస్థ వాసవి గోల్డ్ అండ్ డైమండ్స్ తన కొత్త ఆధునిక షోరూమ్‌ను జూబ్లీహిల్స్ ప్రాంతంలో మార్చ్ 9న ఘనంగా ప్రారంభించింది. అత్యాధునిక సదుపాయాలతో, వినూత్న డిజైన్లతో రూపొందించిన ఈ షోరూమ్ ప్రారంభోత్సవ కార్యక్రమం విశేషంగా ఆకట్టుకుంది. ఈ కార్యక్రమానికి వ్యాపారవేత్తలు, ఆభరణాల రంగానికి చెందిన ప్రముఖులు, స్థానిక ప్రజలు మరియు కస్టమర్లు పెద్ద సంఖ్యలో హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.ఈ సందర్భంగా సంస్థ ఫౌండర్ అండ్ చైర్మన్ రాజు మడిపడిగే మాట్లాడుతూ, వినియోగదారుల విశ్వాసమే తమ సంస్థకు బలమని పేర్కొన్నారు. కస్టమర్లకు నాణ్యమైన బంగారం, వెండి మరియు డైమండ్ ఆభరణాలను అందుబాటు ధరల్లో అందించడమే తమ ప్రధాన లక్ష్యమని తెలిపారు. ఆధునిక కాలానికి అనుగుణంగా సరికొత్త డిజైన్లతో రూపొందించిన ఆభరణాలను అందుబాటులో ఉంచామని, పెళ్లిళ్లు, వేడుకలు మరియు ప్రత్యేక సందర్భాలకు అనువైన విభిన్న కలెక్షన్‌ను షోరూమ్‌లో ప్రదర్శనకు ఉంచినట్లు చెప్పారు.గ్రాండ్ ఓపెనింగ్ సందర్భంగా వినియోగదారుల కోసం పలు ప్రత్యేక ఆఫర్లను కూడా సంస్థ ప్రకటించింది. ₹1.5 లక్షల విలువైన గోల్డ్, డైమండ్ లేదా సిల్వర్ జువెలరీ కొనుగోలు చేసిన ప్రతి కస్టమర్‌కు ఒక గోల్డ్ కాయిన్ మరియు ఒక సిల్వర్ కాయిన్ ఉచితంగా అందజేస్తామని సంస్థ వెల్లడించింది. అదనంగా కొనుగోలు చేసిన ప్రతి కస్టమర్‌కు ₹5,000 విలువైన ఫ్రీ లక్కీ డ్రా కూపన్లు కూడా అందజేస్తామని తెలిపారు. ఈ లక్కీ డ్రా ద్వారా అదృష్టవంతులైన కస్టమర్లకు మరిన్ని ఆకర్షణీయమైన బహుమతులు అందించనున్నట్లు సంస్థ ప్రతినిధులు పేర్కొన్నారు.ఇంకా ప్రత్యేకంగా ₹46,999 విలువైన డైమండ్ జువెలరీపై ప్రత్యేక ఆఫర్ ను కూడా ప్రవేశపెట్టినట్లు తెలిపారు. డైమండ్ ఆభరణాలను కొనుగోలు చేయాలనుకునే వారికి ఇది మంచి అవకాశమని చెప్పారు. ఈ ప్రత్యేక ఆఫర్లు పరిమిత కాలానికి మాత్రమే అందుబాటులో ఉంటాయని, కస్టమర్లు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సంస్థ నిర్వాహకులు సూచించారు.ఈ సందర్భంగా వినియోగదారుల కోసం "స్వర్ణ సూత్రం" గోల్డ్ సేవింగ్ స్కీమ్ ను కూడా ప్రవేశపెట్టినట్లు వెల్లడించారు. ఈ స్కీమ్ ద్వారా సభ్యులు నెలనెలా పొదుపు చేస్తూ చివరలో బంగారు ఆభరణాలను సులభంగా కొనుగోలు చేసే అవకాశం ఉంటుందని తెలిపారు. ఈ స్కీమ్‌లో సభ్యులకు ప్రత్యేక రాయితీలు, లక్కీ డ్రా అవకాశాలు మరియు ఇతర ప్రయోజనాలు కూడా అందుబాటులో ఉంటాయని వివరించారు.అలాగే కస్టమర్లకు మరింత సౌకర్యంగా షాపింగ్ అనుభవాన్ని కల్పించేందుకు షోరూమ్‌లో విస్తృతమైన డిస్ప్లే గ్యాలరీ, అనుభవజ్ఞులైన సిబ్బంది సేవలు, అత్యాధునిక భద్రతా ఏర్పాట్లు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. వినియోగదారుల అవసరాలకు అనుగుణంగా సంప్రదాయ మరియు ఆధునిక డిజైన్లలో విభిన్న రకాల గోల్డ్, సిల్వర్ మరియు డైమండ్ ఆభరణాలు అందుబాటులో ఉంచినట్లు పేర్కొన్నారు.జూబ్లీహిల్స్‌తో పాటు మణికొండ, వనస్థలిపురం, బోడుప్పల్ ప్రాంతాల్లో కూడా వాసవి గోల్డ్ అండ్ డైమండ్స్ షోరూమ్‌లు విజయవంతంగా నడుస్తున్నాయని సంస్థ ప్రతినిధులు తెలిపారు. ఈ కొత్త షోరూమ్ ద్వారా మరింత మంది వినియోగదారులకు ఉత్తమ సేవలను అందించగలమని ఆశాభావం వ్యక్తం చేశారు.వినియోగదారులు పెద్ద సంఖ్యలో షోరూమ్‌ను సందర్శించి కొత్త కలెక్షన్‌ను వీక్షించడంతో పాటు ప్రారంభోత్సవ ఆఫర్లపై ఆసక్తి చూపుతున్నట్లు సంస్థ నిర్వాహకులు తెలిపారు.



## శేరిలింగంపల్లి పరిధిలో

# అక్రమ నిర్మాణాలపై ఏసిబి విచారణకు విజ్ఞప్తి

**-మున్సిపల్ అధికారులు లంచాలు తీసుకొని ఆక్యుపెన్సీ సర్టిఫికెట్లు ఇస్తున్నారని ఆరోపణలు**

**-మదర్ సేవా సమితి చైర్మన్ బద్దం కొండల్ రెడ్డి ఫిర్యాదు**



శేరిలింగంపల్లి, (లోకల్ గైడ్ ప్రతినిధి కృష్ణ): మియాపూర్, మాదాపూర్ డివిజన్ ల పరిధిలో జరుగు తున్న అక్రమ నిర్మాణాలు, ఆక్యుపెన్సీ సర్టిఫికెట్ల జారీపై సమగ్ర విచారణ జరిపించాలని కోరుతూ మదర్ సేవా సమితి చైర్మన్ బద్దం కొండల్ రెడ్డి తెలంగాణ అవినీతి నిరోధక శాఖ డైరెక్టర్ జనరల్ చారు సిన్హా కు ఫిర్యాదు చేశారు. శేరిలింగంపల్లి సర్కిల్ పరిధిలోని డోయన్స్ కాలనీ, సుదర్శన్ నగర్, విస్పార్ వ్యాల్యూ (సర్వే నెంబర్ 48) మదీనాగూడ, శిల్పా గార్డెన్, మదీనాగూడ, కొండాపూర్ కాంట్రాక్టర్స్ క్లబ్ పరిసర ప్రాంతాలలో అనుమతులకు విరుద్ధంగా బహుళ అంతస్తుల అక్రమ నిర్మాణాలు కొనసాగుతున్నాయని తెలిపారు. వీటిపై పలుమార్లు ఫిర్యాదులు చేసినప్పటికీ టౌన్ ప్లానింగ్ అధికారులు చర్యలు తీసుకోలేదని ఆరోపించారు. కొండాపూర్, కొత్తగూడ, రాజరాజేశ్వరీ నగర్, రాఘవేంద్ర నగర్, శ్రీరామ్ నగర్, టీఎన్‌జీఓ కాలనీ, గౌలిదొడ్డి, గచ్చిబౌలి, గోపన్‌పల్లి, నల్లగండ్ల, ఎంఐజీ తదితర ప్రాంతాలలో 50, 100, 200 గజాల స్థలాలలో జి+5 అంతస్తుల వరకు అక్రమ నిర్మాణాలు జరుగుతున్నాయని పేర్కొన్నారు. ఈ నిర్మాణాలకు అనుమతులు లేకపోయినా మున్సిపల్ అధికారులు, టౌన్ ప్లానింగ్ సిబ్బంది లక్షల రూపాయల లంచాలు తీసుకుని ఆక్యుపెన్సీ సర్టిఫికెట్లు జారీ చేస్తున్నారని ఆరోపించారు. అలాగే మాదాపూర్ డివిజన్ పరిధిలోని అయ్యప్ప సొసైటీ, గోకుల్ ప్లాట్స్, అంజయ్యనగర్, సిద్ధిక్‌నగర్, మాతృశ్రీ నగర్, మైత్రి నగర్, హఫీజ్‌పేట్, ఖానమెట్, పీజేఆర్ నగర్, నంది హిల్స్, బీఎన్ఆర్ హిల్స్ ప్రాంతాలలో కూడా ఇదే పరిస్థితి ఉందని తెలిపారు. పార్కింగ్ సదుపాయాలు లేకుండా బహుళ అంతస్తుల భవనాలు నిర్మించడంతో ప్రమాదాల సమయంలో అంబులెన్స్ వంటి అత్యవసర వాహనాలు కూడా వెళ్లలేని పరిస్థితి నెలకొంటోందని ఆందోళన వ్యక్తం చేశారు. ఈ మూడు డివిజన్ ల పరిధిలో టౌన్ ప్లానింగ్ అధికారుల అవినీతి అధికమైందని, నిర్మాణదారుల నుంచి ప్రతి నెల లక్షల రూపాయలు వసూలు చేస్తున్నారని ఆరోపించారు. అక్రమాలకు పాల్పడిన అధికారులపై సమగ్ర విచారణ జరిపి కఠిన చర్యలు తీసుకోవాలని మదర్ సేవా సమితి చైర్మన్ బద్దం కొండల్ రెడ్డి విజ్ఞప్తి చేశారు. అక్రమ నిర్మాణాలపై గతంలో ఇచ్చిన ఫిర్యాదుల కాపీలు, పత్రికలలో వచ్చిన వార్తలను కూడా అధికారులకు అందజేసినట్లు తెలిపారు.



# బీసీలకు 50 వేల కోట్ల బడ్జెట్ కేటాయించాలి

-బీసీ హక్కుల సాధన సమితి డిమాండ్



శేరిలింగంపల్లి, (లోకల్ గైడ్ ప్రతినిధి కృష్ణ): బీసీ హక్కుల సాధన సమితి ఆధ్వర్యంలో సోమవారం శేరిలింగంపల్లి మండల తహసిల్దార్ కార్యాలయంలో తహసిల్దార్ మహిపాల్ రెడ్డికి వినతిపత్రం సమర్పించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా సిపిఐ రాష్ట్ర సమితి సభ్యుడు టి.రామకృష్ణ, శేరిలింగంపల్లి నియోజకవర్గ కార్యదర్శి కే. చందు యాదవ్ హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..బీసీలు పెద్ద సంఖ్యలో ఉన్నప్పటికీ వారికి సమాన న్యాయం జరగడం లేదని ఆందోళన వ్యక్తం చేశారు. అన్ని రంగాలలో బీసీలు ఉన్నప్పటికీ ఇంకా వెనుకబడిన స్థితిలో ఉండటం బాధాకరమన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఇకపై జనాభా ప్రాతిపదికన బడ్జెట్ కేటాయించి బీసీలకు అన్ని విధాలుగా న్యాయం చేయాలని కోరారు. మార్చి 20న తెలంగాణ అసెంబ్లీలో ప్రవేశపెట్టనున్న రాష్ట్ర బడ్జెట్‌లో బీసీలకు రూ.50 వేల కోట్లు కేటాయించాలని బీసీ హక్కుల సాధన సమితి డిమాండ్ చేసింది. కేంద్ర ప్రభుత్వం కుల గణన చేపట్టాలని, అట్రాసిటీ చట్టాన్ని బీసీ కులాలకు కూడా వర్తింపజేయాలని కోరారు. అలాగే కేంద్రంలో ప్రత్యేక బీసీ మంత్రిత్వ శాఖ ఏర్పాటు చేయాలని, బ్యాంకులతో సంబంధం లేకుండా బీసీ చిన్న వ్యాపారులకు వ్యక్తిగత రుణంగా రూ.10 లక్షల ఆర్థిక సహాయం అందించాలని విజ్ఞప్తి చేశారు. కేంద్రం, రాష్ట్రంలో నామినేటెడ్ పదవుల్లో బీసీలకు 50 శాతం రిజర్వేషన్లు కల్పించాలని, త్వరలో జరగనున్న స్థానిక సంస్థల జడ్పీటీసీ, ఎంపిటిసి, ఎన్నికలలో బీసీలకు 50 శాతం రిజర్వేషన్లు కేటాయించాలని డిమాండ్ చేశారు. అలాగే విద్యా హక్కు చట్టం ప్రకారం బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనారిటీ వర్గాల పిల్లలకు ఉచిత విద్య అందుబాటులోకి తీసుకురావాలని కోరారు. ఈ కార్యక్రమంలో బీసీ హక్కుల సాధన సమితి మండల కన్వీనర్ తుపాకుల రాములు, రంగారెడ్డి జిల్లా నాయకులు కె. వెంకటస్వామి, కె.సుధాకర్, శేరిలింగంపల్లి సహాయ కార్యదర్శి శ్రీను, మండల నాయకులు నారాయణ, రామస్వామి, రఘు, తదితరులు పాల్గొన్నారు.

# వీకెండ్ స్పెషల్ డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు..273 మందిపై కేసులు



సైబరాబాద్, (లోకల్ గైడ్ ప్రతినిధి కృష్ణ): సైబరాబాద్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో వీకెండ్ స్పెషల్ డ్రంక్ అండ్ డ్రైవ్ కార్యక్రమంలో భాగంగా ట్రాఫిక్ పోలీసులు విస్తృతంగా తనిఖీలు నిర్వహించారు. ఈ తనిఖీలలో మద్యం సేవించి వాహనాలు నడిపిన 273 మందిపై కేసులు నమోదు చేసినట్లు ట్రాఫిక్ డీసీపీ-× రంజన్ రతన్ కుమార్ తెలిపారు. పట్టుబడిన వారిలో 214 మంది ద్విచక్ర వాహనదారులు, 08 మంది ఆటో డ్రైవర్లు, 49 మంది కార్ డ్రైవర్లు, 02 మంది హెవీ వాహన డ్రైవర్లు ఉన్నారు. బ్లడ్ ఆల్కహాల్ కాన్సన్‌ట్రేషన్ (బిఏసి) ఆధారంగా కేసుల వివరాలు ఇలా ఉన్నాయి: 234 మంది-36 మిల్లీగ్రాములు,100 మిల్లీలీటర్లు నుంచి 200 మిల్లీగ్రాములు,100 మిల్లీలీటర్లు మధ్య, 23 మంది-201 మిల్లీగ్రాములు,100 మిల్లీలీటర్లు నుంచి 300 మిల్లీగ్రాములు, 100 మిల్లీలీటర్లు మధ్య 16 మంది-301 మిల్లీగ్రాములు, 100 మిల్లీలీటర్లు నుంచి 550 మిల్లీగ్రాములు,100 మిల్లీలీటర్లు మధ్య పట్టుబడిన వారిని చట్ట ప్రకారం కోర్టులో హాజరుపరచ నున్నట్లు పోలీసులు తెలిపారు. మద్యం సేవించి వాహనం నడపడం తీవ్రమైన నేరమని పోలీసులు హెచ్చరించారు. మద్యం మత్తులో వాహనం నడిపి ప్రమాదానికి కారణమైతే భారతీయ న్యాయ సంహిత-2023 సెక్షన్ 105 (కల్పబుల్ హోమిసైడ్ నాట్ అమౌంటింగ్ టు మర్డర్) కింద కేసు నమోదు చేస్తామని తెలిపారు. ఈ నేరానికి గరిష్టంగా 10 సంవత్సరాల జైలు శిక్షతో పాటు జరిమానా విధించే అవకాశం ఉందని చెప్పారు. అలాగే గత వారం 2026 మార్చి 02 నుంచి 2026 మార్చి 07 వరకు) కోర్టులు మొత్తం 132 డ్రంక్ డ్రైవింగ్ కేసులను పరిష్కరించాయి. ఇందులో 08 మందికి జరిమానా, జైలు శిక్ష, 04 మందికి జరిమానా, సోషల్ సర్వీస్, 120 మందికి జరిమానా విధించినట్లు ట్రాఫిక్ పోలీసులు వెల్లడించారు.

# కార్పొరేషన్ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి




ఖమ్మం :లోకల్ గైడ్ :కార్పొరేషన్ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో నగర మేయర్ శ్రీమతి పునుకొల్లు నీరజ పాల్గొని ప్రజల సమస్యలను స్వయంగా విన్నారు. ఈ సందర్భంగా బాధితుల నుండి నేరుగా దరఖాస్తులను స్వీకరించి సంబంధిత అధికారులకు పరిష్కారం కోసం సూచనలు చేశారు.ఈ కార్యక్రమంలో ఉప కమిషనర్ శ్రీనివాస్, అకౌంట్స్ సెక్షన్‌కు చెందిన శ్రీనివాస్ రెడ్డి, ఏఎస్ఓ లింగయ్యతో పాటు ఇంజనీరింగ్, టౌన్ ప్లానింగ్ మరియు రెవెన్యూ విభాగాల సిబ్బంది పాల్గొన్నారు. ప్రజలు తమ సమస్యలను అధికారుల దృష్టికి తీసుకురాగా, వాటిని త్వరితగతిన పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటామని అధికారులు తెలిపారు.

## అర్హులైన బాలికలకు పూర్తి స్థాయిలో హెచ్.పి.వి. వ్యాక్సినేషన్ అందించాలి... అదనపు కలెక్టర్ శ్రీనివాస రెడ్డి...

**మార్చి 8 నుంచి మార్చి 14 వరకు గ్లకోమా అవగాహన కార్యక్రమాలు..**

**హెచ్.పి.వి. వ్యాక్సినేషన్ పై సూచనలు జారీ చేసిన అదనపు కలెక్టర్..**



ఖమ్మం,మార్చి 09 (లోకల్ గైడ్):అర్హులైన బాలికలకు పూర్తి స్థాయిలో హెచ్.పి.వి. వ్యాక్సినేషన్ అందించాలని అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డి తెలిపారు.కలెక్టరేట్ సమావేశ మందిరంలో సోమవారం అదనపు కలెక్టర్, హెచ్.పి.వి. వ్యాక్సినేషన్ కార్యక్రమంపై జిల్లా అధికారులకు పలు సూచనలు జారీ చేశారు.ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వ ఆదేశాల మేరకు ఖమ్మం జిల్లా ఆసుపత్రిలో మహిళా దినోత్సవం సందర్భంగా హెచ్.పి.వి. వ్యాక్సినేషన్ కార్యక్రమాన్ని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి ప్రారంభించడం జరిగిందన్నారు.14 సంవత్సరాలు పూర్తి చేసుకొని 15 సంవత్సరాల వరకు వయస్సు ఉన్న బాలికలకు హెచ్.పీ.వి. టీకా అందించడం ద్వారా గర్భాశయ ముఖ ద్వారా వచ్చే క్యాన్సర్ ను కట్టడి చేసే అవకాశం ఉంటుందని అన్నారు.ఖమ్మం ప్రభుత్వ జనరల్ ఆసుపత్రి, సి.హెచ్.సి. లు నేలకొండపల్లి, తిరుమలాయపాలెం,కల్లూరు,మధిర,పెనుబల్లి, సత్తుపల్లి,వైరా,ఏరియా ఆసుపత్రి నందు ప్రతి రోజూ ఉదయం 9:00నుంచి మధ్యాహ్నం 1:00 గంట వరకు వ్యాక్సినేషన్ అందిస్తున్నట్లు తెలిపారు.ప్రభుత్వ,ప్రైవేటు పాఠశాలల్లో చదువు తున్న బాలికల్లో 14వ సంవత్సరం పూర్తి చేసుకుని 15వ సంవత్సరంలోకి వస్తున్న ఆడపిల్లలందరూ వారి తల్లిదండ్రులతో ఏదైనా సి.హెచ్.సి.,జిల్లా ప్రభుత్వ ఆసుపత్రి వద్దకు వెళ్లి తప్పనిసరిగా హెచ్.పి.వి. వాక్సినేషన్ తీసుకునేలా మండల విద్యా శాఖ అధికారులు చర్యలు తీసుకునేటట్లు ఆదేశాలు జారీ చేయాలని డిఈఓను ఆదేశించారు.బాలికల తల్లిదండ్రుల ఆమోదంతోనే హెచ్.పీ.వి. టీకా వేస్తామని,హెచ్.పి.వి. వ్యాక్సినేషన్ అనంతరం అరగంట పాటు పరిశీలించిన తర్వాత వారిని పంపడం జరుగుతుందని,ఈ వ్యాక్సిన్ వల్ల ఎటువంటి ఇబ్బందులు ఉండవని,జిల్లా వ్యాప్తంగా 11 వేల 460 మంది బాలికలు 14 సంవత్సరాలు పూర్తి చేసుకొని 15 సంవత్సరాల వరకు వయస్సు మధ్య ఉండవచ్చని అంచనా ఉందని,వీరందరికీ వ్యాక్సినేషన్ అందించాలని తెలిపారు. హెచ్.పీ.వి. టీకా వేసుకోవడం వల్ల కలిగే లాభాలను తల్లిదండ్రులకు విస్తృతంగా వివరించి అధిక సంఖ్యలో బాలికలకు టీకా అందేలా చూడాలని అదనపు కలెక్టర్ తెలిపారు.మార్చి 8 నుంచి మార్చి 14 వరకు గ్లకోమా అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు.గ్లకోమా ఎటువంటి లక్షణాలు లేకుండా కంటి చూపు ఇబ్బంది ఎదురయ్యే అవకాశం ఉందని,కంటిపై ఎటువంటి ఒత్తిడి ఉన్న వెంటనే పరిశీలించి అవసరమైన చికిత్స తీసుకోవాలని అన్నారు.గ్లకోమా పై ప్రజలకు అవగాహన కల్పించే విధంగా అవసరమైన ఐఈసి మెటీరియల్ తయారు చేసి ప్రతి గ్రామపంచాయతీ,అంగన్వాడి కేంద్రాలకు అందించాలని.అదనపు కలెక్టర్ డిఎం అండ్ హెచ్ఓ ను ఆదేశించారు.ఈ సమావేశంలో డిఆర్ఓ ఏ.పద్మశ్రీ,జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ రామారావు,జిల్లా అధికారులు, కలెక్టరేట్ ఏఓ శ్రీనివాస రావు,తదితరులు పాల్గొన్నారు....

# పరిశుభ్రత, పెండింగ్ ఫైళ్ల పరిష్కారానికి ప్రత్యేక చర్యలు : కలెక్టర్ హైమావతి



సిద్దిపేట జిల్లా బ్యూరో (లోకల్ గైడ్ తెలంగాణ)ప్రజా పాలనప్రగతి ప్రణాళిక కార్యక్రమాలను నిర్ణీత షెడ్యూల్ ప్రకారం జిల్లా వ్యాప్తంగా 99 రోజులు చురుగ్గా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ కె. హైమావతి అధికారులను ఆదేశించారు.సోమవారం ప్రజావాణి కార్యక్రమానికి ముందు జిల్లా అధికారులతో జరిగిన సమావేశంలో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రజా పాలనప్రగతి ప్రణాళిక కార్యక్రమాలను జిల్లాలో సమర్థవంతంగా అమలు చేయాలని సూచించారు. జిల్లా స్థాయి అధికారులు క్షేత్రస్థాయిలో పర్యటిస్తూ శాఖల వారీగా నిర్దేశించిన కార్యక్రమాలను ప్రతిరోజు జిల్లా స్థాయి నుంచి గ్రామ స్థాయి వరకు నిర్వహించి, ఆయా కార్యక్రమాల వివరాలను ఫోటోలతో సహా ఆన్లైన్‌లో నమోదు చేయాలని తెలిపారు.ఈ నెల 6 నుంచి 15వ తేదీ వరకు నిర్వహిస్తున్న పరిశుభ్రత మరియు పెండింగ్ ఫైళ్ల పరిష్కారం కార్యక్రమాన్ని అన్ని శాఖలలో అమలు చేసి కార్యాలయాలను శుభ్రంగా ఉంచడంతో పాటు పెండింగ్ ఫైళ్లను త్వరితగతిన పరిష్కరించాలని సూచించారు. మున్సిపాలిటీలు మరియు గ్రామాలలో అన్ని వీధులు శు భ్రంగా ఉండేలా పరిశుభ్రత కార్యక్రమాలను పగడ్బందీగా నిర్వహించాలని అన్నారు.అలాగే అన్ని సంక్షేమ హాస్టళ్లు, రెసిడెన్షియల్ స్కూల్స్ మరియు ఇతర విద్యాసంస్థల్లో ప్రత్యేక పారిశుధ్య కార్యక్రమాలు చేపట్టి శుభ్రతకు ప్రాధాన్యత ఇవ్వాలని పేర్కొన్నారు. రవాణా శాఖ ఆధ్వర్యంలో వైద్య ఆరోగ్యశాఖ సహకారంతో వాహనాల డ్రైవర్లకు కంటి పరీక్షలు నిర్వహించి అవసరమైన వారికి కంటి అద్దాలు అందించాలన్నారు.ప్రభుత్వ పాఠశాలలు మరియు రెసిడెన్షియల్ విద్యాలయాలలో విద్యార్థులకు వైద్య పరీక్షలు నిర్వహించి అవసరమైన వైద్య సేవలు అందించాలని తెలిపారు. గ్రామాలు మరియు మున్సిపాలిటీలలో త్రాగునీటి సమస్యలు తలెత్తకుండా తగిన ఏర్పాట్లు చేయాలని, గృహ మరియు వ్యవసాయ అవసరాలకు సరఫరా చేస్తున్న విద్యుత్ స్తంభాలు, విద్యుత్ వైర్లను సరిచేయాలని సూచించారు.జిల్లా వ్యాప్తంగా మున్సిపాలిటీలు మరియు గ్రామాలలో ప్లాస్టిక్ నిషేధాన్ని కట్టుదిట్టంగా అమలు చేయాలని తెలిపారు. 14 నుంచి 15 సంవత్సరాల మధ్య వయస్సు గల పిల్లలకు సిద్దిపేట ప్రభుత్వ జనరల్ ఆస్పత్రితో పాటు జిల్లా వ్యాప్తంగా ఉన్న అన్ని సీహెచ్‌సీలలో హెచ్పీవీ వ్యాక్సినేషన్ నిర్వహించాలని సూచించారు. ఈ నెల 12న ప్రజా పాలనప్రగతి ప్రణాళికపై మున్సిపల్ కమిషనర్లు, వార్డు కౌన్సిలర్లు మరియు సర్పంచులకు అవగాహన కార్యక్రమం నిర్వహించాలని తెలిపారు.ఈ సమావేశంలో జిల్లా అదనపు కలెక్టర్ (లోకల్ బాడీ) అబ్దుల్ హమీద్, జిల్లా రెవెన్యూ అధికారి నాగరాజమ్మ మరియు జిల్లా స్థాయి అధికారులు పాల్గొన్నారు.జిల్లా పౌర సంబంధాల అధికారి కార్యాలయం, సిద్దిపేట జిల్లా వారిచే జారీ చేయబడినది.



## ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల లో సెమినార్ హాల్ ప్రారంభం

**కాకతీయ విశ్వవిద్యాలయం ఉపకులపతి ప్రొఫెసర్ కర్నాటి ప్రతాపరెడ్డి**



హనుమకొండ జిల్లా ప్రతినిధి మార్చి09(లోకల్ గైడ్ న్యూస్):హనుమకొండలోని ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాలలో కొత్తగా పునరుద్ధరించిన సెమినార్ హాల్ను సోమవారం కాకతీయ విశ్వవిద్యాలయం ఉపకులపతి ప్రొఫెసర్ కర్నాటి ప్రతాపరెడ్డి ప్రారంభించారు. ఆధునిక సదుపాయాలతో పునరుద్ధరించిన ఈ సమావేశ హాల్ విద్యార్థులు, అధ్యాపకుల విద్యా కార్యక్రమాలు, సదస్సులు, శిక్షణా కార్యక్రమాలకు ఉపయోగపడుతుందని ఆయన తెలిపారు. విశ్వవిద్యాలయాలకు అనుబంధంగా ఉన్న కళాశాలల్లో విద్యా మౌలిక వసతులు మెరుగుపడితే విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించడానికి మరింత సహకారం అందుతుందని పేర్కొన్నారు. సెమినార్లు, అకాడమిక్ చర్చలు, శాస్త్రీయ సమావేశాలు నిర్వహించడానికి ఇలాంటి హాల్లు ఎంతో దోహదపడతాయని చెప్పారు.కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ సుంకరి జ్యోతి, వైస్ ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ రేమాన్, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# గీతంకు వన మహోత్సవ అవార్డు

**-మంత్రి వివేక్ చేతుల మీదుగా అందుకున్న గీతం రెసిడెంట్ డైరెక్టర్ డీవీవీఎస్ఆర్ వర్మ**




పఠాన్ చేరు, (లోకల్ గైడ్ ప్రతినిధి కృష్ణ): హైదరాబాదులోని గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం గత ఏడాది (2025లో) చేపట్టిన పర్యావరణ స్థిరత్వం, హరిత కార్యక్రమాల నిరంతర నిబద్ధతకు గుర్తింపుగా వన మహోత్సవ అవార్డు-2026తో సత్కరించారు. హైదరాబాదులో జరిగిన కాన్ఫడరేషన్ ఆఫ్ ఇండియన్ ఇండస్ట్రీ (సీఐఐ) తెలంగాణ రాష్ట్ర కౌన్సిల్ యొక్క 2025-26 వార్షిక సమావేశంలో ఈ అవార్డును ప్రదానం చేశారు. తెలంగాణ ప్రభుత్వ కార్మిక, ఉపాధి, శిక్షణ, కర్మాగారాలు, గనులు, భూగర్భ శాఖల మంత్రి జి.వివేక్ వెంకట స్వామి చేతుల మీదుగా గీతం హైదరాబాదు రెసిడెంట్ డైరెక్టర్ డీవీవీఎస్ఆర్ వర్మ ఈ అవార్డును అందుకున్నారు. పెద్దయెత్తున మొక్కలు పెంచడం, ప్రాంగణంలో పర్యావరణ హిత అవగాహనా కార్యక్రమాలను నిర్వహించి, పర్యావరణ పరిరక్షణను ప్రోత్సహిస్తున్న సంస్థలకు ఈ అవార్డును ప్రదానం చేస్తారు. గీతం హైదరాబాదు ప్రాంగణం నిరంతరం మొక్కల పెంపకం, పర్యావరణ అవగాహనా సదస్సులు, సమాజాభివృద్ధి కార్యక్రమాలను చేపడుతోంది. తద్వారా విద్యార్థులు పర్యావరణ పరిరక్షణలో చురుకుగా పాల్గొనడానికి, ప్రాంగణంలో ఆ సంస్కృతిని నిరంతరం కొనసాగించేలా ప్రోత్సహిస్తోంది. గీతం హైదరాబాదు అదనపు ఉప కులపతి ప్రొఫెసర్ డీ.ఎస్.రావు, వివిధ స్కూళ్ల డైరెక్టర్లు, ప్రిన్సిపాళ్లు, పలు విభాగాల అధిపతులు తదితరులు ప్రతిష్టాత్మక వన మహోత్సవ అవార్డును అందుకున్నందుకు హర్షం వెలిబుచ్చారు. పర్యావరణ బాధ్యత, స్థిరమైన అభివృద్ధికి విశ్వవిద్యాలయం యొక్క నిరంతర నిబద్ధతకు గుర్తింపుగా వారు అభివర్ణించారు.

# అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా మహిళలకు సన్మానం



జిల్లా ప్రతినిధి మార్చి(లోకల్ గైడ్ న్యూస్):వరంగల్ రామన్నపేట లోని డాక్టర్. ఏ. రాజేంద్రప్రసాద్ భారతి చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని కొత్తవాడలో గత పది సంవత్సరాల నుండి తీపి మొక్కజొన్న కంకులు ఉడికించి అమ్ముతున్నటువంటి శ్రీలతను పోచమ్మ మైదాను వద్ద ఉన్నటువంటి పెట్రోల్ బంక్ లో గత కొంత కాలం నుంచి పనిచేస్తున్నటువంటి మొలుగూరి శ్రీదేవిని ట్రస్టుచే శాలువా, బొకేతో ఘనంగా సన్మానం వారికి వారి పనులు చేస్తున్నటువంటి ప్రాంతంలోనే సన్మానించడం జరిగినది. ఈ సందర్భంగా మేనేజింగ్ ట్రష్టి డాక్టర్. ఏ. రాజేంద్రప్రసాద్ మాట్లాడుతూ మహిళలు మేమున్నామంటూ ముందుకు వస్తూ అన్ని రంగాలలో రాణిస్తూ పురుషులకు సమానంగా పని చేస్తూ జీవనం సాగిస్తున్నటువంటి మహిళలను ప్రోత్సహించడంలో భాగంగా సన్మానించడం జరిగినది. అలాగే వీరిని స్ఫూర్తిగా తీసుకొని మహిళలందరూ స్వశక్తితో ఏదో ఒక వ్యాపారం చేస్తూ సంసారాన్ని సాగిస్తూ పిల్లలను వారి వారి మనవళ్లను, మనవరాళ్లను సుఖ సంతోషంగా ఉంచుతూ సంతోష జీవనం గడపాలని తెలియజేశారు. సన్మాన గ్రహీతలు మాట్లాడుతూ మమ్ములను గుర్తించి ఈ విధంగా మేము చేస్తున్న పనుల వద్దకే వచ్చి సన్మానించడం అనేది సంతోషము అన్నారు. దీనివల్ల మాకు ఇంకా ఎంతో ఉత్సాహంగా పనిచేయాలని అలొచన కలిగించిందని అన్నారు.ఈ కార్యక్రమంలో మేనేజింగ్ ట్రస్ట్ డాక్టర్. ఏ. రాజేంద్రప్రసాద్ తో పాటు ఆర్గనైజర్ శ్రవణ్, మెంబర్స్ శైలజ, రామ శ్రీనివాస్, నల్ల సత్యనారాయణ, మోహన్, రమేష్ తదితరులు పాల్గొన్నారు.



# రోడ్డు ప్రమాదాల నివారణకు చర్యలు చేపట్టాలి హనుమకొండ జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్ పాయ్



హనుమకొండ జిల్లా ప్రతినిధి మార్చి09(లోకల్ గైడ్ న్యూస్):ప్రమాదాలు చోటు చేసుకుంటున్న హసన్ పర్తి పెద్ద చెరువు కట్ట మూల మలుపు వద్ద రోడ్డు విస్తరణ చేయాలి, హసన్ పర్తి వద్ద బ్లాక్ స్పాట్స్ ను వివిధ శాఖల అధికారులతో కలిసి పరిశీలించిన జిల్లా కలెక్టర్-రోడ్డు ప్రమాదాల నివారణకు అధికారులకు ఆదేశం, హనుమకొండ ,వరంగల్ కరీంనగర్ ప్రధాన జాతీయ రహదారిలో హసన్ పర్తి పెద్ద చెరువు కట్ట మూలమలుపు వద్ద రోడ్డు ప్రమాదాల నివారణకు జాతీయ రహదారులు, ఆర్ అండ్ బి శాఖలు సంయుక్తంగా చర్యలు చేపట్టాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్ పాయ్ ఆ శాఖల అధికారులను ఆదేశించారు. సోమవారం హనుమకొండ జిల్లా హసన్ పర్తి మండల కేంద్రంలో వరంగల్ కరీంనగర్ మార్గంలో ఉన్న హసన్ పర్తి పెద్ద చెరువు కట్ట మూలమలుపు సమీపంలో తరచుగా రోడ్డు ప్రమాదాలు చోటుచేసుకుని ప్రాణనష్టం సంభవిస్తున్న నేపథ్యంలో జాతీయ రహదారులు,ఆర్ అండ్ బి, సాగునీటి పారుదల, పోలీస్, రెవెన్యూ శాఖల అధికారులతో కలిసి ప్రమాదకరంగా ఉన్న బ్లాక్ స్పాట్స్ ను జిల్లా కలెక్టర్ పరిశీలించారు. ఇటీవల హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లో నిర్వహించిన జిల్లా అభివృద్ధి సమన్వయ పర్యవేక్షణ కమిటీ ( దిశా ) సమావేశంలో వర్ధన్నపేట ఎమ్మెల్యే కె ఆర్ నాగరాజు హసన్ పర్తి పెద్ద చెరువు కట్ట మూలమలుపు వద్ద చోటు చేసుకుంటున్నా రోడ్డు ప్రమాదాలు, జరుగుతున్న ప్రాణ నష్టం పై ఎంపీ డాక్టర్ కడియం కావ్య, జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్ పాయ్, సంబంధిత అధికారులకు తెలియజేయగా కలెక్టర్ అధికారులతో కలిసి క్షేత్రస్థాయిలో రోడ్డు ప్రమాదాలు జరుగుతున్న బ్లాక్ స్పాట్స్ ను పరిశీలించారు.ఈ సందర్భంగా రోడ్డు ప్రమాదాల నివారణకు తీసుకోవాల్సిన చర్యలు, రోడ్డు విస్తరణకు ఉన్న అవకాశాలను ఆయా శాఖల అధికారులతో కలెక్టర్ అక్కడికక్కడే సమీక్షించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్ పాయ్ మాట్లాడుతూ హసన్ పర్తి పెద్ద చెరువు కట్ట మూలమలుపు వద్ద ప్రమాదాలు చోటు చేసుకున్న బ్లాక్ స్పాట్ ప్రాంతంలో రోడ్డు విస్తరణ చేపట్టాలని జాతీయ రహదారుల శాఖ అధికారులను ఆదేశించారు. రోడ్డు విస్తరణతో ప్రమాదాలు తగ్గుతాయి కాబట్టి ఆ దిశగా చర్యలు చేపట్టాలన్నారు.ఈ సందర్భంగా నేషనల్ హైవేస్ అథారిటీ ఆఫ్ ఇండియా వరంగల్ ప్రాజెక్టు డైరెక్టర్ భరద్వాజ్, ఆర్ అండ్ బి ఈఈ సురేష్ బాబు, హనుమకొండ ఆర్డీవో రాథోడ్ రమేష్, తహసీల్దార్ కిరణ్ కుమార్, పోలీస్ ఇన్స్పెక్టర్ చేరాలు , సాగునీటిపారుదల, మున్సిపల్ శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.




## హఫీజ్‌పేట్‌లో అండర్ గ్రౌండ డ్రైనేజీ సమస్యలను వెంటనే పరిష్కరించాలి..కైతాపురం జితేందర్



శేరిలింగంపల్లి, (లోకల్ గైడ్ ప్రతినిధి కృష్ణ): హఫీజ్‌పేట్ డివిజన్ పరిధిలో నెలకొన్న అండర్ గ్రౌండ్ డ్రైనేజీ సమస్యలను వెంటనే పరిష్కరించాలని హఫీజ్‌పేట్ డివిజన్ బీజేపీ అధ్యక్షుడు కైతాపురం జితేందర్ డిమాండ్ చేశారు. ఈ మేరకు సోమవారం ఆయన ఆధ్వర్యంలో బీజేపీ నాయకులు హఫీజ్‌పేట్ కార్యాలయంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో వాటర్ వర్క్స్ డిపార్ట్మెంట్ జనరల్ మేనేజర్‌కు వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా హఫీజ్‌పేట్ డివిజన్ హుడా కాలనీలోని విద్యావాణి హై స్కూల్ సమీపంలో కొత్తగా వేస్తున్న అండర్ గ్రౌండ్ డ్రైనేజీ లైన్‌ను తక్కువ సైజు మట్టి పైపులతో కాకుండా, రెండు అడుగుల పరిమాణంలో సిమెంట్ పైపులతో నిర్మించాలని కోరారు. అలాగే హఫీజ్‌పేట్ డివిజన్ పరిధిలోని జనప్రియ అపార్ట్‌మెంట్స్ 5వ ఫేజ్, ఇంజనీర్ ఎన్‌క్లేవ్, హఫీజ్‌పేట్ గ్రామం, సాయి నగర్, యూత్ కాలనీ తదితర ప్రాంతాలలో ప్రధాన కూడళ్ల వద్ద నెలకొన్న అండర్ గ్రౌండ్ డ్రైనేజీ సమస్యలను తక్షణమే పరిష్కరించాలని అధికారులకు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో హఫీజ్‌పేట్ డివిజన్ బీజేపీ ప్రధాన కార్యదర్శి జగన్ గౌడ్, ఉపాధ్యక్షులు ప్రసాద్ పాత్రో, డివిజన్ కార్యదర్శి సుబ్బారావు, బీజేపీ నాయకులు హరీష్, తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్ర బడ్జెట్లో బీసీలకు 50 వేల కోట్లు కేటాయించాలి.

బీసీ డిక్లరేషన్ అమలుపరచాలి.



హనుమకొండ జిల్లా ప్రతినిధి మార్చి09(లోకల్ గైడ్ న్యూస్):హన్మకొండ జిల్లాకలెక్టర్ కార్యాలయం ముందు ధర్నాలో బీసీ హక్కుల సాధన సమితి రాష్ట్ర అధ్యక్షుడు వెంకట్రాములుఅన్నారు. హనుమకొండ ఈనెల 20వ తేదీన రాష్ట్ర శాసనసభలో ప్రవేశపెట్టే బడ్జెట్లో బీసీల సంక్షేమానికి అభివృద్ధికి 50 వేల కోట్ల రూపాయలు కేటాయించాలని బీసీ హక్కుల సాధన సమితి రాష్ట్ర అధ్యక్షుడు తాటిపాముల వెంకట్రాములు డిమాండ్ చేశారు. హనుమకొండ జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు బీసీ హక్కుల సాధన సమితి జిల్లా ప్రధాన కార్యదర్శి నేదునూరి రాజమౌళి ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించి జిల్లా కలెక్టర్ కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వెంకట్రాములు మాట్లాడుతూ 1930 నుండి నేటి వరకు కులగణనలో బీసీ జనాభా లెక్క తేల్చందున బహుజనులు అన్ని రంగాల్లో అవకాశం కోల్పోయారని సామాజికంగా ఆర్థికంగా రాజకీయంగా సాంఘికంగా వెనుకకు నెట్టివేయబడ్డారని ఆవేదన వ్యక్తం చేశారు. కామారెడ్డి బీసీ డిక్లరేషన్ అమలు చేయడంలో రాష్ట్ర ప్రభుత్వం పూర్తిగా విఫలమైందన్నారు. ఎంపీటీసీ జెడ్పీటీసీ ఎన్నికలైనా 42 శాతం రిజర్వేషన్ నిర్ణయించిన తర్వాతనే జరపాలన్నారు. కామారెడ్డి బీసీ డిక్లరేషన్ లో చేసిన వాగ్దానాలను అమలు జరపకుంటే బీసీల ఆగ్రహాన్ని ఎదుర్కోవాల్సి వస్తుందని ఆయన హెచ్చరించారు .కేంద్ర ప్రభుత్వం దేశ జనగణనలో కులగణన కచ్చితంగా జరిపి తీరాలని,జనాభా ప్రాతిపదికన నిధులు కేటాయించాలని, కేంద్రంలో బీసీ మంత్రిత్వ శాఖను ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. చట్టసభలలో బీసీలకు 50% రిజర్వేషన్ కల్పించాలని ,మహిళా రిజర్వేషన్లలో బిసి కోటా నిర్ణయించాలని లేనిచో దేశ వ్యాప్తంగా బీసీ ఉద్యమాలను ఎదుర్కోవాల్సి వస్తుందని హెచ్చరించారు. నేదునూరి రాజమౌళి మాట్లాడుతూ ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ చట్టం తరహా బీసీ రక్షణ చట్టం తెచ్చి అమలు జరపాలని, రాష్ట్రంలో నామినేటెడ్ పోస్టులన్నింటిలో బీసీలకు 50 శాతం కేటాయించి అభివృద్ధిలో బహుజనులను భాగస్వాములు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో భారత కమ్యూనిస్టు పార్టీ హనుమకొండ జిల్లా సహాయ కార్యదర్శి మద్దెల ఎల్లేష్,బి సి హక్కుల సాధన సమితి జిల్లా సహాయ కార్యదర్శి కుంటి రాజేందర్, జిల్లా నాయకులు ప్రవీణ్ కుమార్ ,పొనుగోటి రామ్ గోపాల్ చారి ,పూజారి అమృత ,పూజారి నరేందర్ ,సుతార్ అన్వేష్ ,సుతారి మహేష్, సుర పద్మ ,కస్తూరి ,రజిత , మడికొండ శిరీష ,వైనాల సుమలత ,చామల రాణి ,బోయ దీప, కళ్యాణి, శివరాత్రి నరసింహ రాజు, పల్లపు కళ్యాణ్ తదితరులు పాల్గొన్నారు.



# కోడె లక్ష్మయ్య మృతి పట్ల సిపిఐ (ఎంఎల్) మాస్ లైన్ నివాళి



అశ్వారావుపేట లోకల్ గైడ్ : గత 40 ఏళ్లుగా ప్రజా ఉద్యమాలతో విడదీయలేని అనుబంధం కలిగిన సిపిఐ (ఎంఎల్) మాస్ లైన్ పార్టీ సానుభూతిపరులు కోడె లక్ష్మయ్య మృతి పట్ల ఆ పార్టీ నాయకులు మరియు కార్యకర్తలు ఘనంగా నివాళులర్పించారు. సోమవారం ఖమ్మంపాడు గ్రామం లో జరిగిన సంతాప సభలో ఆయన పార్థివ దేహానికి పూలమాలలు వేసి శ్రద్ధాంజలి ఘటించారు. ఈ సందర్భంగా పార్టీ నాయకులు మాట్లాడుతూ, లక్ష్మయ్య గత నాలుగు దశాబ్దాలుగా పార్టీ ఆశయాలకు కట్టుబడి పనిచేశారని కొనియాడారు. ఈ ప్రాంతంలో జరిగిన అనేక భూ పోరాటాలలో, కూలీల హక్కుల కోసం సాగిన ఉద్యమాలలో ఆయన అగ్రభాగాన నిలిచి చురుకైన పాత్ర పోషించారని గుర్తు చేసుకున్నారు. ఆయన మరణం స్థానిక ప్రజా ఉద్యమాలకు తీరని లోటని వారు ఆవేదన వ్యక్తం చేశారు. నివాళులర్పించిన వారిలో పార్టీ నాయకులు కంగాల వెంకటేష్, కుంజ వెంకట్రావు, కంగాల శంకర్, సోడెం ముత్యాలు, సోడెం కన్నారావులతో పాటు కోయరంగాపురం గ్రామ సర్పంచ్ సోడెం చిన్న గంగమ్మ మరియు పెద్ద సంఖ్యలో గ్రామస్థులు, పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

# 250 పడకల ప్రభుత్వ ఆసుపత్రి నిర్మాణ పనులను పరిశీలించిన మంత్రి పొన్నం ప్రభాకర్



సిద్దిపేట జిల్లా బ్యూరో (లోకల్ గైడ్ తెలంగాణ) హుస్నాబాద్‌లో నిర్మితమవుతున్న 250 పడకల ప్రభుత్వ ఆసుపత్రి నిర్మాణ పనులను రాష్ట్ర రవాణా మరియు బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ సోమవారం జిల్లా కలెక్టర్ కె. హైమావతితో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ జీ+5 అంతస్తులతో, ప్రతి అంతస్తు 30 వేల చదరపు అడుగుల విస్తీర్ణంలో ఆధునిక సాంకేతిక పరిజ్ఞానంతో ఆసుపత్రి నిర్మాణం జరుగుతుందని తెలిపారు. ప్రస్తుతం ఆసుపత్రి నిర్మాణం పిల్లర్ల దశకు చేరుకుందని పేర్కొన్నారు. నిర్మాణ పనులను వేగవంతం చేసి వచ్చే ఏడాది లోపల ఆసుపత్రి భవనాన్ని పూర్తిచేయాలని అధికారులకు మంత్రి ఆదేశించారు. అలాగే హాస్పిటల్ భవన నిర్మాణంలో అవసరమైన పలు అంశాలపై అధికారులకు సూచనలు చేశారు. అనంతరం నిర్మాణ పనుల పురోగతిని అధికారులు మంత్రికి వివరించారు.



# సేవా ప్రయాణంలో మరో మకుటం.. యలమంచి ఉదయ్ కిరణ్‌కు "సేవా రత్న" అవార్డు



శేరిలింగంపల్లి, (లోకల్ గైడ్ ప్రతినిధి కృష్ణ): ప్రముఖ సామాజిక కార్యకర్త, యలమంచి ఉదయ్ కిరణ్ చారిటబుల్ ట్రస్ట్ స్థాపకుడు, చైర్మన్ యలమంచి ఉదయ్ కిరణ్ కి ప్రతిష్ఠాత్మకమైన "సేవా రత్న" అవార్డు ప్రదానం చేశారు. గచ్చిబౌలిలోని ఎస్ఆర్ కన్వెన్షన్ లో ఘనంగా నిర్వహించిన "కమ్మ ఐకాన్ లెజెండరీ అవార్డ్స్-2026" కార్యక్రమంలో ఆయన ఈ పురస్కారాన్ని అందుకున్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఏ.ఎస్.వి. రామారావు చౌదరి (డైరెక్టర్, కమ్మ సంక్షేమ అభివృద్ధి సంస్థ), రాజకీయ విశ్లేషకులు బండారు మనోహర్ నాయుడు, అప్పసాని రాజేష్, ముప్పా అంకమ్మ రావు చౌదరి, కాకర్ల రంగనాథ్ తదితర ప్రముఖులు హాజరై యలమంచి ఉదయ్ కిరణ్ కు అవార్డును అందజేసి అభినందించారు. సమాజ సాధికారత, ప్రజాసేవ, నాయకత్వ రంగాలలో ఆయన చూపుతున్న విశిష్ట సేవలకు గుర్తింపుగా ఈ అవార్డును ప్రదానం చేసినట్లు నిర్వాహకులు తెలిపారు. కార్యక్రమంలో పలువురు ప్రముఖులు ఉదయ్ కిరణ్ సేవా కార్యక్రమాలను ప్రశంసించారు. ఇప్పటికే సామాజిక సేవలో విశేష కృషికి గాను గౌరవ డాక్టరేట్, సేవా రత్న నేషనల్ అవార్డు (జిహెచ్ పీయు), అబ్దుల్ కలాం నేషనల్ సేవా రత్న పురస్కారం (విశ్వ ఆర్ట్స్, మన కళాక్షేత్రం), బెస్ట్ అచీవ్‌మెంట్ అవార్డు (ప్రెస్ వింగ్స్ క్లబ్) వంటి పలు జాతీయ స్థాయి పురస్కారాలను కూడా ఆయన అందుకున్నారు. యలమంచి ఉదయ్ కిరణ్ చారిటబుల్ ట్రస్ట్ ద్వారా మియాపూర్ డివిజన్ పరిధిలో సమ్మర్ కూలింగ్ స్టేషన్స్ ఏర్పాటు, ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు పుస్తకాలు- జ్యామెట్రీ బాక్సుల పంపిణీ, వృద్ధాశ్రమాలలో పండ్ల పంపిణీ, ఉచిత మెడికల్ క్యాంపులు, అనాథాశ్రమాలలో అన్నదానం, దివ్యాంగులకు అవసరమైన సామగ్రి పంపిణీ, క్రీడలను ప్రోత్సహించే కార్యక్రమాలు, ఉచిత కంటి పరీక్షలు, పేద విద్యార్థులకు ఫీజుల చెల్లింపు, మహిళా దినోత్సవ వేడుకల్లో మహిళల సన్మానం, జిహెచ్ఎంసి కార్మికులకు భోజన పంపిణీ వంటి పలు సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. ఈ సందర్భంగా స్పందించిన యలమంచి ఉదయ్ కిరణ్ మాట్లాడుతూ..ఈ అవార్డు తమ ట్రస్ట్ వాలంటీర్లు, మద్దతు దారుల సమిష్టి కృషికి లభించిన గౌరవమని, భవిష్యత్తులో పేదలు, అణగారిన వర్గాలకు మరింత సేవలు అందిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో కుటుంబ సభ్యులు నవ్యశ్రీ, లావణ్య, రాధాకృష్ణ, రమేష్, వంశీ, ప్రవీణ్, రాజేష్ చౌదరి, నాగసాయి, సాయి నిఖిల్, రాజేష్, సతీష్, వినోద్, నాని, వినయ్, శివ, తదితరులు పాల్గొన్నారు.

## నెల రోజుల పాటు ఉచిత గాలికుంటు వ్యాధి నిరోధక టీకాలు... జిల్లా పశుసంవర్ధక అధికారి డా. పురందర్

ఖమ్మం, మార్చి -09:లోకల్ గైడ్ :జాతీయ పశువ్యాధుల నివారణ కార్యక్రమములో ఉచితంగా గాలికుంటు వ్యాధి నిరోధక టీకాల కార్యక్రమం కోసం రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాల సహాయంతో ప్రతి సంవత్సరం (6) నెలలకు ఒకసారి వ్యాధి నిరోధక టీకాలు ఇవ్వటం జరుగుతోందని జిల్లా పశుసంవర్ధక అధికారి డా. బి. పురందర్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. దీనిలో భాగంగా ఈ సంవత్సరం ఉచిత గాలికుంటు వ్యాధి నిరోధక టీకాల కార్యక్రమాన్ని జిల్లాలోని అన్ని గ్రామాలలో పశువైద్య బృందాలు ప్రతీ గ్రామాన్ని సందర్శించి, (3) నెలల వయస్సు దాటిన గేదె జాతి, గోజాతి పశువులకు వ్యాధి నిరోధక టీకాలు 10 మార్చి, 2026 నుండి 9 ఏప్రిల్, 2026 వరకు పశువులకు గాలి కుంటు వ్యాధి నిరోధక టీకాలను పశువైద్య, పశుసంవర్ధక శాఖ సిబ్బంది ముందుగా నిర్ణయించిన తేదిల వారిగా ఆయా గ్రామాలకు వచ్చి ఉచితంగా టీకాలు వేయటం జరుగుతుందని అన్నారు. గాలికుంటు వ్యాధి సోకిన పశువులకు తీవ్రమైన జ్వరం, పాడి పశువులలో పాలదిగుబడి గణనీయంగా తగ్గటం, పునరుత్పత్తి సామర్థ్యం తగ్గటం వలన రైతులకు అపారమైన ఆర్థిక నష్టం కలుగుతుందని పశుసంవర్ధక అధికారి అన్నారు. ఈ టీకాలు చూడి పశువులకు కూడా సరక్షితమైనవని, రైతు సోదరులందరు తమ పశువులకు టీకాలు వేయించి, గుర్తింపు కొరకు చెవిపోగును వేయించి వివరాలు భారత్ పశుధాన్ యాప్ (దీనాూ=ూు ుాూాఖణనాూచీ ౘూా) లో నమోదు చేసుకోవాలని, విలువైన పశు సంపదను గాలికుంటు వ్యాధి నుండి రక్షించుకొని మన రాష్ట్రాన్ని గాలికుంటు వ్యాధి రహిత రాష్ట్రంగా కొనసాగించటానికి సహకరించాలని ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

## ప్రజావాణి దరఖాస్తులను సత్వరంగా పరిష్కరించాలి

జిల్లా కలెక్టర్ కె. హైమావతి



సిద్దిపేట జిల్లా బ్యూరో (లోకల్ గైడ్ తెలంగాణ) ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా వచ్చిన దరఖాస్తులను సత్వరంగా పరిష్కరించేందుకు సంబంధిత అధికారులు చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ కె. హైమావతి అన్నారు. సోమవారం సమీకృత జిల్లా కార్యాలయ సముదాయం (×ణూజ)లోని సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా జిల్లాలోని వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన ప్రజల వినతులను జిల్లా అదనపు కలెక్టర్ (లోకల్ బాడీ) అబ్దుల్ హమీద్‌తో కలిసి జిల్లా కలెక్టర్ స్వీకరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజలు తమ సమస్యలు పరిష్కారం అవుతాయని నమ్మకంతో ప్రజావాణి కార్యక్రమానికి వచ్చి అందజేసిన ఫిర్యాదులను అధికారులు క్షుణ్ణంగా పరిశీలించాలని సూచించారు. అర్హతల మేరకు వెంటనే పరిష్కరించే దిశగా చర్యలు తీసుకోవాలని అధికారులకు ఆదేశించారు. జిల్లాలోని వివిధ సమస్యలపై మొత్తం 169 దరఖాస్తులు స్వీకరించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి నాగరాజమ్మ, ఏఓ రాజ్‌కుమార్ మరియు జిల్లా అధికారులు పాల్గొన్నారు.

# ఉమ్మడి వరంగల్ జిల్లా రూపురేఖలు మార్చే అతిపెద్ద ప్రాజెక్ట్ యూజీడీ

వరంగల్ పశ్చిమ

ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి...వెల్లడి




హనుమకొండ జిల్లా ప్రతినిధి మార్చి09(లోకల్ గైడ్ న్యూస్):రూ.5257 కోట్ల అండర్ గ్రౌండ్ డ్రైనేజీకి పరిపాలన అనుమతి.రెండేళ్లలోనే భారీ అభివృద్ధి పనులు పూర్తి చేశాం అన్నారు, ఈ సందర్భంగా బాణసంచా పేల్చి సంబరాలు చేసిన కాంగ్రెస్ నేతలు..ఉమ్మడి వరంగల్ జిల్లా రూపురేఖలు మార్చే అతిపెద్ద ప్రాజెక్ట్ అండర్ గ్రౌండ్ డ్రైనేజీ అనివరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి అన్నారు. సోమవారం హనుమకొండలోని జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో నిర్వహించిన మీడియా సమావేశంలో వరంగల్ పశ్చిమ నియోజకవర్గ శాసన సభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి, వర్ధన్నపేట ఎమ్మెల్యే కే.ఆర్. నాగరాజు, వరంగల్ మేయర్ గుండు సుధారాణి,డిసిసి అధ్యక్షులు,కుడా చైర్మన్ ఇనగాల వెంకట్రామ్ రెడ్డి పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి మాట్లాడుతూ ఉమ్మడి వరంగల్ జిల్లా రూపురేఖలు పూర్తిగా మారబోతున్నాయని అన్నారు. ఇది ఒక్కరి కృషి కాదని, ప్రజల ఆశీస్సులు, ప్రజా ప్రతినిధుల సమిష్టి కృషి ఫలితమని తెలిపారు.గతంలో ఎంతోమంది నాయకులు రాజకీయ స్వలాభాల కోసం మాత్రమే పనిచేశారని, కానీ అభివృద్ధి విషయంలో మాత్రం ప్రజలను నిరాశపరిచారని విమర్శించారు.వరంగల్ నగరానికి అండర్ గ్రౌండ్ డ్రైనేజీ ఏర్పాటు చేస్తామని గత పాలకులు ఎన్నోసార్లు చెప్పినా ఆచరణలోకి తీసుకురాలేదని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తరువాత ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను అమలు చేస్తూ ముందుకు సాగుతోందని చెప్పారు.వరంగల్ త్రినగరికి అండర్ గ్రౌండ్ డ్రైనేజీ నిర్మాణం, మామునూరు విమానాశ్రయం ఏర్పాటు,నగర మాస్టర్ ప్లాన్ అమలు వంటి కీలక అభివృద్ధి కార్యక్రమాలకు ప్రభుత్వం కట్టుబడి ఉందని పేర్కొన్నారు. ఇచ్చిన మాట ప్రకారం రూ.5257.20 కోట్ల నిధులను కేటాయిస్తూ జీఓ నెంబర్ 322 ద్వారా పరిపాలన పరమైన అనుమతులు మంజూరు చేసినట్లు తెలిపారు.ఈ ప్రాజెక్టుకు సంబంధించిన డీపీఆర్ ఇప్పటికే సిద్ధమైందని, క్షేత్ర స్థాయిలో ప్రముఖ సంస్థ ద్వారా పూర్తి ప్రణాళికతో తయారు చేయించినట్లు వెల్లడించారు. ఉమ్మడి వరంగల్ జిల్లాలో ఇది అతిపెద్ద మౌలిక సదుపాయాల ప్రాజెక్ట్ అవుతుందని ఎమ్మెల్యే పేర్కొన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన కేవలం రెండేళ్లలోనే అనేక కీలక అభివృద్ధి పనులు చేపట్టినట్లు చెప్పారు. మామునూరు విమానాశ్రయ ఏర్పాటుకు వేగంగా భూసేకరణ చేపట్టి రూ.309 కోట్లకు పైగా నిధులు కేటాయించి కేంద్రానికి ప్రతిపాదనలు పంపినట్లు వివరించారు.అభివృద్ధి పనులు జరుగుతున్న సమయంలో ప్రతిపక్ష పార్టీలు అనవసర విమర్శలు చేస్తున్నాయని మండిపడ్డారు. "ఊర్లో పెళ్లికి కుక్కల అరుపులు అన్నట్లు"వారి వ్యాఖ్యలు ప్రజల్లో ప్రాధాన్యం పొందవని అన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం పనులు ప్రారంభిస్తే వాటిని చూసి ఇతర పార్టీలు పాలాభిషేకాలు చేసుకోవడం విచిత్రంగా ఉందని వ్యాఖ్యానించారు.కాజీపేటలో రైల్వే కోచ్ ఫ్యాక్టరీ ఏర్పాటుకు గతంలో కాంగ్రెస్ ప్రభుత్వం రూ.20 కోట్ల నిధులు మంజూరు చేసి భూములను సేకరించి ఫ్యాక్టరీ నిర్మాణానికి కేటాయించినట్లు గుర్తుచేశారు. రాష్ట్ర విభజన చట్టంలో ఉన్న అనేక హామీలను గత పదేళ్లుగా అధికారంలో ఉన్న ప్రభుత్వాలు ఎందుకు అమలు చేయలేకపోయాయో చెప్పాలని ప్రశ్నించారు.బీఆర్ఎస్ పార్టీ ఎప్పుడూ మొద్దు నిద్రలో ఉండి ఇతరులు చేసిన పనులను తామే చేసినట్టు చెప్పుకుంటుందని విమర్శించారు. గతంలో కేంద్ర ప్రభుత్వం తీసుకువచ్చిన అనేక చట్టాలకు ముందుండి మద్దతు ఇచ్చిన ఘనత కూడా అప్పటి పాలకులదేనని అన్నారు.అండర్ గ్రౌండ్ డ్రైనేజీ ప్రాజెక్టును ఇచ్చిన మాట ప్రకారం నిర్ణీత కాలపట్టికతో అమలు చేసి పనులు పూర్తి చేస్తామని స్పష్టం చేశారు. గతంలో ఉమ్మడి వరంగల్ జిల్లాను ఆరు జిల్లాలుగా విభజించడం వల్ల అభివృద్ధి కొంత వెనుకబడిందని వ్యాఖ్యానించారు.ఇప్పటికైనా ప్రతిపక్ష పార్టీల నాయకులు చర్చకు రావాలని ఎమ్మెల్యే సవాల్ విసిరారు. గత పదేళ్లలో వారు తెచ్చిన నిధులు ఎన్ని, కాంగ్రెస్ ప్రభుత్వం రెండేళ్లలో తెచ్చిన నిధులు ఎన్ని అన్నది ప్రజల ముందు చర్చించేందుకు సిద్ధమని తెలిపారు.తమ ప్రభుత్వ హయాంలో ఏ టెండర్ ప్రక్రియలోనూ అవకతవకలు జరగకుండా కఠిన చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు. కమిషన్ల కోసం పనులను ఆలస్యం చేసే పరిస్థితి తమ పాలనలో లేదని స్పష్టం చేశారు. ప్రజలు ఓటు వేసి గెలిపించినందుకు వారికి జవాబుదారీ తనంతో పనిచేస్తున్నామని తెలిపారు.గత ప్రభుత్వాలు జీఓలను పాంప్లెట్‌ల మాదిరిగా జారీ చేశాయని, కానీ తమ ప్రభుత్వం జారీ చేసిన ప్రతి జీఓ అమలు అయ్యేలా నిర్ణీత గడువులో పనులు పూర్తి చేయాలని అధికారులకు ఆదేశాలు ఇచ్చామని పేర్కొన్నారు.జిల్లా ప్రజల ఆశీస్సులతో కేవలం రెండేళ్లలోనే ఇంత అభివృద్ధి సాధ్యమైందని పేర్కొంటూ రాష్ట్ర ముఖ్యమంత్రికి, మంత్రులకు జిల్లా ప్రజల తరఫున కృతజ్ఞతలు తెలియజేశారు.అనంతరం కాంగ్రెస్ శ్రేణులు అందరూ హనుమకొండ జిల్లా కార్యాలయం ఎదుట పెద్ద ఎత్తున బాణాసంచా పేల్చి సంబరాలు జరుపుకున్నారు.

## కాంగ్రెస్ పార్టీ లోకీ ఎమ్మెల్యే రాందాస్ నాయక్ సమక్షంలో భారీ చేరికలు

-కాంగ్రెస్ పాలనలో -ప్రజలకు ఎంతో మేలు



ఖమ్మం జిల్లా, కారేపల్లి : లోకల్ గైడ్, మార్చి 9 : సింగరేణి మండలం కొత్తూరు తండా గ్రామానికి చెందిన 20 కుటుంబాలు ఎమ్మెల్యే మాలోత్ రాందాస్ నాయక్ సమక్షంలో స్వాతహాగా చేరడం జరిగింది. వీరు తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం చేపడుతున్న అనేక అభివృద్ధి సంక్షేమ పథకాలు, కార్యక్రమాలను చూసి ముగ్గుద్దులై కాంగ్రెస్ పార్టీలో చేరడం జరిగినది, వారందరికీ కాంగ్రెస్ పార్టీ కండువాలు కప్పి ఎమ్మెల్యే సదరంగా ఆహ్వానించడం జరిగింది. పార్టీలో అందరూ కష్టపడి ఉన్నత స్థాయికి ఎదగాలని నాయకులు, కార్యకర్తలు అన్న భేదాలు లేకుండా అందరూ కలిసిమెలిసిగా ఉండాలని కోరారు . పార్టీలో చేరిన వారిలో ధరావత్ బిచ్చు, మడంపల్లి గ్రామపంచాయతీ వార్డు సభ్యులు సుమన్ నాయక్, బానోతు లక్కు, ధరావత్ హీరలాల్, అజ్మీర బాబూలాల్, అమర్ సింగ్ , మోహన్ బుక్య , రవి , రాజు , రవి , వెంకటేష్, రమేష్ , బాబులాల్ తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్ర బడ్జెట్లో బీసీలకు 50 వేల కోట్లు కేటాయించాలి

జిల్లా సబ్ కలెక్టర్ కు వినతిపత్రం సమర్పించిన. బీసీ హక్కుల సాధన సమితి




మిర్యాలగూడ మార్చి 9 ( లోకల్ గైడ్ తెలంగాణ ) మార్చి 20వ తేదీన తెలంగాణ రాష్ట్ర అసెంబ్లీలో ప్రవేశపెట్టనున్న వార్షిక బడ్జెట్లో బీసీలకు 50 వేల కోట్లు కేటాయించాలని బీసీ హక్కుల సాధన సమితి తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ధూళిపాళ ధనుంజయ నాయుడు కోరారు.సోమవారం నాడు ఆయన నల్లగొండ జిల్లా మిర్యాలగూడ సబ్ కలెక్టర్ కార్యాలయం ముందు బీసీ హక్కుల సాధన సమితి ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించిన అనంతరం ఆయన మాట్లాడుతూ..... కామారెడ్డి బీసీ డిక్లరేషన్ లో ఇచ్చిన 21 హామీల్లో ఒక్కటి కూడా అమలు జరగలేదని, ప్రతి బడ్జెట్లో 20000 కోట్లు కేటాయించి ఐదు సంవత్సరాలలో బీసీల అభివృద్ధికి లక్ష కోట్లు ఖర్చు చేస్తామని బీసీ సబ్ ప్లాన్ ఏర్పాటు చేస్తామని అనేక వాగ్దానాలు ఇచ్చి ఉన్నారని ఇప్పటికే మూడు బడ్జెట్లు పూర్తయినా కనీసం 20 వేల కోట్లు కూడా కేటాయించలేదని అందువల్ల ఈ బడ్జెట్లో బీసీలకు 50 వేల కోట్లు కేటాయించి బీసీ ఏర్పాటు చేసి ఆదుకోవాలని ఇటీవల కాలంలో బీసీ కులస్తులపై దాడులు పెరిగిపోతున్నందున బీసీ రక్షణ చట్టం ఏర్పాటు చేయాలని ఆయన డిమాండ్ చేశారులితెలంగాణ రాష్ట్ర రైతు సంఘం జిల్లా గౌరవాధ్యక్షుడు బంటు వెంకటేశ్వర్లు మాట్లాడుతూలి కేంద్రంలో బీసీలకు ప్రత్యేక మంత్రిత్వ శాఖ ఏర్పాటు చేయాలని పలు సందర్భాల్లో కోరామని అయినప్పటికీ పాలకులు పెడ చెవిన పెడుతున్నారని, రాష్ట్రవ్యాప్తంగా పెండింగ్లో ఉన్న విద్యార్థుల ఫీజు రియంబర్స్ మెంట్ నిధులను ఈ బడ్జెట్లో కేటాయించి విద్యార్థుల భవిష్యత్తుకు బాటలు వేయాలని, విదేశాల్లో చదువుకునేందుకు వెళుతున్న బీసీ విద్యార్థిని విద్యార్థులకు ఓవర్సీస్ స్కాలర్షిప్ లను పెండింగ్ లో ఉంచకుండా వెంట వెంటనే విడుదల చేయాలని ఆయన డిమాండ్ చేశారు కార్యక్రమంలో బీసీ హక్కుల సాధన సమితి నాయకులు దాసరాజు జయరాజు సత్య ప్రకాష్ నాయుడు కొమ్రాజు వెంకట్ పలికే భరత్ గడ్డం సైదులు రెడ్డపాక సుధాకర్ పాల్గొన్నారు.

## క్వెస్ట్ కౌన్సిల్ రవీంద్ర భారతిలో వర్చస్ 2026 - సెలబ్రేషన్ ఆఫ్ మేధో ప్రకాశం విధాన నైపుణ్య వేడుకలను విజయవంతంగా నిర్వహించారు




కుత్బుల్లాపూర్ మార్చి 09 (లోకల్ గైడ్ ప్రతినిధి)పోటీ విద్యా పరీక్షలలో విద్యార్థులు, ఉపాధ్యాయులు మరియు పాఠశాలల అత్యుత్తమ విజయాలను గుర్తిస్తూ, క్వెస్ట్ కౌన్సిల్ రవీంద్ర భారతిలో వర్చస్ 2026 - సెలబ్రేషన్ ఆఫ్ మేధో ప్రకాశం మరియు విధాన నైపుణ్య వేడుకలను విజయవంతంగా నిర్వహించారు క్వెస్ట్ కౌన్సిల్ కాంపిటీటివ్ ఎగ్జామినేషన్లో అసాధారణ ప్రతిభను ప్రదర్శించిన యువసాధకులను సత్కరించడానికి ఈ ప్రతిష్ఠాత్మక వేడుక. ప్రముఖులు, విద్యావేత్తలు, పాఠశాల నాయకుల మరియు తల్లిదండ్రుల హాజరయ్యారువిద్యార్థులకు గణిత చాంపియన్, సైన్స్ చాంపియన్ ఇంగ్లీష్ చాంపియన్, పంటి బిరుదులను ప్రదానం చేశారు.. విద్యార్థుల భాగస్వామ్యాన్ని ప్రోత్సహించడం మరియు అద్భుతమైన ఫలితాలను సాధించినందుకు అనేక పాఠశాలలు క్వెస్ట్ కౌన్సిల్ ఉత్తను - ప్రదర్శన పాఠశాల అవార్డులుప్రధానంచేశారు.విద్యార్థులకుమార్గదర్శకత్వం అందించడంలో కీలకపాత్ర పోషించిన ఉపాధ్యాయులు విద్యా విజయం మరియు విద్యార్థుల అభివృద్ధికి కృషి చేసిన కృషిని గుర్తిస్తూ టీచర్ ఎక్సలెన్స్ అవార్డులను అందుకున్నారు.క్వెస్ట్ కౌన్సిల్ చైర్మన్ వట్నాలశ్రీనివాస్ సభను ఉద్దేశించి ప్రసంగిస్తూ విద్యార్థులతో మేధోపరమైన ఉత్సుకతను పెంపొందించడం మరియు పోటీ తత్వ-అభ్యాసాన్ని (ప్రోత్సహించడం యొక్క ప్రాముఖ్యతను ఆయన నొక్కి చెప్పారు.విద్యార్థులు జ్ఞానాన్ని సంపాదించుకోవాలని విశ్లేషణాత్మక నైపుణ్యాలను పెంపొందించుకోవాలని, మరియు అన్ని విద్యా విషయాలలో రాణించడానికి కృషి చేయాలని ప్రోత్సహించే సందేశంతో ఈ కార్యక్రమం ముగిసింది.యువ పండితుల విజయాలను



జరుపుకోవడానికి మరియు భవిష్యత్ నాయకులను రూపొందించడంలో విద్యా వైపుణ్యం యొక్క ప్రాముఖ్యతను బలిపేతం చేయడానికి వర్చస్- 2026 ఒక వేదికగా పని చేసింది.

# అనసూయ గారి సేవా పథం అందరికీ ఆదర్శం


......ఎమ్మెల్యే జారే ఆదినారాయణ

ఆశ్రమ భవన నిర్మాణానికి రూ.10 లక్షల గ్రాంట్ ప్రకటన

ఘనంగా నివాళులర్పించిన మాజీ ఎమ్మెల్యే తాటి



అశ్వారావుపేట, లోకల్ గైడ్ :సమాజ సేవలో అమ్మ సేవా సదన్ వ్యవస్థాపకురాలు కూరపాటి అనసూయ చేసిన కృషి మరువలేనిదని, ఆమె అకాల మరణం ఈ ప్రాంతానికి తీరని లోటని అశ్వారావుపేట ఎమ్మెల్యే జారే ఆదినారాయణ అన్నారు. సోమవారం అశ్వారావుపేటలో నిర్వహించిన అనసూయ దశదిన కర్మ కార్యక్రమంలో ఎమ్మెల్యే పాల్గొని, ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా జరిగిన సంతాప సభలో ఎమ్మెల్యే మాట్లాడుతూ పలు కీలక వ్యాఖ్యలు చేశారు. అన్నీ ఉండి అనాథలైన వారికి, కన్నబిడ్డల ఆదరణకు నోచుకోని వృద్ధులకు 'అమ్మ సేవా సదన్' ద్వారా అనసూయ ఆశ్రయం కల్పించి అక్కున చేర్చుకున్నారని కొనియాడారు. అల్లిగూడెంలో ఆశ్రమ భవన నిర్మాణానికి తన వంతు సహాయంగా స్థలాన్ని కేటాయించడంతో పాటు, తన గ్రాంట్ నుండి రూ.10 లక్షల రూపాయలను అందజేస్తామని ఈ సందర్భంగా ప్రకటించారు. రాజకీయాలకు అతీతంగా ప్రతి ఒక్కరూ ముందుకు వచ్చి ఆశ్రమ నిర్మాణానికి సహకరించాలని ఆయన కోరారు. ఎన్ని ఒడిదుడుకులు ఎదురైనా ధైర్యంగా ఆశ్రమాన్ని నడిపించిన అనసూయ మార్గంలో అందరూ నడవాలని సూచించారు. మాజీ ఎమ్మెల్యే తాటి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ.. అనసూయ సేవా దృక్పథం అద్భుతమైనదని అన్నారు. గతంలో కూడా తాను వ్యక్తిగతంగా ఆమె ఆశ్రమానికి ఆర్థిక సాయం అందిస్తూ వచ్చానని గుర్తు చేసుకున్నారు. కుటుంబ సభ్యులు ఈ ఆశ్రమ బాధ్యతలను కొనసాగించాలని, అందుకు తన పూర్తి సహకారం ఉంటుందని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ రామకృష్ణ, మున్సిపల్ వైస్ చైర్మన్ జూపల్లి రమేష్, మున్నూరు కాపు సంఘం మండల అధ్యక్షులు కురిశెట్టి నాగబాబు నాయుడు, తాడేపల్లి రవి, ఉపాధ్యాయులు సూర్యప్రకాశరావు, మాజీ జెడ్పిటిసి అంకత మల్లికార్జునరావు, ఆకుల శ్రీను, సంపూర్ణ, మాధురి మధు, దామెర బాబి, కొట్టే శ్రీనివాసరావు, సూరిబాబు, వాసవి క్లబ్ బాధ్యులు సీమకుర్తి సుబ్బారావు తదితరులు పాల్గొని అనసూయ గారికి నివాళులర్పించారు.



# కాకర్లను సన్మానించిన ఎస్ ఆర్ రెడ్డి దంపతులు



నారాయణపేట మార్చి 9(లోకల్ గైడ్ ):నారాయణపేట మున్సిపా లిటీలో బి ఆర్ ఎస్ నుంచి ఎన్నికైన 3వ వార్డు కౌన్సిలర్ కాకర్ల నారాయణమ్మ భీమ య్య ను మాజీ ఎమ్మెల్యే ఎస్ రాజేందర్ రెడ్డి,స్వాతిరెడ్డి దంపతులు శాలువాతో ఘనంగాసన్మానించారు.ప్రతిగా తనకు టికెట్ ఇచ్చి గెలు పుకోసం కృషి చేసిన మాజీ ఎమ్మెల్యే ఎస్ రాజేందర్ రెడ్డి స్వాతిరెడ్డి దంపతులను కాక ర్ల నారాయణమ్మ భీమయ్య శాలువాతోసన్మానించారు.ఈ సందర్భంగా ఎస్ ఆర్ రెడ్డి మాట్లాడుతూ కౌన్సిలర్ గా ప్రజలు మెచ్చే విధంగా పని చేసి ప్రజల ఆదరణ పొందా లని కౌన్సిలర్ కాకర్ల నారా యణమ్మ కు సూచించా రు.ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులుచెన్నారెడ్డి,ప్రతాప్ రెడ్డి,రాంరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# కలెక్టరేట్ ప్రజావాణికి 14 ఫిర్యాదులు



నారాయణపేట మార్చి 9:(లోకల్ గైడ్ ): ప్రజావాణి కార్యక్రమానికి ప్రాధాన్యతనిస్తూ ఫిర్యాదు లను సత్వరమే పరిష్కరిం చాలనీ జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ఫణింధర్ రెడ్డి,అధికారులకు సూచించారు. ప్రజావాణి సమావేశ మందిరంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి 14 ఫిర్యాదులు అందాయి. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చి న ఫిర్యాదుదారులు తమ సమస్యలను విన్నవిస్తూ అర్జీలు సమర్పించారు. కాగా,అర్జీలను పెండింగ్ లో పెట్టకుండా ఎప్పటికప్పుడు పరిశీలన జరుపుతూ సత్వరమే పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ రెవెన్యూ శ్రీను వివిధ శాఖల అధికారులు ఆర్ . డి.ఓ.రామచందర్ తదితరులు పాల్గొన్నారు.

## ఖమ్మం జిల్లా విద్యుత్ శాఖలో అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు..

.ఖమ్మం :లోకల్ గైడ్ :నేడు ఖమ్మం జిల్లా విద్యుత్ శాఖ ఆధ్వర్యంలో సంస్థలో పనిచేయుచున్న మహిళలకు క్రీడలు సాంస్కృతి కార్యక్రమాలు





ఘనంగా నిర్వహించారు..జిల్లావ్యాప్తంగా వివిధ విద్యుత్ కార్యాలయలలో పనిచేస్తున్న మహిళలు అందరూ ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు..ఈ సందర్భంగా జిల్లా విద్యుత్ శాఖ సూపరింటెండింగ్ ఇంజనీర్ శ్రీ ఇనుగుర్తి శ్రీనివాసాచారి మాట్లాడుతూ మహిళలు మహిళలు నేడు పురుషులతో పాటు సమానంగా అన్ని రంగాలలో సేవలు అందిస్తున్నారని, అటు ఇంటి బాధ్యతలు మరియు వృత్తిపరంగా ఉద్యోగ బాధ్యతలు అత్యంత సమర్థవంతంగా నిర్వహిస్తున్నారని తెలియజేశారు...ఈ కార్యక్రమంలో వివిధ విభాగాలలో గెలిచిన మహిళలకు బహుమతులను అందజేశారు..ఈ కార్యక్రమంలో మహిళలు స్రవంతి, రజనీకుమారి, ధాత్రి, మానస, మంజుల, లావణ్య, స్వాతి, పుష్ప రాణి, తాసిల్దార్, మాధవి, రమణి, అనేకమంది మహిళలు తోపాటు, డివిజనల్ ఇంజనీర్లు శ్రీ బద్రుపవార్, నాగేశ్వరావు గార్లు పాల్గొన్నారు

## ప్రగతి ప్రణాళిక కార్యక్రమం లో ప్రతి ఒక్కరూ పాల్గొని విజయవంతం చేయాలి

మంత్రి పొన్నం ప్రభాకర్




హుస్నాబాద్, మార్చి 9 లోకల్ గైడ్: హుస్నాబాద్ పట్టణంలో ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమం లో పట్టణ పౌరులు ప్రతి ఒక్కరు తమ వంతు బాధ్యతగా పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ కోరారు. సోమవారం హుస్నాబాద్ పట్టణంలో ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్ర మంలోభాగంగా పురపాలక సంఘ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన 5కే రన్ కార్యక్రమానికి మంత్రి ముఖ్య అతిథిగా హాజరైనారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక అనే కార్యక్రమాన్ని చేపట్టడం జరిగిందని, ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశం పట్టణాల్లో ఉన్న చెత్తా చెదారాన్ని తొలగించడం, ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి పనులు, సంక్షేమ పథకాలను ప్రజల దృష్టికి తీసుకెళ్లడమని చెప్పారు. ఈ 99 రోజుల కార్యచరణ ప్రణాళిక లో పట్టణంలో ఎలాంటి సమస్యలు ఉన్నా తమ దృష్టికి తీసుకురావాలని కోరారు. విద్యార్థిని విద్యార్థులు అందరూ అన్ని రంగాలలో ముందుండాలని సూచించారు. అనంతరం ప్రజా పాలన థీమ్ తో 5కే రన్ ను ప్రారంభించారు. సెల్ఫీ పాయింట్ ను ఏర్పాటు చేశారు. ఈ 5కే రన్ లో గెలుపొందిన వారికి బహుమతుల ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో చైర్పర్సన్ దండి లక్ష్మి, కమిషనర్ టీ మల్లికార్జున్, వైస్ చైర్పర్సన్ చిత్తారి పద్మ , కౌన్సిలర్స్, ప్రజా ప్రతినిధులు, రన్నర్స్ అసోసియేషన్ సభ్యులు, స్కూల్ విద్యార్థులు, అధికారులు, పట్టణ ప్రజలు పాల్గొన్నారు.

## మహిళలు, విద్యార్థుల్లో సైబర్ భద్రతపై చైతన్యం..
## సైబర్ మోసాలపై అప్రమత్తంగా ఉండాలి



రామగుండం పోలీస్ కమిషనరేట్: 09-(లోకల్ గైడ్)అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా సైబర్ నేరాలపై అవగాహన కార్యక్రమాలుసైబర్ సెక్యూరిటీ బ్యూరో డైరెక్టర్ శ్రీమతి షికా గోయల్ గారి ఆదేశాల మేరకు మరియు రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా ఆధ్వర్యంలో సైబర్ క్రైమ్ పోలీస్ స్టేషన్ డీఎస్పీ డి. వెంకట రంగారెడ్డి, ఇన్స్పెక్టర్ జె. కృష్ణమూర్తి, రామగుండం కమిషనరేట్ సైబర్ క్రైమ్స్ ఇన్స్పెక్టర్ నాగపూరి శ్రీనివాస్, సైబర్ క్రైమ్ సిబ్బంది కలిసి అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా గవర్నమెంట్ డిగ్రీ & పీజీ కాలేజీ మరియు సింగరేణి మెడికల్ కాలేజీలో మహిళలు, కళాశాల విద్యార్థులకు సైబర్ నేరాలపై అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు.అదేవిధంగా కమిషనరేట్ పరిధిలోని ప్రతి పోలీస్ స్టేషన్లోని సైబర్ వారియర్స్ కూడా అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు.ఈ సందర్భంగా ప్రజలకు పలు సూచనలు చేశారు. ఆన్లైన్ గేమ్స్, ట్రేడింగ్ ఇన్వెస్ట్మెంట్లు, లోన్ యాప్స్, డిజిటల్ అరెస్ట్, మల్టీ లెవెల్ మార్కెటింగ్, క్రిప్టో కరెన్సీ, ఫెడెక్స్ కొరియర్ మోసాలు, ఓటీపీ మోసాలు, ఓఎల్ఎక్స్ మోసాలను నమ్మి మోసపోకూడదని సూచించారు. అలాగే సులభంగా డబ్బులు వస్తాయని నమ్మి ఎటువంటి ఆన్లైన్ యాప్స్లో డబ్బులు పెట్టుబడి పెట్టకూడదని తెలిపారు.మ్యాట్రిమోనియల్ వెబ్సైట్లు లేదా ఇతర మార్గాల ద్వారా వచ్చే అపరిచిత వ్యక్తుల కాల్స్ లేదా సందేశాలను నమ్మి ప్రజలు మోసపోకూడదని, సైబర్ మోసాల పట్ల అప్రమత్తంగా ఉండాలని రామగుండం సైబర్ క్రైమ్ పోలీస్ స్టేషన్ ఇన్స్పెక్టర్ శ్రీ జె. కృష్ణమూర్తి తెలిపారు.

## గ్రామాల్లో బీఆర్ఎస్ పార్టీ కార్యకర్తల కుటుంబాలను పరామర్శించిన మాజీ మంత్రి ఎర్రబెల్లి



లోకల్ గెడ్ ప్రతినిధి పెద్దవశీగర: మహబూబాబాద్ జిల్లా పెద్దవంగర మండలం పలు గ్రామాల్లో బీఆర్ఎస్ పార్టీ కార్యకర్తల కుటుంబాలను పరామర్శించిన మాజీ మంత్రి ఎర్రబెల్లిపెద్దవంగర మండలలో పెద్దవంగర ఉప్పరగూడెం రాక్ తండ గ్రామాల్లో బీఆర్ఎస్ పార్టీ కుటుంబాల్లో పలువురు ఇటీవల మరణించిన విషయం తెలుసుకున్న రాష్ట్ర మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు ఆ కుటుంబాలను పరామర్శించి చిత్రపటాలకు పూల మాల వేసి ప్రగాఢ సానుభూతి తెలుపుతూ నివాళులర్పించారు.ఈ కార్యక్రమంలో కుదురు వెంకన్న గ్రామ సర్పంచ్ సుదగాని రామ్మూర్తి ఎక్స్ ఎంపిటిసి కునగంట్ల వెంకన్న మండల బిఆర్ఎస్ నాయకులు తండాల శోభన్ గ్రామ బి ఆర్ ఎస్ అధ్యక్షులు రైడర్ వెంకన్న ఎస్సీ సెల్ మండల నాయకులు యాకాంబరం వార్డు సభ్యులు ఏక బిక్షం చిర్ర ఏలమల్లు. యాకయ్య తదితరులు పాల్గొన్నారుజిల్లా, మండల, గ్రామ బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు కార్యకర్తలు యూత్ సోషల్ మీడియా నాయకులు ఉన్నారు.

# పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల పరిపుష్టికి చర్యలు

జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి

హస్పిటల్ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుతూ పారిశుద్ధ్యం పై ప్రజలకు పూర్తి అవగాహన కల్పించాలి

ప్రజాపాలన ప్రగతి ప్రణాళికలలో భాగంగా అన్ని ప్రభుత్వ ఆసుపత్రిలలో పారిశుద్ధ్యం పనులు నిర్వహించాలి

ఖమ్మం నగరం శ్రీనివాస నగర్ పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖి చేసిన జిల్లా కలెక్టర్



ఖమ్మం, మార్చి- 09:లోకల్ గైడ్ :పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల పరిపుష్టికి ప్రత్యేక చర్యలు చేపట్టాలని, ఆసుపత్రి లో పారిశుద్ధ్యం పనులు పక్కగా చేపట్టాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన 99 రోజుల ప్రజా పాలన - ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా సోమవారం ఖమ్మం నగరం శ్రీనివాస నగర్ లోని పట్టణ ప్రాథమిక ఆర్యోగ కేంద్రం ను జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి ఆకస్మికంగా తనిఖీ చేశారు. హాస్పిటల్ పరిసరాలలో పేరుకుపోయిన చెత్తను తొలగించే పనులను కలెక్టర్ పరిశీలించారు. ప్రాంగణంలో పిచ్చి మొక్కలు, చెత్త పేరుకుపోకుండా ప్రతి రోజూ పరిశుభ్రంగా ఉంచుకోవాలని, రోగులకు వైద్యం కు ఉపయోగించిన వ్యర్థాలు నిల్వ ఉండకుండా జాగ్రత్తలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. ఆసుపత్రిలో తిరుగుతూ ఓపి సేవలు, ఐపీ సేవలు, డ్రగ్ స్టోర్



రూంలో మందుల నిల్వలను పరిశీలించారు. ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందేలా నిరంతరం అందుబాటులో ఉండేలాగా వైద్యులు, సిబ్బంది బాధ్యతాయుతంగా పనిచేయాలని ఆదేశించారు. ఆసుపత్రిలో అందుతున్న వైద్య సేవల గురించి నేరుగా పేషెంట్లను అడిగి తెలుసుకున్నారు. ఏ ప్రాంతం నుండి వచ్చినది, వచ్చి ఎంత సమయం అయింది, సమస్య ఏమిటి అని అడిగి తెలుసుకున్నారు. రోజుకు ఎన్ని ఓ.పి. లను చూస్తున్నది, గర్భిణిలకు ప్రత్యేక సేవలు, సాధారణ కాన్పులకు ఏలాంటి చర్యలు తీసుకుంటున్నారని వైద్యులను అడిగి తెలుసుకున్నారు. ఐపి ఎంత మంది, ఏ ఏ వ్యాధులకు ఎక్కువగా వస్తున్నది అడిగారు. ఎంసిహెచ్, ఎన్సీడి, ఇడిడి రిజిస్టర్ లను పరిశీలించారు. వైద్య పరిక్షల సాంపిల్స్ కలెక్షన్స్ గురించి, ఎంత మందికి పరీక్షలు చేసింది అడిగి తెలుసు కున్నారు. పట్టణ ఆరోగ్య కేంద్ర పరిధిలో నమోదైన గర్భిణులను సకాలంలో వైద్య పరీక్షలు చేయించుకొనేలా చర్యలు తీసుకోవాలని వైద్య అధికారులను కలెక్టర్ ఆదేశించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ ఆరోగ్య కేంద్రం ఆవరణంలో పేషంట్ల గదులు శుభ్రంగా ఉండేలా చూడాలని, పరిసరాల పరిశుభ్రత పాటించాలని కలెక్టర్ తెలిపారు. ప్రభుత్వ దవాఖానకు వచ్చే ప్రజలకు వ్యక్తిగత, పరిసరాల పరిశుభ్రత పై అవగాహన కల్పించాలన్నారు. అత్యవసర మందులు సరిపోను స్టాక్ ఉండాలని, అవసరమైన మందులకు వెంట వెంటనే ఇండెంట్ పెట్టాలని అన్నారు. మందుల లభ్యత, ఎక్కువగా అవసరమయ్యే మందులు నిల్వ ఉండేలా చూడాలన్నారు. రోగులు మందులు బయట కొనుక్కునే పరిస్థితి రావద్దన్నారు. ఏఎన్ఎం, ఆశాలు పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో కొరత లేకుండా చూడాలన్నారు. కావాల్సిన ఏఎన్ఎం, ఆశాల గురించి, వైద్య సేవలు అందుబాటులో లేని ప్రాంతాలను గుర్తించి, అక్కడ క్రొత్త ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల ఏర్పాటుకు ప్రతిపాదనలు సిద్ధం చేయాలన్నారు. పట్టణ ఆరోగ్య కేంద్రాల్లో సిబ్బంది, మందులు, వనరుల కల్పన కు చర్యలు తీసుకోవాలని, పట్టణ ఆరోగ్య కేంద్రాలు సమర్థవంతంగా పనిచేస్తే, ప్రజలకు దగ్గర్లో వైద్య సేవలు అందడంతో పాటు, జిల్లా కేంద్ర ఆసుపత్రికి రోగుల తాకిడి తగ్గుతుందని అన్నారు. కలెక్టర్ తనిఖీ సందర్భంగా డి.ఎం.హెచ్.వో. డా. రామారావు, డిప్యూటీ డి.ఎం.హెచ్.వో. డా. వేణు మాధవ్, వైద్యాధికారులు డా. సమీరా, డా. సురేష్, సిబ్బంది తదితరులు ఉన్నారు.

## ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమం పటిష్టంగా అమలు కావాలి

హనుమకొండ జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్ పాయ్



హనుమకొండ జిల్లా ప్రతినిధి మార్చి09(లోకల్ గైడ్ న్యూస్):హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో ప్రజల నుండి అర్జీలను స్వీకరించిన కలెక్టర్,ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమం పై అధికారులకు దిశా నిర్దేశం చేసిన కలెక్టర్,ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణ కార్యక్రమాన్ని పటిష్టంగా క్షేత్రస్థాయిలో అమలు కావాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్ పాయ్ అన్నారు.సోమవారం హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లోని కాన్ఫరెన్స్ హాలులో వివిధ శాఖల జిల్లా అధికారులు, తహసిల్దారులతో కలిసి ప్రజా సమస్యల పరిష్కారం కోసం ప్రజావాణి కార్యక్రమాన్ని జిల్లా కలెక్టర్ నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్ పాయ్, అదనపు కలెక్టర్ ఎన్. రవి వివిధ సమస్యలను పరిష్కరించాలని కోరుతూ ప్రజలు అందించిన అర్జీలను స్వీకరించారు. ప్రజలు అందించిన అర్జీలను సంబంధిత శాఖల అధికారులు, తహసిల్దారులను పరిష్కారానికి చర్యలు చేపట్టాలని కలెక్టర్ ఆదేశాలు జారీ చేశారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్ పాయ్ మాట్లాడుతూ ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణ కార్యక్రమాల వివరాలను ప్రతిరోజు మధ్యాహ్నం రెండు గంటల్లోగా జడ్పీ సీఈఓ కు అందజేయాలని అధికారులను ఆదేశించారు. అదేవిధంగా మరుసటి రోజు ప్రజా పాలన ప్రణాళిక కార్యాచరణ కార్యక్రమంలో పాల్గొనే ప్రజా ప్రతినిధులు, అధికారుల వివరాలను ముందస్తుగా అందజేయాలన్నారు. ప్రతి ప్రభుత్వ ఉద్యోగి విధులకు వచ్చేటప్పుడు, వెళ్లేటప్పుడు యాప్ లో అటెండెన్స్ తప్పనిసరిగా వేసుకోవాలన్నారు. ప్రభుత్వ ఉద్యోగులు క్యాజువల్ లీవ్ కోసం ఆన్లైన్లో ముందస్తుగా నమోదు చేసుకోవాలని, ఆ పై అధికారుల అనుమతితో సెలవు పై వెళ్లాలన్నారు. ప్రజావాణి కార్యక్రమంలో వచ్చిన ప్రతి అర్జీ పై చర్యలు చేపట్టాలని కలెక్టర్ పేర్కొన్నారు. ప్రజావాణి కార్యక్రమంలో వివిధ సమస్యలపై ప్రజలు 200 అర్జీలను కలెక్టర్, అదనపు కలెక్టర్ లకు అందజేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి సత్యపాల్ రెడ్డి, హనుమకొండ ఆర్డిఓ రాథోడ్ రమేష్, డిఆర్డిఓ మేన శ్రీను, జడ్పీ సీఈవో శేషాద్రి, పలు శాఖల జిల్లా అధికారులు తహసిల్దార్లు పాల్గొన్నారు.




## పార్టీ ఫిరాయించిన ప్రజాప్రతినిధికి ప్రజాక్షేత్రంలో పరాభవం తప్పదు

మహిళా దినోత్సవ ఫ్లెక్సీల తొలగింపుపై బీఆర్ఎస్ సీనియర్ నేత బొబ్బ నవతారెడ్డి ధ్వజం.

ప్రజా సమస్యల కంటే.. విపక్షాలపై కక్షసాధింపుపైనే ప్రజాప్రతినిధికి మక్కువ ఎక్కువ.

మహిళా అధికారుల సమక్షంలోనే మహిళా నాయకురాళ్ల అరెస్టులు సిగ్గుచేటు!






లోకల్ గైడ్ శేరిలింగంపల్లి:బీఆర్ఎస్ గుర్తుపై గెలిచి, నైతికంగా దిగజారి పార్టీ ఫిరాయించిన ప్రజాప్రతినిధి అరాచకాలు శృతి మించుతున్నాయని దీ=నా శేరిలింగంపల్లి నాయకులతో కలిసి బొబ్బ నవత రెడ్డ్ తీవ్రంగా మండిపడ్డారు. ప్రజాప్రతినిధి కక్షసాధింపు చర్యలకు జీహెచ్ఎంసీ, పోలీస్ అధికారులు వంతపాడటం ప్రజాస్వామ్యానికే గొడ్డలిపెట్టు అని వారు ఆవేదన వ్యక్తం చేశారు. సోమవారం జరిగిన పరిణామాలపై వారు పత్రిక ప్రకటన విడుదల చేశారు.అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా బీఆర్ఎస్ శ్రేణులు ఏర్పాటు చేసిన శుభాకాంక్షల ఫ్లెక్సీలను రాజకీయ కక్షతో తొలగించడం దారుణం అన్నారు. కనీసం మహిళా దినోత్సవం ముగిసేవరకైనా ఉంచాలని ప్రాధేయపడినా వినకుండా, అధికార పార్టీ కనుసన్నల్లో అధికారులు అత్యుత్సాహం ప్రదర్శించారు. నియోజకవర్గంలో పేరుకుపోయిన ప్రజా సమస్యల పరిష్కారంపై లేని శ్రద్ధ, ఫ్లెక్సీలు పీకించడం మీద ఉండటం అధికారుల అహంకారానికి నిదర్శనం. ప్రజావాణి రోజునే ప్రజాస్వామ్య ఖూనీ సోమవారం ప్రజావాణి కార్యక్రమంలో ప్రజలు తమ గోడు చెప్పుకోవడానికి వస్తే, అధికారులు వారికి అందుబాటులో ఉండాల్సింది పోయి.. అధికార పార్టీ కి భజన చేస్తూ గంటల తరబడి సమీక్షల పేరుతో కాలక్షేపం చేశారు. ఈ అన్యాయంపై వినతిపత్రం ఇచ్చేందుకు వెళ్లిన మమ్మల్ని కనీసం లోపలికి రానివ్వకుండా పోలీసులను ఉసిగొల్పి దౌర్జన్యంగా అరెస్టు చేయించడం సిగ్గుచేటు.

### మహిళా అధికారుల మౌనం - ఆత్మవంచన

జీహెచ్ఎంసీ డిప్యూటీ కమిషనర్ శశిరేఖ గారు, సైబరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ జి. సృజన గారు ఇద్దరూ బాధ్యతాయుతమైన మహిళా అధికారులే. తమ కళ్లముందే తోటి మహిళా నాయకురాళ్లపై పోలీసులు తోపులాటలకు దిగుతుంటే నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరించడం వారి నైతికతకే వదిలేస్తున్నాం. అధికార పార్టీకి కొమ్ముకాస్తూ ప్రతిపక్షాల గొంతు నొక్కడం అధికారులకు శ్రేయస్కరం కాదు. అదే విధంగా ప్రజల నమ్మకాన్ని వమ్ము చేసిన ఎమ్మెల్యే గాంధీకి, ఆయన అడుగులకు మడుగులొత్తుతున్న అధికారులకు రాబోయే రోజుల్లో ప్రజలే తగిన గుణపాఠం చెబుతారు. అక్రమ అరెస్టులతో మా పోరాటాన్ని ఆపలేరని బొబ్బ నవతారెడ్డి స్పష్టం చేశారు.ఈ ధర్నా కార్యక్రమశీ లో బొబ్బ నవత రెడ్డి తో పాటు కలిడింది రోజా, రాయల కార్తీక్,పొట్ట నరేందర్ యాదవ్,పర్నంది శ్రీకాంత్,పర్నంది శ్రీకాంత్,సంగా రెడ్డి,సంతోష్ రెడ్డి,శరీనా మొదలగు వారు పోలీస్ లు అరెస్ట్ చేయడం జరిగినది.ఈ కార్యక్రమంలో గౌస్,ప్రకాశ్,ప్రమోద్ ,మల్లరెడ్డి,అల్లావుద్దీన్,రాజు దీ=నాం, మజీద్,చందర్ రావు,అనంత రెడ్డి,గణేష్ రెడ్డి,జనార్దన్ గౌడ్, నగేష్ రెడ్డి,చందు,రాజశేఖర్, జె న్వంత్, గౌత వ్మ్, జీత య్య, శ భ నా, న నీ త, వెుు ద ల గు మహిళలు,కార్యకర్తలు 200 మంది పాల్గొన్నారు.

# రిపోర్టర్ పై దాడి చేసిన ప్రజా ప్రతినిధులపై చర్యలు తీసుకోవాలి....



మంచిర్యాల జిల్లా ప్రతినిధి (లోకల్ గైడ్)కన్నెపల్లి మండల కేంద్రానికి చెందిన రిపోర్టర్ పై దాడి చేసిన ప్రజాప్రతినిధులపై కఠిన చర్యలు కేసులు నమోదు చేసి చర్యలు తీసుకోవాలని కన్నెపల్లి ప్రెస్ క్లబ్ సభ్యులు డిమాండ్ చేశారు.మంచిర్యాల జిల్లా కన్నెపెల్లి మండల కేంద్రానికి చెందిన రిపోర్టర్ గోడ నిర్మాణంలో నాన్యత లోపం ఉందని వార్త రాసినందుకు స్థానిక సర్పంచ్,ఉపసర్పంచ్,మరో వార్డు సభ్యులు మార్కెట్ కమిటీ డైరెక్టర్ మరో 4గురు కలిసి చంపేస్తామంటు భూతులు తిడుతు భౌతికంగా దాడి చేశారని,వారిపై చర్యలు తీసుకోవాలని స్థానిక తహసీల్దార్,ఎంపిడిఓ లకు స్థానిక ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో వినతిపత్రం అందజేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతు స్పందించి వివరణ ఇవ్వాలి తప్ప ఇలాంటి భౌతిక దాడులకు పాల్పడం ఎంతవరకు సమంజసమని వారు ప్రశ్నించారు.భవిష్యత్తులో ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా అధికారులు సంబంధిత వ్యక్తులపై కేసులు నమోదు చేసి రిపోర్టర్ కు న్యాయం చేయాలని వారు కోరారు.

# ప్రజల ఫిర్యాదులకు స్పందన లేని ప్రజావాణి

-శేరిలింగంపల్లి జోనల్ కమిషనర్ కార్యాలయంపై ఆరోపణలు




శేరిలింగంపల్లి, (లోకల్ గైడ్ ప్రతినిధి కృష్ణ): ప్రజల సమస్యలను వెంటనే పరిష్కరించేందుకు నిర్వహించే ప్రజావాణి కార్యక్రమం శేరిలింగంపల్లి జోనల్ కమిషనర్ కార్యాలయంలో నిర్లక్ష్యంగా మారిందని ఫిర్యాదుదారులు ఆరోపిస్తున్నారు. ప్రజావాణి ద్వారా అనేకసార్లు దరఖాస్తులు చేసుకున్నప్పటికీ తమ సమస్యలకు పరిష్కారం లభించడం లేదని వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. పింఛన్లు, మరణ ధృవపత్రాలు, జనన ధృవపత్రాలే కాకా అక్రమ నిర్మాణాలపై పిర్యాదు చేస్తే అస్సలు పట్టించు కోవడం లేదు జోనల్ కమిషనర్, అధికారులు, ముఖ్యమైన సేవలకు సంబంధించిన దరఖాస్తులు నెలల తరబడి పెండింగ్‌లోనే ఉన్నాయని ఫిర్యాదుదారులు తెలిపారు. సమస్యల పరిష్కారం కోసం కార్యాలయానికి వెళ్లినా స్పష్టమైన సమాధానం ఇవ్వకుండా అధికారులు, సిబ్బంది నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని ఆరోపించారు. అంతేకాకుండా కొంతమంది సిబ్బంది ఫిర్యాదుదారులతో అసభ్యంగా మాట్లాడుతున్నారని, సమస్యల పరిష్కారానికి సరైన మార్గదర్శనం ఇవ్వడం లేదని వారు పేర్కొన్నారు. ప్రజల సమస్యలు త్వరగా పరిష్కరించేందుకు ఏర్పాటు చేసిన ప్రజావాణి కార్యక్రమం ఉద్దేశ్యానికి విరుద్ధంగా మారిందని స్థానికులు అంటున్నారు. ఈ నేపథ్యంలో ఉన్నతాధికారులు స్పందించి పెండింగ్‌లో ఉన్న దరఖాస్తులను వెంటనే పరిష్కరించి ప్రజలకు న్యాయం చేయాలని ఫిర్యాదుదారులు కోరుతున్నారు.

# పదో తరగతి విద్యార్థులకు పరీక్షలపై అవగాహన కార్యక్రమం

టీ సాట్ ద్వారా వివరించిన విద్యార్థులకు రాష్ట్ర విద్యాశాఖ ముఖ్య కార్యదర్శి డాక్టర్ యోగితా రాణా ఐఏఎస్



(లోకల్ గైడ్ : రాష్ట్రవ్యాప్తంగా పదవ తరగతి విద్యార్థులకు పరీక్షలపై అవగాహన కార్యక్రమాన్ని సోమవారం నిర్వహించారు. దానిలో భాగంగా ఫరూక్ నగర్ మండలం బూర్గుల జడ్పీహెచ్ఎస్ విద్యార్థులకు రాష్ట్ర విద్యాశాఖ ముఖ్య కార్యదర్శి డాక్టర్ యోగితా రాణా ఐఏఎస్ ఆధ్వర్యంలో 10వ తరగతి



విద్యార్థులకు పదో తరగతి పరీక్షలకు సంబంధించినటువంటి మార్గదర్శకాలు వివరించడం జరిగింది. పదవ తరగతి పరీక్షల సమయంలో ఏవిధంగా చదవాలి అనే అంశంపై ఈ కార్యక్రమానికి నిర్వహించడం జరిగింది. దీనినిడాక్టర్ యోగితా రాణా టీ సాట్ లైవ్ లో బూర్గుల ఉన్నత పాఠశాల విద్యార్థులకు సూచించడం జరిగింది .ఈ కార్యక్రమంలో స్కూల్లో ఉన్నటువంటి పదో తరగతి విద్యార్థులు పాల్గొనడం జరిగింది. ఉపాధ్యాయులు మరియు ప్రధాన ఉపాధ్యాయుల యొక్క పర్యవేక్షణలో ఈ కార్యక్రమాన్ని స్కూల్లో టీ సాట్ లైవ్ ద్వారా చూపించడం జరిగింది. చాలా మంచిగా విద్యార్థులకు మార్గదర్శనం అని డాక్టర్ యోగితా రాణా మరియు స్కూల్ ఎడ్యుకేషన్ డైరెక్టర్ డాక్టర్ నవీన్ నికోలస్ విద్యార్థులకు మంచి సూచనలు ఇవ్వడం జరిగింది.

# మంచిర్యాల ఐటిఐ షార్ట్ టర్మ్ కోర్సులు ప్రారంభం...



మంచిర్యాల జిల్లా ప్రతినిధి (లోకల్ గైడ్)మంచిర్యాల పట్టణంలోని ఐటిఐ కళాశాలలో ఏర్పాటు చేసిన షార్ట్ టర్మ్ కోర్స్ లను మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్,మంచిర్యాల ఎమ్మెల్యే కొక్కిరాల ప్రేమ్ సాగర్ రావు లు సోమవారం ప్రారంభించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే విద్యార్థులతో మాట్లాడుతు విద్యా పరంగా ఎటువంటి ఇబ్బందులు ఉన్నా అందరికీ తాను ఉన్నానని భరోసా ఇచ్చారు.విద్యార్థులు వృత్తివిద్య కోర్సుల ద్వారా భవిష్యత్తులో ఉన్నత శిఖరాలకు ఎదగాలని,ప్రభుత్వం అందిస్తున్న వృత్తివిద్య కోర్సులను సద్వినియోగం చేసుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ ధర్ని మధుకర్,డిప్యూటీ మేయర్ సల్ల రమ్య,51వ డివిజన్ కార్పొరేటర్ నీలం స్వప్న,నాయకులు మహేష్,కార్పొరేటర్లు ఉపాధ్యాయులు,విద్యార్థులు,కాంగ్రెస్ నాయకులు,కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు..

# అత్యాధునికంగా వంద పడకల ఆసుపత్రిని తీర్చిదిద్దుతాం..

షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్

నూతన ప్రభుత్వ ఆసుపత్రిలో సదుపాయాల కల్పనకు రూ.5.31 కోట్లు

ఆసుపత్రిలో అభివృద్ధి పనులకు శంకుస్థాపన..



షాద్ నగర్(లోకల్ గైడ్) వంద పడకల ఆసుపత్రిని అత్యధిక సదుపాయాలతో, పూర్తిస్థాయి వసతులతో నిర్మాణం చేపట్టబోతున్నామని షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ ప్రకటించారు. లింగారెడ్డిగూడెం శివారులోని అలీసాబ్ గూడ వద్ద నిర్మిస్తున్న నూతన ప్రభుత్వ ఆసుపత్రిలో సదుపాయాల కల్పన కోసం అదనంగా రూ.5.31 కోట్లు ప్రభుత్వం ఇటీవలే మంజూరు చేసినట్లు ఆయన వెల్లడించారు. దీనికి సంబంధించిన అభివృద్ధి కార్యక్రమాలకు సోమవారం ఎమ్మెల్యే శంకర్ స్థానిక సర్పంచ్ ఎషె రాజు, ఉప



సర్పంచ్ అశోక్ ఆధ్వర్యంలో తన చేతులో మీదుగా శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా వీర్లపల్లి శంకర్ మాట్లాడుతూ మంజూరైన నిధుల ద్వారా ఆసుపత్రిలో ప్రహరీ నిర్మాణం, సీసీ రోడ్ల ఏర్పాటు, మెడికల్ ల్యాండ్రీ, మోడ్రన్ కిచెన్ షెడ్, పార్కింగ్ షెడ్, మార్చురీ భవనం, బయో వేస్టేజ్ నిర్వహణ లను చేపడుతామని వివరించారు. నియోజకవర్గంలోని ప్రతి ఒక్కరికి అత్యాధునిక వైద్యం ఇక్కడ అందుబాటులో ఉంటుందని ఈ సందర్భంగా ఆయన స్పష్టం చేశారు. త్వరలోనే నిర్మాణం పనులు పూర్తి చేసి ఆసుపత్రిని అందుబాటులోకి తీసుకొస్తామన్నారు. ప్రభుత్వ ఆసుపత్రి కార్యనిర్వహణ అధికారి డాక్టర్ విష్ణువర్ధన్, మండల పార్టీ అధ్యక్షుడు చల్లా శ్రీకాంత్ రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు బాలరాజు గౌడ్, మాజీ ఎంపీపీ చల్లా వెంకటేశ్వర రెడ్డి, లింగారెడ్డి గూడా గ్రామ సర్పంచ్ ఎంసి ప్రవీణ్ కుమార్, ఉప సర్పంచ్ ఎర్రోళ్ల అశోక్, గ్రామస్తులు కందూరి అంజయ్య గౌడ్, రంగంపల్లి రమేష్ గౌడ్, వార్డు సభ్యుడు మల్లేష్ యాదవ్, వీరేష్ గౌడ్, నరేందర్ రెడ్డి, మంగలి రమేష్, అరుణ్ కుమార్, మహమ్మద్, గంటల శంకరయ్య, పక్కనే నరేష్, గోద జంగయ్య, ఖదీర్, విగ్నేష్, బాలరాజు గౌడ్ తదితరులు కార్యక్రమంలో పాల్గొన్నారు..

# చందానగర్ పోలీస్ స్టేషన్ లో ఘనంగా మహిళా దినోత్సవ...



లోకల్ గైడ్ శేరిలింగంపల్లి:చందానగర్ పోలీస్ స్టేషన్ లో మహిళా దినోత్సవ వేడుకలు సోమవారం ఘనంగా జరిగాయి. ఎస్ హెచ్ ఓ విజయ్ శంకర ఆధ్వర్యంలో మహిళా సిబ్బందిని ఘనంగా సన్మానించి కానుకలు అందజేశారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి మహిళా ఉద్యోగినులను అభినందించి, శుభాకాంక్షలు తెలిపారు. సన్మానం పొందిన వారిలో ఎస్ఐ సంధ్య గొట్టిపర్తి, మహిళా సిబ్బంది జ్యోతమ్మ, సరస్వతి, నరసమ్మ, స్వప్న, నవనీత, పుష్పలీల, పెంటమ్మ, అరుణ, చైతన్య, జయమ్మ, తులసి, యాదమ్మ ఉన్నారు. కార్యక్రమంలో ఎస్సైలు ఆంజనేయులు, ఖ్వాజా మొయినుద్దీన్ ఇతర సిబ్బంది పాల్గొన్నారు.



# ఎన్నికల్లో ఇచ్చిన హామీలను నెరవేరుస్తున్న కౌన్సిలర్.



బెల్లంపల్లి (లోకల్ గైడ్)బెల్లంపల్లి పట్టణ మున్సిపాలిటీ 3వ వార్డు అంబేద్కర్ నగర్ లో మృతి చెందిన నిరుపేద కుటుంబానికి కౌన్సిలర్ బెడ్డెల సౌజన్య,నాయకులు విజయ్ లు సోమవారం 5వేల రూపాయల ఆర్థిక సహాయం అందజేసారు.3వ వార్డు అంబేద్కర్ నగర్‌కు చెందిన ఎటకారి పద్మ సోమవారం తెల్లవారుజామున మరణించింది.విషయం తెలుసుకున్న వార్డు కౌన్సిలర్ అక్కడికి చేరుకుని మృతదేహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు.ఎన్నికల మేనిఫెస్టోలో నిరుపేద ప్రజలకు మాట ఇచ్చిన ప్రకారం దహన సంస్కారాలకు తక్షణ సహాయంగా ఆర్థిక సహాయం అందజేసినట్లు తెలిపారు.వార్డులో నిరుపేదలకు ఎలాంటి కష్టం వచ్చినా తాను అందుబాటులో ఉంటానని తెలిపారు.గత 20సంవత్సరాలలో ఏ నాయకుడు చేయని విధంగా నిరుపేద కుటుంబాలకు సహాయం చేస్తు అండగా నిలబడుతున్న కౌన్సిలర్ ను స్థానిక ప్రజలు అభినందిస్తున్నారు.బెల్లంపల్లి మున్సిపల్ ఎన్నికలలొ ప్రకటించిన మేనిఫెస్టోలో భాగంగా ఎన్నికల హామీ నెరవేర్చడం అభినందనీయమని స్థానికులు సంతోషం వ్యక్తం చేశారు.

# నర్సాపూర్ మున్సిపల్ చైర్మన్ మాసనూరి లక్ష్మి రాజు యాదవ్‌కు ఘన సన్మానం



శేరిలింగంపల్లి, (లోకల్ గైడ్ ప్రతినిధి కృష్ణ): నర్సాపూర్ మున్సిపాలిటీ చైర్మన్‌గా నూతనంగా ఎన్నికైన మాసనూరి లక్ష్మి రాజు యాదవ్‌ను యాదవ సంఘం తరఫున ఘనంగా సన్మానించారు. ఈ సన్మాన సభను తెలంగాణ రాష్ట్ర బీసీ ఐక్యవేదిక అధ్యక్షులు బేరి రామచందర్ యాదవ్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా బేరి రామచందర్ యాదవ్ మాట్లాడుతూ..బీసీ వర్గాలకు చెందిన నాయకులు ప్రజల విశ్వాసంతో ఉన్నత పదవులు చేపట్టడం గర్వకారణమని తెలిపారు. నర్సాపూర్ అభివృద్ధికి మాసనూరి లక్ష్మి రాజు యాదవ్ కృషి చేయాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో పెరుగు రమేష్ యాదవ్, పి.గణేష్ యాదవ్, లకడారం మల్లేష్ యాదవ్, ఒగ్గు కృష్ణ యాదవ్, శంకర్ ముదిరాజ్, తదితరులు పాల్గొన్నారు.

# మహిళా దినోత్సవం సందర్భంగా మహిళలకు సన్మానం....



మంచిర్యాల జిల్లా ప్రతినిధి (లోకల్ గైడ్)అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా మంచిర్యాల జిల్లా బెల్లంపల్లి పట్టణానికి చెందిన మోడీ క్యాంటిన్ న్యాయవాది సంగీత ఆధ్వర్యంలో బెల్లంపల్లి పట్టణంలో ఉద్యోగం,వ్యాపారం చేస్తున్న పలువురు మహిళలను పూలమాలలు,శాలువాలతో సోమవారం ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా ఎఎన్ఎం లు సంగీత, రూబీయా ,బ్యూటీషియన్ నాగలక్ష్మి,వ్యాపారవేత్త సిహెచ్ లక్ష్మి,న్యాయవాదులు టి ఉమ,మమత,శృతి లను ఘనంగా సత్కరించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతు నేటి మహిళల సేవలు మరువలేనివి కొనియాడారు.తమ కుటుంబాలను పోషించుకుంటు సమాజంలో గౌరవప్రదమైన వృత్తులలో కొనసాగుతు సమాజానికి తమ వంతు సహాయ సహకారాలు అందిస్తున్న వారి సేవలు అనిర్వచనం అని అన్నారు.నేటి ఆధునిక సమాజంలో మహిళల సేవలు ఎంతో ప్రాధాన్యత సంతరించుకున్నాయని వారిని అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా సన్మానించుకోవడం మనల్ని మనం గౌరవించుకోవడమేనని ఆమె పేర్కొన్నారు.

# న్యాయవాదికి ఘన సన్మానం.



బెల్లంపల్లి (లోకల్ గైడ్)శంకరం ఫౌండేషన్ భారతీయ సాహిత్య అనువాద ఫౌండేషన్ సంయుక్త ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళ దినోత్సవం సందర్భంగా హైకోర్టు న్యాయవాది పేరం అలేఖ్యను శాలువ,పూలమాలలతో ఘనంగా సత్కరించి జ్ఞాపక అందజేసి సుందరయ్య భవన్ లో ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో హైకోర్టు న్యాయవాది,బిసి స్టేట్ మహిళా కన్వీనర్ న్యాయ రంగం నుండి ఆంధ్రప్రదేశ్ హైకోర్టు జస్టిస్ టి రజని,తెలంగాణ హైకోర్టు జస్టిస్ బి చంద్రకుమార్,కళారత్న డాక్టర్ బిక్కి కృష్ణ చైర్మన్ భారతీయ సాహిత్య అనువాద ఫౌండేషన్,శంకరం ఫౌండేషన్ అధ్యక్షురాలు ఎలవర్తి ధనలక్ష్మిలు,కవులు,రచయితలు,న్యాయమూర్తులు,న్యాయవాదులు,జర్నలిస్టులు,మహిళ కవులు,పోలీసులు,ప్రభుత్వ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# గురుకుల, ఆదర్శ పాఠశాల వసతి గృహాల్లో కలెక్టర్ ఆకస్మిక తనిఖీ మెనూ పాటించకపోవడంపై ఆగ్రహం



సిద్ధిపేట జిల్లా బ్యూరో (లోకల్ గైడ్ తెలంగాణ)మార్చి 9:కొహెడ మండలంలోని తెలంగాణ సాంఘిక సంక్షేమ బాలుర గురుకుల పాఠశాల మరియు జూనియర్ కళాశాలలో రాత్రి భోజన ఏర్పాట్లను జిల్లా కలెక్టర్ కె. హైమావతి సోమవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. అన్నం, మిక్స్ కూర, సాంబారును పరిశీలించిన ఆమె, మెనులో భాగంగా చట్నీ తయారు చేయకపోవడంపై అసహనం వ్యక్తం చేశారు. ప్రభుత్వం నిర్దేశించిన కామన్ డైట్ మెనూను తప్పనిసరిగా పాటించాలని, వండిన ఆహారం ప్రతి విద్యార్థికి కడుపునిండా అందేలా చూడాలని సిబ్బందిని ఆదేశించారు. స్టోర్‌లో ఉన్న సరుకులను పరిశీలించి నాణ్యమైన ఆహార పదార్థాలనే వినియోగించాలని సూచించారు. టమాటా, బీరకాయ, ఆకుకూరల వంటి అందుబాటులో ఉన్న కూరగాయలతో చట్నీ తయారు చేసి పెట్టాలని తెలిపారు.విద్యార్థులతో ఆప్యాయంగా మాట్లాడిన కలెక్టర్, ఆహారం ఎలా ఉందని అడగగా విద్యార్థులు బాగుందని తెలిపారు.అనంతరం నాగసముద్రాల గ్రామంలోని తెలంగాణ ఆదర్శ పాఠశాల బాలికల వసతి గృహాన్ని కూడా కలెక్టర్ ఆకస్మికంగా సందర్శించారు. అక్కడ అన్నం, క్యాబేజీ కూర, సాంబారు, పెరుగు పరిశీలించారు. స్టాక్ రిజిస్టర్‌లో నమోదైన క్యాబేజీ పరిమాణం, వండిన కూర మధ్య తేడా ఉన్నట్లు గుర్తించి వార్డెన్‌పై ఆగ్రహం వ్యక్తం చేశారు. మెనూ ప్రకారం చట్నీ చేయకపోవడం, రిజిస్టర్‌ను సరిగా నమోదు చేయకపోవడంపై చర్యలు తీసుకోవాలని డీఈఓకు ఫోన్ ద్వారా ఆదేశించారు.విద్యార్థులకు భోజనం, వసతి విషయంలో ఎలాంటి కొరత లేకుండా చూడాలని, విధుల్లో నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని కలెక్టర్ హెచ్చరించారు.



# రాజేంద్రనగర్ అత్తాపూర్ లో కోట్ల విలువచేసే ప్రభుత్వ మరియు దేవాదాయ శాఖ భూమి కబ్జా

చోద్యం చూస్తున్న అధికారులు స్థానిక ప్రజా ప్రతినిధులు

హైడ్రా నే న్యాయం చేయాలని కోరుతున్న స్థానికులు




రాజేంద్ర నగర్, ( లోకల్ గైడ్ ): అత్తాపూర్ రాంబాగ్ లోని సర్వే నెంబర్ 354/ నుంచి 354/4 వరకు గల సర్వే నెంబర్లలోని కోట్లు విలువ చేసే భూమిని కబ్జా చేశారు. ఆదివారం సుమారు 100 నుంచి 200 మంది వ్యక్తులు ఒక్కరోజులో చుట్టూ రేకుల షెడ్ వేసి కబ్జా చేశారు.ఆర్డిఓ ఆఫీస్ కి 100 మీటర్ల దూరంలో, పోలీస్ స్టేషన్ కి అర్థ కిలోమీటర్ దూరంలో, జిహెచ్ఎంసి వార్డ్ ఆఫీస్ కి 10 మీటర్ల దూరంలో, ఎండోమెంట్ ఆఫీస్ కి 50 మీటర్ల దూరం లో ఉన్న ఈ స్థలాన్ని చెక్ చావుని గురుద్వారా కి సంబంధించిన 100 నుంచి 200 మంది వ్యక్తులు కబ్జా చేసినట్లు ఆరోపణలున్నాయి. కోట్లు విలువ చేసే భూమి కబ్జాకు గురవుతుంటే అధికారులు, స్థానిక ప్రజా ప్రతినిధులు నోరు మెదపకపోవడంపై స్థానికులు విస్మయం వ్యక్తం చేస్తున్నారు. అయితే కొందరు అవినీతి అధికారుల సహకారం, మరి కొందరీ రాజకీయ నాయకుల అండదండలతో నే ఈ కబ్జా జరుగుతున్నట్టు స్థానికులు ఆరోపిస్తున్నారు.ఈ స్థలం విషయంలో వెంటనే హైడ్రాధికారులు స్పందించి చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు. ఈ కబ్జాపై రాజేంద్రనగర్ తహసిల్దార్ బొమ్మ రాములు ఎమ్మార్వో అత్తాపూర్ పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేసినట్లు తెలిపారు. అయితే కొందరు ఈ భూమిని చాలా సంవత్సరాల క్రితం ప్రభుత్వమే ఇచ్చినట్లు తెలపడంతో ఎందుకు సంబంధించిన డాక్యుమెంట్లు తీసుకురావాలని ఆదేశించడం జరిగిందన్నారు. రెవెన్యూ రికార్డుల్లో మాత్రం ప్రభుత్వ భూమి గానే ఉందని తహసిల్దార్ తెలిపారు స్థానికంగా ఉన్న అత్తాపూర్ రామ్ బాగ్ హైదర్ గూడ పాండురంగ నగర్ ఉప్పరపల్లి పలు కాలనీవాసులు కలసి సోమవారం రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ నివాసానికి వెళ్లి కబ్జా కి సంబంధించిన వివరాలు తెలపడంతో వెంటనే స్పందించిన ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ ఎమ్మార్వో కి ఆర్డిఓ కి వెంటనే ఫోన్ చేసి ఈ భూమి కబ్జాపై కఠిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. అదే విధంగా రాజేంద్రనగర్ డిసిపి కి కూడా భారీ ఫోర్స్ తో కబ్జాని తొలగించమని తెలిపారు. ఈ కబ్జా పై సుమారు 300 మంది యువకులతో పాటు పార్టీలకు అతీతంగా రంగారెడ్డి జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించారు. కలెక్టర్ వెంటనే స్పందించి దీనిపై చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చినట్టు కొందరు ఫిర్యాదుదారులు తెలిపారు. ప్రభుత్వ భూములను కబ్జాలు ఎట్టి పరిస్థితుల్లో సహించేది లేదని, ఈ స్థలాన్ని ప్రభుత్వం కాపాడుతుందని కలెక్టర్ నారాయణరెడ్డి తెలిపారన్నారు. రెవెన్యూ అధికారులతో పాటు పోలీస్ శాఖకు ఇప్పటికే అన్ని రకాలుగా ఆదేశాలు జారీ చేసినట్టుగా తెలిపారు.



## దృఢమైన యువత బలమైన భారత్ లక్ష్యంతో
# “ప్రధాన్ మంత్రి సంసద్ ఖేలో

క్రీడా పోటీల పోస్టర్ ఆవిష్కరణ, ఆన్‌లైన్ రిజిస్ట్రేషన్ ప్రారంభం




( లోకల్ గైడ్ షాద్ నగర్)పాలమూరు పార్లమెంట్ సభ్యురాలు డీకే అరుణ నేతృత్వంలో నిర్వహించనున్న “ప్రధాన్ మంత్రి సంసద్ ఖేలో” క్రీడా పోటీల పోస్టర్ ఆవిష్కరణతో పాటు ఆన్‌లైన్ రిజిస్ట్రేషన్ కార్యక్రమం షాద్‌నగర్ నియోజకవర్గ కోఆర్డినేటర్ వంశీకృష్ణ అధ్యక్షతన జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా బీజేపీ రాష్ట్ర నాయకులు నెల్లి శ్రీవర్ధన్ రెడ్డి, అందె బాబయ్య, పాలమూరు విష్ణువర్ధన్ రెడ్డి పాల్గొన్నారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ... ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ ఆలోచనలతో ప్రారంభమైన “సంసద్ ఖేలో” కార్యక్రమం గ్రామీణ ప్రాంతాల్లో ఉన్న యువతలో క్రీడా ప్రతిభను గుర్తించి



వారికి ప్రోత్సాహం అందించడమే ముఖ్య ఉద్దేశమని తెలిపారు. క్రీడల ద్వారా యువతలో శారీరక దృఢత్వం, క్రమశిక్షణ, జట్టు భావన పెంపొందించి బలమైన భారత దేశ నిర్మాణానికి ఈ కార్యక్రమం దోహదపడుతుందని పేర్కొన్నారు.పాలమూరు పార్లమెంట్ పరిధిలో నిర్వహించనున్న ఈ క్రీడా పోటీలలో కబడ్డీ, క్రికెట్, వాలీబాల్, ఖోఖో వంటి క్రీడలు నిర్వహించబడనున్నాయని తెలిపారు. 16 సంవత్సరాలు పైబడిన యువకులు ఈ పోటీలలో పాల్గొనవచ్చని పేర్కొన్నారు.మార్చి 9 నుండి 24వ తేదీ వరకు జట్ల ఆన్‌లైన్ రిజిస్ట్రేషన్ జరుగుతుందని, అలాగే ఏప్రిల్ 9 నుండి 24వ తేదీ వరకు క్రీడా పోటీలు నిర్వహించబడనున్నాయని తెలిపారు. కాబట్టి యువకులు మరియు క్రీడాకారులు పెద్ద ఎత్తున ఆన్‌లైన్ ద్వారా జట్లు నమోదు చేసుకొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో అశోక్ గౌడ్, మురళి, మల్చం ఇస్నత్, శ్రీనివాస్, శ్రీనివాస్ చారి,మోహన్ సింగ్,లక్ష్మీకాంత్ రెడ్డి,ప్యాట అశోక్,లష్కర్ నాయక్,మహేందర్ రెడ్డి,రాజు,వడ్ల అరవింద్,మఠం ఋషి కేష్,సుధాకర్ అప్పా,క్యామ మహేష్,రాజేశ్వరి,సందీప్ యాదవ్,వినోద్ నాయక్,మహేష్,రఘు గౌడ్,రామకృష్ణ యాదవ్,అనిల్ గౌడ్,ప్రశాంత్ గౌడ్,గజ్జల ప్రవీణ్,బల్ రెడ్డి,భాస్కర్ పటేల్,కొత్త సతీష్ తదితరులు పాల్గొన్నారు..

# ఉద్యోగ విరమణ సన్మానోత్సవంలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే అంజయ్య యాదవ్



( లోకల్ గైడ్ షాద్ నగర్)షాద్ నగర్ జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలలో శ్రీమతి ఎల్గనమోని పద్మావతి గారి ఉద్యోగ విరమణ సందర్భంగా నిర్వహించిన సన్మానోత్సవ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే అంజయ్య యాదవ్ గారు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమెను శాలువాతో సత్కరించి, ఎన్నో సంవత్సరాల పాటు చేసిన సేవలను ప్రశంసించారు. పద్మావతి గారు భవిష్యత్తులో ఆరోగ్యంగా, ఆనందంగా ఉండాలని ఆకాంక్షిస్తూ శుభాకాంక్షలు తెలియజేశారు

# తెలంగాణ గెజిటెడ్ అధికారుల కేంద్ర సంఘం ఆధ్వర్యంలో ఇఫ్తార్ విందు




హైదరాబాద్, (లోకల్ గైడ్ ప్రతినిధి కృష్ణ): తెలంగాణ గెజిటెడ్ అధికారుల కేంద్ర సంఘం ఆధ్వర్యంలో సోమవారం నాంపల్లి లోని గెజిటెడ్ అధికారుల భవన్‌లో ఇఫ్తార్ విందు కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి రాష్ట్ర అధ్యక్షులు ఏలూరి శ్రీనివాసరావు ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..పవిత్ర రంజాన్ మాసం ముస్లిం సోదరుల జీవితాలలో సుఖశాంతులు, ఐశ్వర్యం నింపాలని ఆకాంక్షించారు. రంజాన్ పండుగ మానవాళిలో ప్రేమ, శాంతి, దాతృత్వాన్ని గుర్తుచేసే పండుగ అని, ఉపవాసం కేవలం ఆహారాన్ని వదిలివేయడం మాత్రమే కాకుండా ఆత్మశుద్ధి, క్రమశిక్షణకు మార్గమని తెలిపారు. అందరి ప్రార్థనలు ఫలించాలని కోరుతూ రంజాన్ శుభాకాంక్షలు తెలియజేశారు. రాష్ట్ర జనరల్ సెక్రటరీ బి.శ్యామ్ మాట్లాడుతూ..రంజాన్ మాసం త్యాగం, క్రమశిక్షణ, దాతృత్వానికి నిదర్శనమని తెలిపారు. కులమతాలకు అతీతంగా ఇఫ్తార్ విందులలో పాల్గొనడం ద్వారా సమాజంలో శాంతి, సామరస్యం పెరుగుతుందని అన్నారు. హైదరాబాద్ జిల్లా కార్యదర్శి ఖాదర్ మాట్లాడుతూ.. సూర్యోదయం నుంచి సూర్యాస్తమయం వరకు ఉపవాసం ఉండటం వల్ల సహనం, ఆత్మనిగ్రహం పెరుగుతాయని తెలిపారు. పేదవారి పట్ల సానుభూతి పెంచేందుకు ‘జకాత్’ (దానం) ముఖ్యమని చెప్పారు. తెలంగాణ వర్క్స్ అండ్ అకౌంట్స్ డిపార్ట్మెంట్ ఫోరమ్ రాష్ట్ర అధ్యక్షులు శౌకత్ హుస్సేన్ మాట్లాడుతూ..ఇస్లాం ఐదు స్తంభాలలో ‘రోజా’ ఒకటని, మానవాళికి మార్గదర్శకమైన పవిత్ర ‘ఖురాన్’ గ్రంథం ఈ రంజాన్ మాసంలోనే అవతరించిందని వివరించారు. ఈ కార్యక్రమంలో ఖాదర్, శౌకత్, అత్తర్ పర్వేజ్, లూత్ఫ్ అలీ, షబానా, అబ్దుల్లా, చావా రవి, ఉపేందర్ రెడ్డి, జగన్మోహన్ రావు, నరహరి రావు, శ్రీరామ్ రెడ్డి, డాక్టర్ కె.రామారావు, దీపా రెడ్డి, రవీందర్, శ్రీనివాస మూర్తి, శాంతి శ్రీ, పూనమ్, రేవతి, సుజాత, శ్రీరామ్, మల్లిఖార్జున రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, శ్రీనివాస్, శ్రీ అమీర్ పాషాతో పాటు జిల్లాల, ఫోరం ప్రెసిడెంట్లు, సెక్రటరీలు, సంఘాల నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# ఎల్ ఐ సి ఆధ్వర్యంలో ఘనంగా మహిళా దినోత్సవ వేడుకలు.




( లోకల్ గైడ్ షాద్ నగర్)ఫరూఖ్ నగర్ మండల పరిధిలోని దూసకల్ గ్రామంలో జీవిత భీమా సంస్థ ఎల్ ఐ సి ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఎల్ ఐ సి ఏజెంట్లు నరేష్, నవీన్ కుమార్ ఆధ్వర్యంలో గ్రామంలోని ప్రాథమిక ఆరోగ్య ఉప కేంద్రంలో గల మహిళా సిబ్బందిని ఘనంగా సన్మానించారు. మహిళలకు భద్రత, ఎంపవర్‌మెంట్‌పై చట్టపరమైన అవగాహన కార్యక్రమాలు కూడా ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా ఎల్ఐసి ఏజెంట్లు నరేష్ నవీన్ కుమార్ మాట్లాడుతూ మహిళల ఆర్థిక భద్రత కోసం ఎల్ఐసి ప్రత్యేక పాలసీలు, పథకాలను తీసుకువచ్చిందని తెలిపారు.సామాజిక సేవలో భాగంగా భారతీయ జీవిత భీమా సంస్థ విద్యార్థులకు స్కాలర్షిప్ వంటి ఎన్నో వినూత్నమైన సేవలు చేస్తుందని అన్నారు.అంతేకాకుండా మహిళలు సమాజంలో కీలక పాత్ర పోషిస్తున్నారని, వారి అభివృద్ధికి ఎల్ఐసి కట్టుబడి ఉందని తెలిపారు.మహిళా దినోత్సవం రోజుననే కాకుండా ప్రతిరోజు మహిళలు గౌరవించబడాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్ ఎల్ హెచ్ పి శ్వేతా, ఏ ఎన్ ఎమ్ గౌసియా బేగం,ఆశ కార్యకర్తలు యాదమ్మ, జ్యోతి, సరోజ, మౌనిక తదితరులు పాల్గొన్నారు.

## నవజ్యోతి కళా మండలి జడ్చర్ల మహబూబ్నగర్ వారిచే.

కల్యాణ మండోదరి పద్యనాటకం ప్రదర్శన.






మిర్యాలగూడ మార్చి 9 (లోకల్ గైడ్ తెలంగాణ)ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసి జ్యోతి ప్రజ్వలన కార్యక్రమంలో పాల్గొన్న శాసన మండల చైర్మన్ గుత్తా సుఖేందర్రెడ్డి బత్తుల లక్ష్మారెడ్డి, ఎమ్మెల్సీ శంకర్ నాయక్, మున్సిపల్ చైర్మన్ చిలుకూరి సుధా బాలకృష్ణ, మున్సిపల్ వైస్ చైర్మన్ గుడిపాటి శైలజ, జాయింట్ కలెక్టర్ నారాయణ అమిత్ తదితరులు పాల్గొన్నారు.జ్యోతి ప్రజ్వలన మిర్యాలగూడ సాంస్కృతిక కళా కేంద్రం వ్యవస్థాపక అధ్యక్షులు తడకమళ్ళ రామచంద్రరావు , అధ్యక్షులు రామావతారం, కార్యదర్శి పులి కృష్ణమూర్తి శర్మ, ఆంజనేయ శర్మ, రోశయ్య చౌదరి, శ్రీనివాస్ నాయుడు, పుల్లాభట్ల లక్ష్మీనారాయణ శర్మ తదితరులు పాల్గొన్నారు.

# ఘన సన్మానం



హుస్నాబాద్ , మార్చి 9, లోకల్ గైడ్ : కరీంనగర్ హుస్నాబాద్ , పెద్దతండ గ్రామపంచాయతీ లో సోమవారం బంజారా ముద్దుబిడ్డ, 28వ డివిజన్ కార్పొరేటర్ నేనావత్ భాస్కర్ నాయక్ మ్యారేజ్ రిసెప్షన్ ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా ఇచ్చిన వివాహం విందుకు పెద్ద ఎత్తున బంధువులు, మిత్రులు, శ్రేయోభిలాషులు క హాజరైనారు. ఈ సందర్భంగా పెద్ద తండా కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గుగులోతు రాంబాబు నాయక్ ఆధ్వర్యంలో వారి నివాసంలో చిరు సన్మాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ డాక్టర్ జి.తిరుపతి నాయక్, గుగులోతు రాములు నాయక్, గుగులోతు రాందాస్ నాయక్, రవి నాయక్, రాజు నాయక్, అభిషేక నాయక్ హజరై, వారికి ప్రత్యేక అభినందనలు తెలిపారు.

## 108 వాహనాన్ని తనిఖీ చేసిన జిల్లా అధికారి ప్రదీప్



మిర్యాలగూడ మార్చి 9 (లోకల్ గైడ్ తెలంగాణ )జిల్లా వ్యాప్తంగా 108 అత్యవసర సేవలను పకడ్బందీగా నిర్వహించాలని జిల్లా అధికారి ప్రదీప్ అన్నారు. సోమవారం 108 వాహన తనఖి లో భాగంగా తిప్పర్తి 108 వాహనం ను తనిఖీ చేశారు. అనంతరం వాహనంలోని మందులను, పరికరాలను పరిశీలించారు. ఆపద సమయంలో వైద్య సేవలకు ఉపయోగించే మందులను పరికరాల ఉపయోగం పై వారికి వివరించారు. ఎప్పటికప్పుడు స్టాక్ వివరాలను చూసుకోవాలని, రికార్డులను ఎప్పటికప్పుడు స్టాక్ వివరాలను నమోదు చేయాలన్నారు. వాహనం యొక్క శుభ్రత, సిబ్బంది చేసే సేవలపై వారు సంతృప్తిని వ్యక్తం చేశారు. వారి వెంట 108 సిబ్బంది చంద్రశేఖర్ నవీన్ రమ్య తదితరులు ఉన్నారు.

# అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకల్లో పాల్గొన్నారు-కలెక్టర్ హైమావతి



సిద్దిపేట జిల్లా బ్యూరో (లోకల్ గైడ్ తెలంగాణ) సోమవారం సిద్దిపేట అర్బన్ మండలం మిట్టపల్లి గ్రామంలోని జిల్లా మహిళా సమాఖ్య భవనంలో జిల్లా గ్రామీణాభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలకు జిల్లా కలెక్టర్ కె. హైమావతి



ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ సృష్టికి మూలం స్త్రీ అని, పూర్వకాలం నుంచి మహిళలను వివిధ దేవతల రూపాల్లో పూజిస్తూ వస్తున్నామని అన్నారు. సమాజంలో మహిళలు బలహీనులు అన్న భావన ఉన్నప్పటికీ, కుటుంబాన్ని నిలబెట్టేది మహిళలేనని పేర్కొన్నారు. ఇంటి బాధ్యతలతో పాటు అనేక రంగాల్లో మహిళలు ప్రతిభ కనబరుస్తున్నారని తెలిపారు.ప్రతి మహిళలో అపారమైన శక్తి, సామర్థ్యం ఉందని, ఆ శక్తిని గుర్తించి సరైన దిశలో వినియోగించుకుంటే జీవితంలో ఎదుగుదల సాధ్యమవుతుందని సూచించారు. పిల్లలకు మంచి విలువలు, మంచి నిర్ణయాలు నేర్పుతూ వారిని ఉన్నతమైన వ్యక్తులుగా తీర్చిదిద్దడంలో మహిళల పాత్ర ఎంతో ముఖ్యమని పేర్కొన్నారు.ప్రభుత్వం అందిస్తున్న పథకాలపై మాత్రమే ఆధారపడకుండా మహిళలు స్వయం ఉపాధి, వ్యాపార రంగాల్లోకి ముందుకు రావాలని కలెక్టర్ సూచించారు. ప్రభుత్వం ఇచ్చే అవకాశాలు మొదటి అడుగు మాత్రమేనని, తరువాత క్రమశిక్షణతో కృషి చేస్తూ ఎదగాలని తెలిపారు.నాబార్డ్, బ్యాంకులు మరియు ఇతర సంస్థల ద్వారా అందించే రుణాలు, శిక్షణలను వినియోగించుకుని మహిళలు సమూహాలుగా ముందుకు సాగితే మరింత ఉన్నత స్థాయికి చేరుకునే అవకాశాలు ఉన్నాయని చెప్పారు. ఈ సందర్భంగా అందరికీ అంతర్జాతీయ మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా గ్రామీణాభివృద్ధి శాఖ అధికారి జయదేవ్ ఆర్య, జిల్లా రెవెన్యూ అధికారి నాగరాజమ్మ, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి స్వరూప రాణి, జిల్లా ఉద్యానవన శాఖ అధికారి సువర్ణ, జిల్లా కోఆపరేటివ్ అధికారి వరలక్ష్మి, జిల్లా తూనికలు కొలతల శాఖ అధికారి, మహిళా సమాఖ్య సభ్యులు తదితరులు పాల్గొన్నారు

## కార్మిక సంక్షేమ రంగాలను నిర్వీర్యం చేస్తున్న సింగరేణి...




మంచిర్యాల జిల్లా ప్రతినిధి (లోకల్ గైడ్)సింగరేణి యాజమాన్యం బెల్లంపల్లి సూపర్ బజార్ గోదాంని మూసివేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామని ఏఐటియుసి రాష్ట్ర ఉపాధ్యక్షులు మిట్టపల్లి వెంకటస్వామి తెలిపారు.సింగరేణి యాజమాన్యం కార్మిక సంక్షేమ రంగాలకు పెద్దపీట వేస్తున్నట్లుగా బహుళ ప్రచారం చేస్తు పరోక్షంగా విద్యుత్,మంచినీటి సరఫరాలో మెడికల్ సదుపాయం కల్పించడంలో,అదేవిధంగా కార్మిక వాడల్లో పరిశుభ్రత కోటర్ల రిపేర్ లో అలసత్వాన్ని ప్రదర్శిస్తూ మురికి కాలువలు రోడ్లు నిర్మించడంలో కపటనాటక మాడుతు కార్మిక వర్గానికి ద్రోహం చేస్తున్నారు అని ఆరోపించారు.దీంట్లో బాగంగానే చివరికి సింగరేణి అధికారులు నిస్సిగ్గుగా సింగరేణి సూపర్ బజార్లను ఎత్తివేస్తు ఇప్పటికే గోలేటి మాదారం బెల్లంపల్లి మరికొన్ని ఏరియాలలో సింగరేణి సూపర్ బజార్లను మూసివేస్తు బెల్లంపల్లి రీజియన్ లో ఉన్న సూపర్ బజార్ గోదామును మూసి వేయడం వల్ల సింగరేణి కార్మికులకు డ్యూటీ సమయంలో బొగ్గు గనులు,డిపార్ట్మెంట్లపై ఉన్న క్యాంటీన్లకు సరఫరాను నిలిపివేయడం అత్యంత బాధాకరం అని ఆవేదన వ్యక్తం చేశారు.కార్మికులకు అల్పాహారం సరఫరా చేసే క్యాంటీన్ల యాజమాన్యం ఇస్తున్న మెను ప్రకారం కొన్ని సామాన్లు ఒకే నెల ఒక్కసారి తీసుకోవడం వల్ల సామాన్లు దెబ్బతినే పరిస్థితి ఉందని,ఇప్పుడు బెల్లంపెల్లి నుండి తరలించిన సూపర్ బజార్ శ్రీరాంపూర్ ఏరియా నుండి మందమర్రి బెల్లంపల్లి వరకు 8క్యాంటీన్లలో ఒకేసారి తేవడం వల్ల వస్తువులు దెబ్బతిని క్వాలిటీ పడిపోయి కార్మికులకు ఇబ్బంది జరుగుతుందన్నారు.సామాన్లు తేవడానికి ఇంతవరకు ట్రాన్స్పోర్ట్ బిల్లు కూడా ఇవ్వకుండా సరఫరా చేసే బాధ్యులైన వారిపై ఆర్థిక భారం పడుతుందని,యాజమాన్యం ఈ విషయాన్ని దృష్టిలో పెట్టుకొని బెల్లంపల్లిలో ఉన్న సింగరేణి సూపర్ బజార్లు యధావిధిగా కొనసాగించాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో గుర్తింపు సంఘం ఆధ్వర్యంలో జరిగే ఆందోళన కార్యక్రమాలకు యాజమాన్యమే బాధ్యత వహించాలని తెలిపారు.

## బంట్వారం మండల సర్పంచుల సంఘం అధ్యక్షురాలిగా విజయలక్ష్మి ఎన్నిక.



లోకల్ గైడ్/బంట్వారం:మండల సర్పంచుల సంఘం అధ్యక్షురాలిగా సుల్తాన్‌పూర్ గ్రామ సర్పంచ్ బర్కత్‌పల్లి విజయలక్ష్మి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ ఎన్నిక శాసనసభాపతి గడ్డం ప్రసాద్ కుమార్ ఆధ్వర్యంలో జరిగింది.ఈ సందర్భంగా కొత్తగా ఎన్నికైన విజయలక్ష్మి మాట్లాడుతూ..తనపై నమ్మకం ఉంచి ఈ బాధ్యత అప్పగించిన శాసనసభాపతి గడ్డం ప్రసాద్ కుమార్‌కు, మండలంలోని తోటి సర్పంచులకు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. తనకు అప్పగించిన బాధ్యతను నిబద్ధతతో, పారదర్శకంగా నిర్వర్తిస్తూ మండలంలోని అన్ని గ్రామాల అభివృద్ధికి కృషి చేస్తానని ఆమె తెలిపారు.ఈ కార్యక్రమంలో మండలంలోని పలువురు సర్పంచులు, ప్రజాప్రతినిధులు, తదితరులు, పాల్గొన్నారు.

# ఆశ వర్కర్లకు విశ్రాంతి గది ఎక్కడ?

- విశ్రాంతి గదిలేక తీవ్ర ఇబ్బందులు.
- మాత శిశు ఆసుపత్రిలో కనీస సౌకర్యాలు కరువు!
- పలుమార్లు అధికారుల దృష్టికి తీసుకెళ్లిన ఫలితం లేదు.
- విశ్రాంతి గది ఏర్పాటు చేయాలని పలువురు ఆశ వర్కర్ల వినతి.




లోకల్ గైడ్/తాండూర్: తాండూర్ పట్టణ పరిధిలోని హైదరాబాద్ రోడ్డు మార్గంలో గల మాత శిశు ఆసుపత్రిలో విశ్రాంతి గదిలేక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నామంటూ. పలువురు ఆశ వర్కర్లకు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. నియోజకవర్గ పరిధిలోని ఆయా గ్రామాలకు చెందినగర్భిణీ స్త్రీలను హాస్పత్రికి తీసుకువచ్చి ప్రసవ సేవలు అందించడంలో కీలక పాత్ర పోషించే (ఆశ) వర్కర్లు విశ్రాంతి గది లేకపోవడంతో ఇబ్బందులకు గురి అవుతున్నామంటూ వాపోతున్నారు. కనీసం విశ్రాంతి తీసుకునేందుకు ప్రత్యేక గది లేకపోవడం సమస్యగా మారిందని అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. ముఖ్యంగా గర్భిణీ మహిళను రాత్రి సమయంలో డెలివరీ కోసం ఆసుపత్రికి తీసుకువచ్చినప్పుడు చాలాసార్లు ప్రసవం అర్ధరాత్రి లేదా తెల్లవారుజామున జరుగుతుంది. ఒక్కోసారి రాత్రి ఒకటి గంటల సమయంలో ప్రసవం జరిగినా, ఆ సమయం నుంచి తెల్లవారుజాము వరకు ఆసుపత్రి ప్రాంగణంలోనే ఉండాల్సిన పరిస్థితి ఉంటుంది. అయితే,అలాంటి సమయంలో వారికి కూర్చొని విశ్రాంతి తీసుకునే ప్రత్యేక గది లేకపోవడంతో తీవ్ర అసౌకర్యం ఎదురవుతోంది అని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.చాలా సందర్భాల్లో ఆసుపత్రి బయట లేదా కారిడార్లలోనే కూర్చోవాల్సి వస్తోందని వాపోతున్నారు. ఈ సమస్యపై పలుమార్లు అధికారుల దృష్టికి తీసుకువెళ్లినా ఇప్పటికీ ప్రత్యేక విశ్రాంతి గది ఏర్పాటు చేయలేదని,ఇప్పటికైనా మాత శిశు ఆసుపత్రి(ఎంసిహెచ్)లో ఆశ వర్కర్ల కోసం ప్రత్యేక విశ్రాంతి గది ఏర్పాటు చేయాలని అధికారులను కోరుతున్నారు.

# పట్టణ సుందరీకరణ కోసం భారీగా నిధుల కేటాయింపు.

- సుమారు రూ.71లక్ష 56 వేల 585 కేటాయింపు.
- పార్టీలకు అతీతంగా పట్టణాన్ని అభివృద్ధి చేస్తాం.
- ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి.







లోకల్ గైడ్/తాండూర్: తాండూర్ పట్టణ సుందరీకరణ కోసం సుమారు 71.56 లక్షల నిధులు కేటాయించినట్లు ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి తెలిపారు. సోమవారం మున్సిపల్ కౌన్సిల్ హాల్ లో చైర్ పర్సన్ నీరజ బాల్ రెడ్డి అధ్యక్షతన మొదటి సాధారణ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి హాజరయ్యారు. అనంతరం పట్టణ అభివృద్ధికి సంబంధించి13అంశాలకు కౌన్సిల్ సభ్యులు ఆమోదం తెలిపారు. ఈ నేపథ్యంలో తాండూర్ పట్టణ సుందరీకరణ కోసం స్వచ్ఛ భారత్ మిషన్ ( అర్బన్ )2.0 కింద వాల్ పెయింటింగ్, అవేర్నెస్ ప్రోగ్రాం వంటి పనులు చేపట్టడానికి గాను రూ.8 లక్షల70,585 కేటాయించారు. అదేవిధంగా రాబోయే వేసవినీ దృష్టిలో పెట్టుకొని నీటి ఎద్దడి నివారించేందుకు 11 పనుల కింద రూ. 55 లక్షలు,జెసిబి మరమ్మత్తులు, విడిభాగాల సేకరణ కోసం రూ.4 లక్షల 86 వేలు, వీధిదీపాల మరమ్మత్తులు, హైడ్రాలిక్ క్రేన్ వంటి పనుల కోసం రూ .3 లక్షలు కేటాయించారు. వీటన్నింటిని తీర్మానిస్తూ కౌన్సిల్ ఆమోదించింది. ఈ క్రమంలో టెండర్ ప్రక్రియ ద్వారా వెహికల్ మౌంటెడ్ హైడ్రాలిక క్రేన్ కొనుగోలు కోసం రూ.55 లక్షలను సాధారణ నిధుల నుంచి ఖర్చు చేయుటకు కౌన్సిల్ ఆమోదం తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ... పట్టణాన్ని పార్టీలకతీతంగా అభివృద్ధి పరుస్తామని తెలిపారు. ప్రజలకు అవసరమైన మౌలిక సదుపాయాలు కల్పన కోసం అవసరమైన నిధులు కేటాయిస్తామని భరోసానిచ్చారు.ఈ కార్యక్రమంలో చైర్ పర్సన్ నీరజ, వైస్ చైర్మన్ అబ్దుల్ రజాక్, కమిషనర్ మధుసూదన్ రెడ్డి, మేనేజర్ నరేందర్ రెడ్డి,డి.ఈ.ఈఎస్. మణిపాల్, ఏఈలు కాజా, హుస్సేన్, ఉదయ్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.

# క్రాంతి నగర్ కాలనీలో రూ.50 లక్షల తో అంతర్గత రోడ్డు పనులకు శంకుస్థాపన

ఎమ్మెల్యే నాయిని,మేయర్ సుధారాణి





హనుమకొండ జిల్లా ప్రతినిధి మార్చి09(లోకల్ గైడ్ న్యూస్):హనుమకొండ:వరంగల్ పశ్చిమ నియోజకవర్గ పరిధిలోని 52వ డివిజన్ క్రాంతి నగర్ కాలనీలో రూ.50 లక్షల వ్యయంతో చేపట్టనున్న అంతర్గత రోడ్డు నిర్మాణ పనులకు ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి శంకుస్థాపన చేశారు.నగర మేయర్ గుండు సుధారాణి తో కలిసి కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే, కాలనీలో రహదారి సౌకర్యాల మెరుగుదల కోసం ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారిస్తున్నట్లు తెలిపారు. ప్రజలకు మెరుగైన మౌలిక వసతులు అందించేందుకు వరుసగా అభివృద్ధి పనులు చేపడుతున్నామని అన్నారు.ఈ రోడ్డు నిర్మాణం పూర్తయితే కాలనీవాసులకు రాకపోకలు సులభతరం కావడంతో పాటు వర్షాకాలంలో ఎదురయ్యే ఇబ్బందులు తగ్గుతాయని ఎమ్మెల్యే పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో స్థానిక కార్పొరేటర్ చాడ స్వాతి- శ్రీనివాస్ రెడ్డి,డివిజన్ అధ్యక్షులు తడుక సుమన్,సీనియర్ నాయకులు సుగుణాకర్ రెడ్డి,అశ్వన్,బాలు నాయక్,దేవేందర్ రెడ్డి కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

## కేజ్రీవాల్, కవిత, మనీశ్ సిసోడియా సహా 23 మందికి నోటీసులు



ఢిల్లీ : ఢిల్లీ మద్యం కుంభకోణం కేసులో కీలక పరిణామం చోటుచేసుకుంది. ఈ కేసులో విచారణను రద్దు చేస్తూ ట్రయల్ కోర్టు ఇచ్చిన ఉత్తర్వులను సవాలు చేస్తూ సీబీఐ దాఖలు చేసిన అప్పీల్‌పై ఢిల్లీ హైకోర్టు అరవింద్ కేజ్రీవాల్, మనీష్ సిసోడియా, కల్వకుంట్ల కవిత సహా 23 మందికి నోటీసులు జారీ చేసింది. ఈ కేసులో నిందితులకు రౌస్ ఎవెన్యూ కోర్టు ఇటీవల క్లీన్ చిట్ ఇవ్వడాన్ని సీబీఐ ఢిల్లీ హైకోర్టులో సవాలు చేసింది. ఈ పిటిషన్‌పై ఇవాళ ఢిల్లీ హైకోర్టు విచారణ జరిపింది. సీబీఐ తరపున సోలిసిటర్ జనరల్ తుషార్ మెహతా వాదనలు వినిపించారు. దర్యాప్తు సంస్థపై తీర్పులో ప్రత్యేక కోర్టు వ్యాఖ్యలపై ఢిల్లీ హైకోర్టు స్టే విధించింది. ఈడీ కేసు విచారణ వాయిదా వేయాలని ట్రయల్ కోర్టుకు సూచిస్తూ తదుపరి విచారణ వారం రోజులు వాయిదా వేసింది. వచ్చే సోమవారం తదుపరి విచారణ చేపట్టనుంది. కాగా నిధుల ఆధారాలు, సాక్ష్యాలు లేకుండానే సీబీఐ కేసు నడిపిందని, కుట్ర కోణం రుజువు చేయడంలో విఫలమైందని పేర్కొంటూ ఫిబ్రవరి 2026లో ట్రయల్ కోర్టు కేజ్రీవాల్, సిసోడియా, కవితలతో పాటు మొత్తం 23 మందిని ఈ కేసు నుండి విడుదల చేసింది.

## వాడివేడిగా పార్లమెంట్ బడ్జెట్ సమావేశాలు



న్యూఢిల్లీ : పార్లమెంట్ బడ్జెట్ మలి విడత సమావేశాలు సోమవారం నుంచి పున: ప్రారంభమయ్యాయి. పార్లమెంట్ సమావేశాలు.. అత్యంత వాడివేడిగా సాగే అవకాశం కనిపిస్తోంది. లోక్‌సభ స్పీకర్ ఓం బిర్లాపై కాంగ్రెస్ నేతృత్వంలోని విపక్షాలు ప్రవేశపెట్టిన అవిశ్వాస తీర్మానంపై నేడు సభలో కీలక చర్చతో పాటు ఓటింగ్ జరిగే అవకాశం ఉంది. కాంగ్రెస్ తీర్మానంపై లోక్‌సభలో చర్చ జరగనుండగా.. దీనిపై కేంద్రమంత్రి కిరణ్ రిజిజు స్పందించారు. కాంగ్రెస్‌కు దీటైన జవాబు చెప్పి తీరుతామని.. ఒక వ్యక్తి మొండితనం కోసమే కాంగ్రెస్ అవిశ్వాసం తెస్తోందని.. స్పీకర్‌పై అవిశ్వాసం విషయంలో కాంగ్రెస్‌కు ఓటమి తప్పదంటూ రిజుజు మండిపడ్డారు. కాగా.. పార్లమెంట్ సమావేశాలు ప్రారంభం కాగానే.. రాజ్యసభలో పశ్చిమాసియా యుద్ధ పరిణామాలపై చర్చించాలంటూ ఖర్గే డిమాండ్ చేశారు. అప్పుడే వంట గ్యాస్ ధరలు పెంచారని, ముందుగా యుద్ధ పరిస్థితులపై చర్చించాలని విపక్షం పట్టుపట్టింది. విపక్షం నిరసనల మధ్యే రాజ్యసభలో కేంద్రం ప్రకటన చేసింది. పశ్చిమాసియా పరిణామాలను నిశితంగా పరిశీలిస్తున్నామని... భారతీయుల భద్రతకు కేంద్రం కట్టుబడి ఉందని జైశంకర్ చెప్పారు. ఈ క్రమంలో విపక్షాలు సభ నుంచి వాకౌట్ చేశాయి. మరోవైపు ... పార్లమెంట్ ఆవరణలో కాంగ్రెస్ ఎంపి లు ఆందోళన చేపట్టారు. సస్పెండైన 8 మంది ఎంపి లు ఆందోళన చేశారు. ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేస్తున్నారంటూ నినాదాలు చేశారు.

## తమిళనాడులో ట్విస్ట్.. విజయ్‌కి మరోసారి సీబీఐ నోటీసులు




ఢిల్లీ: టీవీకే అధినేత, నటుడు విజయ్‌కి సీబీఐ మరోసారి సమన్లు జారీ చేసింది. కరూర్ తొక్కిసలాట ఘటనలో విచారణకు రావాలని తాజాగా నోటీసులు పంపింది. ఈ క్రమంలో మార్చి 10న దర్యాప్తు సంస్థ అధికారుల ఎదుట హాజరుకావాలన్న సీబీఐ నోటీసుల్లో పేర్కొంది. ఇక, కరూర్ ఘటనలో విజయ్ ఇప్పటికే రెండు సార్లు సీబీఐ విచారణకు వెళ్లిన సంగతి తెలిసిందే. ఈ ఘటనకు సంబంధించి బహిరంగ సభలో 41 మంది ప్రాణాలు కోల్పోయిన దుర్ఘటనపై ఢిల్లీలోని సీబీఐ అధికారులు ఇప్పటికే రెండుసార్లు విచారణ జరిపారు. ఈ విచారణకు విజయ్ హాజరయ్యారు. ఆరుగంటల పాటు జరిగిన ఈ దర్యాప్తులో.. కరూర్ తొక్కిసలాటకు తమ పార్టీకి సంబంధం లేదని విజయ్ చెప్పినట్లు జాతీయ మీడియా కథనాలు వెల్లడించాయి. గతేడాది సెప్టెంబర్ 27న జరిగిన ఈ విషాద ఘటనపై మద్రాస్ హైకోర్టు ప్రత్యేక దర్యాప్తు బృందాన్ని ఏర్పాటు చేసింది. అనంతరం తమిళనాడు ప్రభుత్వం ఒక సభ్యుడితో కమిషన్ ఏర్పాటు చేసింది. అయితే సుప్రీం కోర్టు మరింత లోతైన దర్యాప్తు అవసరమని భావించి ఆ కమిషన్‌ను రద్దు చేసింది. కేసును సీబీఐకి బదిలీ చేస్తూ, రిటైర్డ్ సుప్రీం కోర్టు జడ్జి ఆధ్వర్యంలో ప్యానెల్ పర్యవేక్షణలో దర్యాప్తు జరగాలని ఆదేశించింది. ఇక, తమిళనాడులో కరూర్‌లో విజయ్ నిర్వహించిన భారీ బహిరంగ సభలో తొక్కిసలాట జరిగింది. ఈ దుర్ఘటనలో భారీ ఎత్తున ప్రాణ నష్టం జరిగింది. అందుకు సభకు వచ్చిన అభిమానులు,కార్యకర్తలకు తగిన ఏర్పాట్లు చేయకపోవడం,ఆహారం,నీరు,మరుగుదొడ్డి వంటి కనీస సౌకర్యాలు ఏర్పాటు చేయలేకపోయింది. ఫలితంగా పరిస్థితి అదుపు తప్పింది. విజయ్ ఆలస్యంగా వేదికకు చేరుకోవడం కూడా గందరగోళానికి కారణమైందని తమిళనాడు పోలీసులు ఆరోపించారు. తమిళనాడు పోలీసులు ఈ ఘటనకు విజయ్ ఆలస్యమే కారణమని పేర్కొన్నారు. అయితే విజయ్ ఈ ఆరోపణలను ఖండించారు.

## ట్రంప్‌కు బానిసలా మోదీ.. ఖర్గే సంచలన వ్యాఖ్యలు



కలబురిగి (కర్నాటక): పశ్చిమాసియా సంక్షోభం, అమెరికాతో వాణిజ్య ఒప్పందం, టారిఫ్ అంశాల్లో కేంద్రంలోని బీజేపీ వైఖరిపై కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే తీవ్రంగా మండిపడ్డారు. అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్‌ను ఒక నియంతగాను, ప్రధాని మోదీని ఆయనకు బానిసగాను అభివర్ణించారు. ట్రంప్ ఎప్‌స్టీన్ ఫైళ్లను అడ్డుపెట్టుకుని మోదీని ఆడిస్తున్నారన్నారు. కర్నాటకలోని కలబురిగి జిల్లా చిత్తాపూర్‌లో ఆదివారం జరిగిన ఓ కార్యక్రమంలో ఖర్గే మాట్లాడారు. 'ఇరాన్ సుప్రీం నేతను అమెరికా చంపేసింది. ఏకంగా దేశ నేతనే చంపేస్తే ఆ దేశం, ఇక ప్రపంచం సురక్షితంగా ఉంటుందా? ఇరాన్ నేత ఖమేనీ లేదా వెనెజువెలా నేత మదురో..ఇలా ఎవరైనా కావచ్చు. దేశాల నేతలను ఇలా బెదిరింపులకు గురిచేస్తే ప్రపంచంలో శాంతి అనేదే ఉండదు. అమెరికా తన అహంకారంతో అంతర్జాతీయ చట్టాలను తుంగలో తొక్కుతోంది' అని ఖర్గే మండిపడ్డారు. భారత్‌ను టారిఫ్‌ల పేరుతో బెదిరింపులకు గురి చేస్తూ అమెరికా వాణిజ్య ఒప్పందంపై సంతకాలు చేయించిందన్నారు. మోదీ, ట్రంప్‌లు మన దేశాన్ని నాశనం చేస్తూ, అమెరికాకు దాసోహమనేలా చేస్తున్నారని ఆరోపించారు.

# రక్షణ మొదలు క్రీడల వరకు అన్ని రంగాల్లోనూ అతివల ముద్ర

## అన్నింటా 'ఆమె'



అడ్డంకులను అధిగమిస్తూ.. అవహేళనలు, అవమానాలను దాటుకుంటూ నేడు అన్ని రంగాలనూ ఆమె జయిస్తోంది. దేశ రక్షణ మొదలు క్రీడల వరకు.. ప్రభుత్వ కొలువుల నుంచి ప్రైవేటు ఉద్యోగాల దాకా అన్నింటా తనదైన ముద్ర వేస్తోంది. పంచాయతీ నుంచి పార్లమెంట్ వరకు నిర్ణయాలు తీసుకోవడంలో ఆమె మార్క్ స్పష్టంగా కనిపిస్తోంది. ఇంటి బడ్జెట్ తయారు చేయడం నుంచి దేశ బడ్జెట్ రూపొందించే స్థాయి దాకా అతివ హవా కొనసాగుతోంది. దేశంలో నారీ శక్తి ఇప్పుడు కేవలం నినాదానికే పరిమితం కాకుండా అదొక నిరంతర ప్రవాహంగా మారింది. నేడు అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా వివిధ రంగాల్లోని మహిళామణుల సమాహారం.

### దేశ రక్షణకు పాటుపడుతూ..

దేశ రక్షణ రంగంలోనూ అతివలు చురుగ్గా రాణిస్తున్నారు. స్క్వాడ్రన్ లీడర్ భావన కాంత్ (పోరాటంలో మొదటి మహిళా యుద్ధ పైలట్), కల్నల్ సోఫియా ఖురేషి (విదేశాలలో ఆర్మీ బృందానికి నాయకత్వం వహించిన మొదటి మహిళ) ఉన్నారు. భారత నావికాదళ యుద్ధనౌకకు మొదటి మహిళా కమాండర్‌గా ప్రేరణ దేవస్థలీ గుర్తింపు పొందారు. రక్షణ రంగం (డిఫెన్స్) లో భావనా కాంత్‌తోపాటు అవని చతుర్వేది మోహనా సింగ్ దేశ తొలితరం ఫైటర్ పైలట్లుగా ఖ్యాతిగాంచారు. అంతరిక్షం రంగంలో రీతూ కరిధాల్ (రాకెట్ ఉమెన్ ఆఫ్ ఇండియా) మంగళయాన్, చంద్రయాన్--2 మిషన్లలో కీలకపాత్ర పోషించారు. గణతంత్ర దినోత్సవ పరేడ్‌లో పారామిలిటరీ దళాల్లో పూర్తిగా పురుషులతో కూడిన సీఆర్‌పీఎఫ్ బృందానికి సిమ్రాన్ బాలా నాయకత్వం వహించారు. 'భారత క్షిపణి మహిళ'గా పేరుగాంచిన డాక్టర్ టెస్సీ థామస్ డీఆర్‌డీవోలో కీలకమైన క్షిపణి ప్రాజెక్టులను ముందుండి నడిపించారు. భారత అంతరిక్ష పరిశోధనా సంస్థ (ఇస్రో)లో 20--30% మంది మహిళలు పనిచేస్తున్నారు.

### ఆటల్లో ఐకాన్‌లుగా..

క్రీడారంగంలో మేరీ కోమ్ (బాక్సింగ్) మిథాలీ రాజ్ (క్రికెట్) వంటి క్రీడల్లో ఐకాన్‌లుగా మారారు. పి.వి. సింధు (బ్యాడ్మింటన్) రెండు ఒలింపిక్ పతకాలు సాధించిన మొదటి భారతీయ మహిళగా చరిత్ర సృష్టించారు.

### వివిధ రంగాల్లో ముందంజ...

దేశంలో 20% స్టార్టప్ సంస్థలకు మహిళలు నాయకత్వం వహిస్తున్నారు. 2022 నాటికి అగ్రశ్రేణి కంపెనీలలో సీఈవో/ఎండీ పాత్రలలో మహిళా ప్రాతినిధ్యం 55% పెరిగింది. ప్రముఖ వ్యక్తులలో ఫల్గుణి నాయర్ (నైకా), కిరణ్ మజుందార్--షా (బయోకాన్) అగ్రభాగాన కొనసాగుతున్నారు. ఇప్పుడు సాఫ్ట్‌వేర్ పరిశ్రమలో 30% మంది, వ్యవసాయ శ్రామికశక్తిలో దాదాపు 42% మంది అతివలు ఉన్నారు. జార్ఖండ్‌లోని 'రాణి మిస్త్రీలు'(క్వీన్ మేస్త్రీలు) భవన నిర్మాణ రంగంలోకి ప్రవేశించడం ద్వారా సంప్రదాయ పాత్రలకు మించి ముందుకు సాగుతున్నారు. ఇంకా సవాళ్లు.. : అనేక రంగాల్లో మహిళలు పురోగతి సాధిస్తున్నప్పటికీ మహిళలు ఇప్పటికీ గణనీయమైన సవాళ్లను ఎదుర్కొంటున్నారు. ముఖ్యంగా లింగ వేతన అంతరం ఎక్కువగా కనిపిస్తోంది. పురుషులతో పోలిస్తే ఒకే రకమైన పనికి మహిళలకు తక్కువ వేతనం లభిస్తోంది. ప్రధానంగా వ్యవసాయ రంగంలో లింగ వేతన అంతరం ఎక్కువగా ఉంటోంది. గ్రామీణ మహిళలు పెద్ద సంఖ్యలో వ్యవసాయంలో జీతం లేని కుటుంబ కార్మికులుగా పనిచేస్తున్నారు. కార్పొరేట్, సైన్స్, టెక్నాలజీ రంగాల్లో మహిళలు ఉన్నతస్థాయి నాయకత్వ స్థానాలకు వెళ్లడానికి కష్టపడుతున్నారు, సీనియర్ స్థాయిల్లో వారి ప్రాతినిధ్యం తగ్గుతోంది.

### 'బోర్డు'ల్లోనూ ఆమె

ప్రైవేట్ సంస్థల్లో 29% బోర్డు డైరెక్టర్ పదవులను, ప్రభుత్వ సంస్థల్లో 20% డైరెక్టర్ల పోస్టుల్లో మహిళలు కొనసాగుతున్నారు. ఈ ఏడాది జనవరి నాటికి దేశంలోని మొత్తం సంస్థల డైరెక్టర్ల పదవుల్లో 32 శాతం అతివలు ఉన్నారు. బోర్డులో కనీసం ఒక మహిళ ఉన్న ప్రైవేట్ కంపెనీలు మొత్తం పురుష బోర్డుల కంటే సగటున 16% నుంచి 29% ఎక్కువ నిధులను సేకరించాయి. 2015 తర్వాత స్థాపించిన కంపెనీలు పాత సంస్థల కంటే (16%) ఎక్కువ వైవిధ్యాన్ని (20% మహిళలు) కలిగి ఉన్నాయి. బోర్డులో కనీసం ఒక మహిళ ఉన్న ప్రైవేట్ కంపెనీలు, పూర్తిగా పురుషుల బోర్డులు ఉన్న వాటి కంటే ఏడాదిలోగా పబ్లిక్‌గా ఇష్యూకు వెళ్లే అవకాశం 10 రెట్లు ఎక్కువగా ఉన్నట్లు గణాంకాలు చెబుతున్నాయి.

# శత్రు భయంకర క్షిపణి

## తొలిసారిగా ప్రెసిషన్ స్ట్రైక్ మిసైల్‌ను ప్రయోగించిన అమెరికా తీవ్రమైన దాడి చేయడంలో దిట్ట పీఆర్‌ఎస్‌ఎం క్షిపణితో పెను వినాశనం



ఇరాన్‌పై ఇంతకు మునుపెన్నడూలేనంతగా విచ్చలవిడిగా దాడులు చేస్తున్న అమెరికా బలగాలు తాజాగా తమ అమ్ములపొదిలోని మరో నూతన క్షిపణిని ఇరాన్ మీదకు ప్రయోగించాయి. ప్రపంచంలో ఆయుధాల తయారీరంగ దిగ్గజం లాక్‌హీడ్ మార్టిన్ ప్రత్యేకంగా అమెరికా బలగాల కోసం అభివృద్ధిచేసి ఇచ్చిన 'ప్రెసిషన్ స్ట్రైక్ మిసైల్(పీఆర్‌ఎస్‌ఎం) సైతం ఇప్పుడు ఇరాన్‌పై దాడులకు సిద్ధమైంది. యుద్ధంలో పీఆర్‌ఎస్‌ఎంను తొలిసారిగా ఉపయోగించినట్లు అమెరికా అధికారికంగా ధృవీకరించింది. "చరిత్రలోనే తొలిసారిగా దీర్ఘ శ్రేణి క్షిపణి పీఆర్‌ఎస్‌ఎంను ఇరాన్‌పై మొదలెట్టిన 'ఆపరేషన్ ఎపిక్ ఫ్యూరీ'లో ఉపయోగించాం. తీవ్రమైన దాడులను విజయవంతంగా పూర్తిచేసింది. క్షిపణుల సాయంతో శత్రుసేనలను ఎటూ పాలుపోకుండా చేస్తున్న మా సాయుధ బలగాల శక్తియుక్తులను చూసి గర్వపడకుండా ఉండలేకపోతున్నా"అని అమెరికా సెంట్రల్ కమాండ్ కమాండర్ అడ్మిరల్ బ్రాడ్ కూపర్ తన సామాజిక మాధ్యమ 'ఎక్స్'ఖాతాలో వ్యాఖ్యానించారు. క్షిపణి లాంచర్ అయిన హైమొబిలిటీ ఆర్టిలరీ రాకెట్ సిస్టమ్(హైమార్స్)ఎం142 నుంచి పీఆర్‌ఎస్‌ఎంను ప్రయోగించిన వీడియోను అమెరికా సెంట్రల్ కమాండ్ తన ఖాతాలో షేర్‌చేశారు.

### దాడిచేస్తే తప్పించుకోవడం కల్ల..

అమెరికాలోని మేరీల్యాండ్ కేంద్రంగా పనిచేసే లాక్‌హీడ్ మార్టిన్ సంస్థ 2023 డిసెంబర్‌లో ఈ రకం క్షిపణులను అమెరికా బలగాలను అప్పగించింది. కనిష్టంగా 60 కిలోమీటర్ల నుంచి గరిష్టంగా 500 కిలోమీటర్ల పరిధిలోని లక్ష్యాలను అత్యంత ఖచ్చితత్వంలో నాశనంచేయడం పీఆర్‌ఎస్‌ఎంల ప్రత్యేకత. రాకెట్లను ప్రయోగించే వాహనాలైన మల్టిపుల్ లాంచ్ రాకెట్ సిస్టమ్(ఎంఆర్‌ఎల్‌ఎస్)తోపాటు హైమొబిలిటీ ఆర్టిలరీ రాకెట్ సిస్టమ్(హైమార్స్)ల నుంచి క్షిపణిని ప్రయోగించవచ్చు. ముఖ్యంగా ఎంఎల్‌ఆర్‌ఎస్‌ఎం--270, హైమార్స్‌ఎం--142 వాహనాల మీద నుంచి కొత్త క్షిపణులను ఎంతో సులభంగా ప్రయోగించవచ్చు. దీని దాడి నుంచి తప్పించుకోవడం అసాధ్యం. క్షిపణిని ఇతర రకాల లాంచర్‌ల నుంచి సైతం ప్రయోగించవచ్చు. అత్యవసర సమయాల్లో ఎలాగైనా ఇతర లాంచర్‌ల నుంచి ప్రయోగించేందుకు వీలుగా 'ఓపెన్ సిస్టమ్ ఆర్కిటెక్చర్'విధానంలో దీనిని రూపొందించారు. వేర్వేరు ఇతర కంపెనీల లాంచర్ నుంచి ఎంతో వేగంగా దీనిని ప్రయోగించవచ్చు.

### అత్యంత సురక్షితం..


యుద్ధక్షేత్రాలకు తరలించే క్రమంలో పొరపాటున పేలిపోయే అవకాశమే ఉండదు. ప్రయోగించకముందే రవాణా సమయంలో పొరపాటున కిందపడినా, అగ్?నికి ఆహుతైనా, పదునైన వస్తువులు గుచ్చుకున్నా ఇది పేలదు. కేవలం ప్రయోగించాక ట్రిగ్గర్‌ను క్రియాశీలంచేశాక మాత్రమే భారీస్థాయిలో పేలిపోయి పెనువినాశనం సృష్టిస్తుంది. ఆర్మీ టాక్టికల్ మిసైల్ సిస్టమ్ (ఏటీఏసీఎం)గా పిలిచే దీర్ఘశ్రేణి పాత తరం ఎంజీఎం--140 బాలిస్టిక్ క్షిపణుల స్థానంలో కొత్త పీఆర్‌ఎస్‌ఎంలను తీసుకొచ్చారు. ఇవి గగనతలం నుంచి గగనతలానికి ప్రయోగించే క్షిపణులు. పాత క్షిపణుల పరిధి కేవలం 300 కిలోమీటర్లుకాగా కొత్త క్షిపణుల పరిధి 500 కిలోమీటర్లు. దీంతో పాత లాంచర్‌ల మీద నుంచే మరింత ఎక్కువ దూరాలకు బాలిస్టిక్ క్షిపణులను ప్రయోగించే వీలు చిక్కిందని అమెరికా ఆర్మీ అధికారులు చెప్పారు. దుబాయ్ సమీపంలోని రస్ అల్ ఖైమా సమీపంలోని మూసండం ద్వీపకల్పం ఇరాన్‌కు కేవలం 400 కిలోమీటర్ల దూరంలో ఉంది. అంతే పరిధితో పనిచేసే పీఆర్‌ఎస్‌ఎంలతో ఇరాన్‌పైకి నిరాటంకంగా దాడిచేయాలని అమెరికా భావిస్తోంది. రష్యాతో 1987లో కుదుర్చుకున్న మధ్య శ్రేణి అణ్వాస్త్రాల నిరోధక చట్టం అమల్లో ఉంటే పీఆర్‌ఎస్‌ఎస్‌ల వినియోగానికి అవరోధాలు ఎదురయ్యేవి. 2019లో ఈ ఒప్పందం నుంచి ట్రంప్ తప్పుకోవడంతో కొత్త క్షిపణుల తయారీ, వినియోగానికి అమెరికా తలుపులు బార్లా తెరిచిందని యుద్ధరంగ నిపుణులు చెబుతున్నారు.

# బిహార్‌లో 'జాతీయ' గీతం!



ఊహించని నిర్ణయాలతో తరచు అందరినీ ఆశ్చర్యపరిచే బిహార్ ముఖ్యమంత్రి నితీశ్ కుమార్ ఈసారి మాత్రం దిగ్భ్రాంతిలో ముంచెత్తారు. ముఖ్యమంత్రి పదవి నుంచి తప్పుకోవాలని నిర్ణయించుకుని గురువారం రాజ్యసభకు నామినేషన్ దాఖలు చేయటంతో జేడీ(యూ) అగ్రనాయకులే ఖిన్నులయ్యారు. వారికి కేవలం కొన్ని గంటలముందు మాత్రమే తెలిసింది మరి. పదేళ్లుగా తన పదునైన వ్యూహాలతో దేశంలో బీజేపీ ఎదుగుదలకు చక్రం తిప్పుతున్న కేంద్ర హోంమంత్రి అమిత్ షాయే ఈ ఊహించని పరిణామానికి కూడా బాధ్యులని మీడియా కథనాలు చెబుతున్నాయి. నాలుగు నెలల క్రితం జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో ఘనవిజయం సాధించి మరోసారి ముఖ్యమంత్రి పీఠం ఎక్కిన నితీశ్ వాస్తవానికి తన కుమారుడికి రాజ్యసభ అవకాశం ఇవ్వాలని నెల్లాళ్లుగా బీజేపీ అగ్రనేతలను అడుగుతూ వస్తున్నారు. తీరా ఆయన హఠాత్తుగా స్వరం మార్చారు. మధ్యమధ్య కొత్త పొత్తులతో జనం ముందుకెళ్తున్నా మెజారిటీ కాస్త అటూ ఇటూఅయింది తప్ప గత 20 సంవత్సరాలుగా ఆయనే ముఖ్యమంత్రిగా కొనసాగారు. తాను రాష్ట్రంలో ఉభయ సభలతోపాటు లోక్‌సభ సభ్యుడిగా కూడా పనిచేశాననీ, రాజ్యసభకు వెళ్లలేదన్న అసంతృప్తిని పోగొట్టుకోవటానికే తాజా నిర్ణయం తీసుకున్నాననీ ఆయన చెబుతున్న మాటల్ని మద్దతుదారులు విశ్వసించటం లేదు. పార్టీలో అంతఃకలహాలు, సహకరించని ఆరోగ్యం ఆయన తాజా నిర్ణయానికి కారణమన్న అభిప్రాయాలు కూడా ఉన్నాయి. బిహార్ రాజకీయాలపై నితీశ్ ముద్ర చెరగనిది. 1974 నాటి అవినీతి వ్యతిరేక ఉద్యమ నేతగా ముందుకొచ్చిన విద్యార్థి నాయకుల్లో నితీశ్ ఒకరు. 90వ దశకం నుంచీ రాష్ట్ర రాజకీయాల్లో ఆయనదే కీలక భూమిక. తనతోపాటు రాజకీయాల్లో అడుగుపెట్టిన లాలూ ప్రసాద్ యాదవ్, రాంవిలాస్ పాశ్వాన్‌లతో పోలిస్తే నితీశ్ వ్యూహ చతురత గలిగినవారు. అందుకే 'సామాజిక న్యాయ' రాజకీయాల ప్రభావం గణనీయంగా ఉన్న రాష్ట్రంలో చెప్పుకోదగ్గ సంఖ్యలో లేని కుర్మీ సామాజిక వర్గం నుంచి వచ్చినా అందరినీ ఆకట్టుకోగలిగారు. అత్యంత వెనుకబడిన కులాలకూ(ఈబీసీ), దళితుల్లో అట్టడుగు వర్గాలకూ పదవుల పంపకంలో ప్రాధాన్యమీయటంతోపాటు తన కుర్మీ సామాజిక వర్గాన్నీ, కుష్వాహాలనూ ఏకం చేశారు. ఆయన విజయాలకు ఈ సమీకరణాలొక్కటే కాదు... వాటితోపాటురాష్ట్రాన్ని అభివృద్ధి బాట పట్టించి 'మంచి పాలన' అందిస్తున్నా రన్న అభిప్రాయాన్ని ప్రజల్లో కలిగించగలిగారు. ఆయనకు 'సుశాసన్ బాబు' అనే పేరు వచ్చింది అందుకే! కూటమిలో జూనియర్ భాగస్వామిగా చేరినా, అచిరకాలంలోనే అగ్రభాగానికి ఎగబాకుతుందని బీజేపీపై ఇప్పటికే ముద్రపడింది. మహారాష్ట్రలో జరిగింది ఇదే. ఇప్పుడు బిహార్‌లోనూ ఇదే కొనసాగుతోంది. కేంద్రంలో ఎన్డీయే మనుగడకు జేడీ(యూ) మద్దతు తప్పనిసరైనా, రాష్ట్రంలో ఆ పార్టీ సారథ్యాన్ని తప్పించటం చిన్న విషయమేమీ కాదు. 2020 ఎన్నికల్లో తొలిసారి జేడీ(యూ)కు ఎదురుదెబ్బ తగిలింది. ఆ ఎన్నికల్లో బీజేపీ కన్నా తనకు అదనంగా ఒక్క స్థానమైనా కావాలని పట్టుబట్టి తీసుకున్న ఆ పార్టీకి తీరా 43 మాత్రమే లభించాయి. బీజేపీకి ఆ ఎన్నికల్లో వచ్చినవి 74. అందుకే సీఎం పదవి నిలుపుకోవటంపై సంశయం ఏర్పడి నితీశ్ మధ్యలో ఆర్జేడీ వైపు వెళ్లారు. ఆ చెలిమి ఎన్నాళ్లో కొనసాగలేదు. తిరిగి ఎన్డీయే గూటికి చేరారు. మొన్న నవంబర్‌లో జేడీ(యూ)కు 85 లభించగా, బీజేపీ గెల్చుకున్నవి 89. అధిక స్థానాలున్న పక్షంగా సీఎం పదవి అడగాల్సి ఉన్నా తాత్కాలికంగా బీజేపీ వెనక్కుతగ్గింది. అదును చూసి నాలుగు నెలల్లో సాధించింది. పార్టీకి ప్రధాన వనరైన మహిళలు, రైతులు బీజేపీ వైపు మొగ్గుతున్నారన్న సమాచారంతో జేడీ(యూ) నేతలు అప్రమత్తమవుతున్నట్టు కథనాలు వచ్చాయి. అందుకే ఇక ఆలస్యం చేయరాదని బీజేపీ భావించినట్టు కనబడుతోంది. నితీశ్ నిష్క్రమణ, బీజేపీ ఆగమనంతో బిహార్ రాజకీయాల్లో సోషలిస్టు నేపథ్యంగల ప్రాంతీయ పార్టీల పాత్ర కొడిగడుతుంది. రాజ్యసభకు వెళ్లినా బిహార్‌లో తన ముద్రఉంటుందని నితీశ్ చెబుతున్నా అది ఆచరణలో సాధ్యపడదు. ఒకటి నిజం -- ఇప్పటికీ బిహార్ నిరుపేద రాష్ట్రాల్లో ఒకటిగానే ఉంది. తన ఏలుబడిలో బీజేపీ దాని ముఖచిత్రాన్ని ఏ మేరకు మార్చగలదో వేచిచూడాలి.

# ఏఐ నాడకం.. అప్పుడొచ్చింది ఒక సందేహం!



ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ అన్ని రంగాల్లోనూ వేగంగా అభివృద్ధి చెందుతోంది. అయితే ఈ టెక్నాలజీపై ఎక్కువగా ఆధారపడటం వల్ల తన వ్యక్తిగత నైపుణ్యాలు తగ్గుతున్నాయేమో అనే అనుమానం కలుగుతోందని ఒక యంగ్ బ్యాక్‌ఎండ్ ఇంజనీర్ ఆందోళనల వ్యక్తం చేశారు. దీనికి సంబంధించిన ఒక పోస్ట్ కూడా సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది. టెక్ ప్రొఫెషనల్ 11 నెలలుగా బ్యాక్‌ఎండ్ ఇంజనీర్‌గా పనిచేస్తున్నాడు. తాను రోజువారీ ఆఫీస్ పనుల్లో ఎక్కువ భాగం ఏఐ టూల్స్ సహాయంతోనే పూర్తిచేస్తున్నాడు. ముఖ్యంగా కర్సర్ ఏఐ కోడ్ ఎడిటర్ - క్లాడ్ ఏఐ అసిస్టెంట్ వంటివి కోడ్ రాయడంలో, ప్రోగ్రాంలు రూపొందించడంలో మాత్రమే కాకుండా.. ఇతర సాంకేతిక పనులను పూర్తి చేయడంలో సహాయం చేస్తున్నాయి. ఈ టూల్స్ ఇచ్చిన సూచనల ప్రకారం పనులు పూర్తి చేస్తున్నానని అతను తెలిపాడు. ఇలాంటి సమయంలో అతనిలో ఒక సందేహం కలిగింది. సుమారు ఏడాదిగా పనిచేస్తున్నప్పటికీ.. నేను నిజంగా ఏమి నేర్చుకున్నాను. నేను ఇప్పటికే కొత్తగా ఉద్యోగంలో చేరిన వ్యక్తి మాదిరిగానే ఉన్నానని తన పోస్టులో పేర్కొన్నాడు. ఒకరోజు కర్సర్ ఏఐ సాంకేతిక సమస్య వల్ల పనిచేయకుండా పోయింది. అప్పుడు నేనే ఆ పనిని పూర్తి చేయాల్సి వచ్చింది. కానీ నేను ఏఐ సహాయం లేకుండా స్వతంత్రంగా పనిచేయలేకుండా పోతున్నానని, పని కష్టమవుతోందని వాపోయాడు. టెక్ రంగంలోకి ప్రవేశించడం తనకు అంత సులభం కాదని కూడా సోషల్ మీడియా పోస్టులో వివరించాడు. 2023లో గ్రాడ్యుయేషన్ పూర్తి చేసి.. అనేక ఇంటర్వ్యూలు విఫలమైన తర్వాత 2025లో ఉద్యోగం సంపాదించాడు. ఇప్పుడు ఏఐ ఉపయోగించకుండా.. చేయాల్సిన పని కష్టం అయితే.. ఉద్యోగం బహుశా పోవచ్చు కూడా. ఈ పోస్ట్ సోషల్ మీడియాలో వైరల్ కావడంతో పలువురు నెటిజన్లు కామెంట్స్ చేస్తున్నారు. కర్సర్ లేకుండా పని చేయడం కష్టమే అని కొందరు సీనియర్లు సరదాగా కామెంట్ చేశారు. ప్రస్తుతం ఏఐ ఉపయోగిస్తూ.. పని సులభంగా ఉందని సంబరపడిపోయే వారికి ఇదొక హెచ్చరిక అని ఇంకొందరు చెబుతున్నారు.

# ఏఐ ఆఫీసర్స్


ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ) మునుపెన్నడూ లేనివిధంగావైట్--కాలర్‌ఉద్యోగాలను తుడిచిపెట్టేస్తుందని టెక్ దిగ్గజాలు పదేపదే హెచ్చరిస్తున్నారు. ఈ భయాందోళనలు నిజమే అయినప్పటికీ ప్రముఖ ఆర్థిక సంస్థ మోర్గాన్ స్టాన్లీ విడుదల చేసిన నివేదిక భవిష్యత్తుపై స్పష్టమైన అంచనాను అందించింది. కృత్రిమ మేధ వల్ల అందరూ ముందస్తు పదవీ విరమణ చేయాల్సి వస్తుందని భావించాల్సిన అవసరం లేదని.. దానికి బదులుగా ఈ సాంకేతికత ఉద్యోగరంగ స్వరూపాన్ని మారుస్తుందని వెల్లడించింది. దీనివల్ల కొత్త తరం ఏఐ ఉద్యోగాలు పుట్టుకొస్తాయని, ఇందుకోసం ఉద్యోగులు తమ నైపుణ్యాలను మెరుగుపరుచుకోవాలని స్పష్టం చేసింది.

## మానవ శ్రమను భర్తీ చేయలేదు

కొన్ని రకాల ఉద్యోగాలు యాంత్రీకరణ (ఆటోమేషన్) అయినప్పటికీ మరికొన్ని ఏఐ తోడ్పాటుతో మెరుగుపడతాయి. అలాగే పూర్తిగా సరికొత్త ఉద్యోగ అవకాశాలు పుట్టుకొస్తాయని నివేదిక నొక్కి చెప్పింది. చారిత్రక పరిణామాలను చూస్తే.. 150 ఏళ్లుగా విద్యుదీకరణ నుంచి ఇంటర్నెట్ వరకు చోటుచేసుకున్న ప్రధాన సాంకేతిక మార్పులు శ్రామిక శక్తిని సమూలంగా మార్చాయే తప్ప మానవ శ్రమను ఎప్పుడూ పూర్తిగా భర్తీ చేయలేదని మోర్గాన్ స్టాన్లీ పరిశోధకులు చెబుతున్నారు. 1980ల్లో స్ప్రెడ్‌షీట్స్ ప్రాచుర్యంలోకి వచ్చినప్పుడు అవి బుక్‌కీపింగ్ క్లర్కుల అవసరాన్ని తగ్గించాయి. కానీ అదే సమయంలో మరింత సంక్లిష్టమైన పనులపై దృష్టి సారించడానికి అనలిస్టులకు సమయాన్ని ఆదా చేశాయి. ఆర్థిక రంగంలో సరికొత్త రకాల ఉద్యోగాలకు పునాది వేశాయని నివేదిక వివరించింది.

## ఏఐ నిపుణుల కొరత..

మ్యాన్‌పవర్ గ్రూప్ నిర్వహించిన గ్లోబల్ టాలెంట్ షార్టేజ్ సర్వే ప్రకారం.. భారత్‌లో నైపుణ్యం కలిగిన కార్మికుల కొరత ఈ ఏడాది విపరీతంగా పెరిగింది. దేశంలో ఈ కొరత రేటు 82% నమోదుకాగా, ప్రపంచ సగటు 72 శాతంగా ఉంది. ప్రపంచవ్యాప్తంగా ప్రతిభావంతుల కొరత ఎక్కువగా ఉన్న మార్కెట్లలో టాప్--4లో భారత్ నిలిచింది. మొదటిసారిగా సంప్రదాయ ఇంజనీరింగ్, ఐటీ నైపుణ్యాలను అధిగమించి ఏఐ సంబంధిత నిపుణులు దొరకడం కష్టతరంగా మారింది. ఏఐ లిటరసీ, ఏఐ మోడల్ డెవలప్‌మెంట్ అత్యంత అరుదైన నైపుణ్యాలుగా గుర్తించారు. ప్రపంచవ్యాప్తంగా 41 దేశాల నుంచి 39 వేలకుపైగా కంపెనీలు సర్వేలో పాలుపంచుకున్నాయి. ఇందులో భారత్ నుంచి 3,051 ఉన్నాయి. 'ఏఐ నైపుణ్యాల కోసం డిమాండ్ పెరుగుతోంది. అలా అని ఈ నూతన సాంకేతికత ఉద్యోగాలను భర్తీ



చేయడం లేదు. బదులుగా పని చేసే విధానాన్ని ప్రాథమికంగా మారుస్తోంది'అని నివేదిక తెలిపింది. భవిష్యత్తు సవాళ్లను ఎదుర్కోగల సంసిద్ధత కలిగిన నిపుణులను కంపెనీలు నియమించుకుంటున్నాయి.

## రానున్న రోజుల్లో..

నేషనల్ బ్యూరో ఆఫ్ ఎకనామిక్ రిసెర్చ్ నిర్వహించిన అధ్యయనం ప్రకారం.. ఏఐ ప్రభావం ప్రస్తుతం చాలా తక్కువగా ఉంది. అమెరికా, బ్రిటన్, జర్మనీ, ఆస్ట్రేలియా దేశాల్లోని దాదాపు 6 వేల మంది ఉన్నతస్థాయి అధికారులను పరిశోధకులు సర్వే చేశారు. మూడేళ్లలో 90 శాతానికి పైగా కంపెనీల ఉపాధి లేదా ఉత్పాదకత స్థాయిల్లో ఎటువంటి మార్పు రాలేదని గుర్తించారు. అలాగే కార్మికుల ఉత్పాదకతపైనా కృత్రిమ మేధ ప్రభావం ఏమీ లేదని 89% మంది నివేదించారు. ప్రస్తుత ప్రభావం స్వల్పంగా ఉన్నప్పటికీ, భవిష్యత్తులో పని ప్రదేశాల్లో ఏఐ తప్పకుండా సత్ఫలితాలను ఇస్తుందని ఈ సంస్థలు ఆశాభావంతో ఉన్నాయి. మూడేళ్లలో ఏఐ రాకతో ఉత్పాదకత 1.4%, ఉత్పత్తి 0.8% పెరుగుతుందని ఎగ్జిక్యూటివ్‌లు నమ్ముతున్నారు. 75% వ్యాపార సంస్థలు ఏదో ఒక రూపంలో కృత్రిమ మేధను ఉపయోగిస్తాయని భావిస్తున్నారు.

## ఎలాంటి ఉద్యోగాలంటే..

ఏఐ సాంకేతికతను అమలు, మార్గనిర్దేశం చేయడానికి కంపెనీలు ఎగ్జిక్యూటివ్ స్థాయి 'చీఫ్ ఏఐ ఆఫీసర్స్'ను నియమిస్తున్నాయి. డేటా నిబంధనలు, విధానాల పర్యవేక్షణ, సమాచార భద్రతపై దృష్టి సారించే 'ఏఐ గవర్నెన్స్' పాత్రకు ముఖ్యంగా ఆరోగ్య సంరక్షణ వంటి సున్నితమైన రంగాల్లో భారీ డిమాండ్ పెరగనుంది. వినియోగదారులకు సంబంధించిన రంగాల్లో ఏఐ పర్సనలైజేషన్ స్ట్రాటజిస్ట్, ఏఐ సప్లై--చైన్ అనలిస్ట్ వంటి కొత్త ఉద్యోగ ప్రొఫైల్స్ పుట్టుకురానున్నాయి. అదేవిధంగా పారిశ్రామిక రంగంలో ప్రెడిక్టివ్ మెయింటెనెన్స్ ఇంజనీర్స్, స్మార్ట్ గ్రిడ్ అనలిస్ట్ వంటి హోదాలు అందుబాటులోకి రావొచ్చు. సహజ భాషలను ఆధారంగా చేసుకుని కోడింగ్ టూల్స్ పెరగడం వల్ల ఐటీ రంగంలో హైబ్రిడ్ పాత్రల కొత్త శకం ప్రారంభం కావొచ్చని నివేదిక చెబుతోంది.

# 'త్రి'వర్ణ విజయం

## మూడోసారి టీ20 ప్రపంచకప్ ట్రోఫీ సొంతం

- టైటిల్ నిలబెట్టుకున్న తొలి జట్టుగా ఘనత
- ఫైనల్లో ఏకపక్ష విజయం
- 96 పరుగులతో న్యూజిలాండ్ చిత్తు
- చెలరేగిన సామ్సన్, ఇషాన్, అభిషేక్ శర్మ
- బుమ్రాకు 4, అక్షర్‌కు 3 వికెట్లు
- భారత్‌కు రూ. 27 కోట్ల 48 లక్షల ప్రైజ్‌మనీ సొంతం
- సామ్సన్ కొట్టిన సిక్స్‌లను కరిగే క్షణాలు కూడా కాసేపాగి వీక్షించినట్లు..
- అభిషేక్ బాదిన బౌండరీల్ని పదిలంగా దాచుకోవాలని మైదానం తలచినట్లు..
- ఇషాన్ ధనాధన్ అర్ధశతకానికి బంతి పెద్ద ఫ్యాన్ అయినట్లు...

అహ్మదాబాద్‌లో పరుచుకున్న 'పరుగుల' వెన్నెల యావత్ భారతాన్ని మురిపించింది. ఎందుకంటే ఈ ప్రపంచకప్ విజయం...దీని తాలూకు వచ్చే ఆనందం... ఓ పూటకే సరిపోదు.ఒక్క చోటికే పరిమితం కాదు. మొత్తం దేశాన్నే తమ క్రికెట్ అభిమాన ప్రవాహంలో ఉప్పొంగేలా చేసింది.ముచ్చటగా మూడోసారి ప్రపంచకప్‌ను ముద్దాడింది. 2019 వన్డే ప్రపంచకప్‌లో మనల్ని ఫైనల్ చేరకుండా సెమీస్‌లోనే వెళ్లగొట్టిన న్యూజిలాండ్ జట్టుకు... 2023 వన్డే ప్రపంచకప్ ఫైనల్లో మనగడ్డపై మనల్ని ముంచిన అహ్మదాబాద్ వేదికకు.. టీమిండియా రిటర్న్ గిఫ్ట్ ఇచ్చింది. 2026 టి20 ప్రపంచకప్‌లో భారత్ విజేతగానిలిచింది. డిఫెండింగ్ చాంపియన్‌గాకరీబియన్‌లో పట్టుకొచ్చిన టి20 ప్రపంచకప్‌ను సొంతగడ్డపైనా నిలబెట్టుకుంది. సెమీస్‌లోఇంగ్లండ్‌పై, ఇప్పుడు ఫైనల్లో న్యూజిలాండ్‌పై భారత బ్యాటింగ్ దళం గర్జించింది.

వందేమాతరం... వందేమాతరం... లక్ష మంది అభిమానులతో అహ్మదాబాద్ స్టేడియం హోరెత్తిపోయింది... ఇందులో రెండున్నరేళ్ల క్రితం ఇదే మైదానంలో గుండెకోతను అనుభవించిన వారు ఎంతో మంది ఉన్నారు. కానీ ఇప్పుడు అది గతం.. నాటి గాయానికి మందు రాసేలా సొంతగడ్డపై, ఫ్యాన్స్ సమక్షంలో భారత జట్టు టి20 ప్రపంచ కప్‌ను సగర్వంగా అందుకుంది. వరల్డ్ కప్ చరిత్రలో ఎవరికీ సాధ్యం కాని రీతిలో మూడో టైటిల్‌ను సొంతం చేసుకోవడంతో పాటు వరుసగా రెండోసారి ట్రోఫీని గెలుచుకున్న తొలి జట్టుగా ఘనత సాధించింది. రెండేళ్ల క్రితం విశ్వ విజేతగా నిలిచిన నాటి నుంచి ఏ రోజూ స్థాయి తగ్గకుండా అదే దూకుడు, జోరుతో ఆడిన టీమిండియా అదే తీవ్రతను కొనసాగిస్తూ టైటిల్ నిలబెట్టుకోవడం విశేషం. ఫైనల్లో న్యూజిలాండ్‌తో సమరం అంటే ముందుగా మనదే కొంత పైచేయిగా కనిపించింది... దానికి తగినట్లుగా ఆరంభం నుంచే టాప్--3 బ్యాటర్లు విరుచుకుపడ్డారు. సామ్సన్ తన ధాటిని కొనసాగించగా అభిషేక్ అసలు పోరులో తన సత్తాను ప్రదర్శించాడు. తోడుగా ఇషాన్ కిషన్ కూడా చెలరేగడంతో బౌండరీల విధ్వంసం సాగింది. ప్రతీ బంతీ బౌండరీ దాటుతుండగా భారత్ ఆట చూస్తే 300 స్కోరు ఖాయమనిపించింది. అక్కడి వరకు చేరకపోయినా 255 పరుగులతో మ్యాచ్‌ను శాసించే స్థితిలో టీమిండియా నిలిచింది. వరల్డ్ కప్ ఫైనల్లో ప్రత్యర్థి జట్టు వేదికపై ఛేదన ఎంత కష్టమో కివీస్‌కు తెలిసే సరికి మ్యాచ్ ముగిసిపోయింది... బుమ్రా, అక్షర్ బౌలింగ్‌తో ఆ జట్టు కునారిల్లింది. సంపూర్ణ ఆధిపత్యంతో టీమిండియా విశ్వ విజేతగా నిలిచింది. అభిషేక్ బౌలింగ్‌లో డఫీ కొట్టిన షాట్‌ను బౌండరీ వద్ద హైదరాబాదీ తిలక్ వర్మ అందుకోవడంతో అన్ని వైపుల నుంచి వేడుకలు మొదలయ్యాయి. గత టోర్నీ గెలుపు అనుభవాన్ని కొందరు మళ్లీ రుచి చూస్తే... తొలిసారి వరల్డ్ కప్ నెగ్గిన కుర్రాళ్ల ఆనందానికి అవధుల్లేవు... వరల్డ్ కప్ గెలిపించిన కెప్టెన్‌గా సూర్యకుమార్ చరిత్రకెక్కగా... గత వరల్డ్ కప్ విజేతలు కపిల్, ధోని, రోహిత్ శర్మ గ్యాలరీ నుంచి అభినందిస్తుండగా టీమిండియా ఆటగాళ్లంతా మైదానంలో మువ్వన్నెల జెండాతో సంబరాలు చేసుకున్నారు. అహ్మదాబాద్: సూర్యకుమార్ యాదవ్ సారథ్యంలోని భారత జట్టు టి20 వరల్డ్ కప్‌లో విజేతగా నిలిచింది. గతంలో 2007, 2024లో టైటిల్ సాధించిన టీమిండియా ఇప్పుడు మూడోసారి ట్రోఫీని అందుకోవడం విశేషం. ఆదివారం నరేంద్ర మోదీ స్టేడియంలో ఏకపక్షంగా జరిగిన ఫైనల్లో భారత్ 96 పరుగుల తేడాతో న్యూజిలాండ్‌ను చిత్తు చేసింది. టాస్ గెలిచిన కివీస్ ఫీల్డింగ్ ఎంచుకోగా... ముందుగా బ్యాటింగ్‌కు దిగిన భారత్ 20 ఓవర్లలో 5 వికెట్ల నష్టానికి 255 పరుగులు చేసింది.

సంజు సామ్సన్ (46 బంతుల్లో 89; 5 ఫోర్లు, 8 సిక్స్‌లు), ఇషాన్ కిషన్ (25 బంతుల్లో 54; 4 ఫోర్లు, 4 సిక్స్‌లు), అభిషేక్ శర్మ (21 బంతుల్లో 52; 6 ఫోర్లు, 3 సిక్స్‌లు) అర్ధ సెంచరీలతో రాణించారు. అనంతరం న్యూజిలాండ్ 19 ఓవర్లలో 159 పరుగులకే కుప్పకూలింది. టిమ్ సీఫెర్ట్ (26 బంతుల్లో 52; 2 ఫోర్లు, 5 సిక్స్‌లు), సాంట్నర్ (35 బంతుల్లో 43; 3 ఫోర్లు, 2 సిక్స్‌లు) మినహా అంతా విఫలమయ్యారు. 'ప్లేయర్ ఆఫ్ ద మ్యాచ్' జస్‌ప్రీత్ బుమ్రా (4/15), అక్షర్ పటేల్ (3/27) న్యూజిలాండ్‌ను దెబ్బ తీశారు. విజేతగా నిలిచిన భారత జట్టుకు రూ. 27 కోట్ల 48 లక్షల ప్రైజ్‌మనీ దక్కింది.

## ధనాధన్ దూకుడు...

తొలి ఓవర్లో 7 పరుగులు, రెండో ఓవర్లో 5 పరుగులు... ఇంత వరకు భారత్ కాస్త జాగ్రత్త పడింది. డఫీ వేసిన మూడో ఓవర్‌తో మొదలైన బ్యాటింగ్ విధ్వంసం చివరి ఓవర్ వరకు సాగింది. టాప్--3 బ్యాటర్లంతా ఒకరితో మరొకరు పోటీ పడి కివీస్ పనిపట్టారు. ఫెర్గూసన్ ఓవర్లో అభిషేక్, సామ్సన్ కలిసి 2 ఫోర్లు, 2 సిక్స్‌లు కొట్టడంతో 24 పరుగులు వచ్చాయి. హెన్రీ ఓవర్లో ఇద్దరూ చెరో సిక్సర్ బాదగా, డఫీ ఓవర్లో అభిషేక్ 3 ఫోర్లు, సిక్స్ కొట్టడంతో పవర్‌ప్లే ముగిసేసరికి స్కోరు 92 పరుగులకు చేరింది. 18 బంతుల్లో అర్ధ సెంచరీ పూర్తి చేసుకున్న వెంటనే అభిషేక్ వెనుదిరిగినా, కిషన్ వచ్చి అదే జోరును కొనసాగించాడు. 33 బంతుల్లో సామ్సన్ హాఫ్ సెంచరీని అందుకున్నాడు. ఆ తర్వాత ఫెర్గూసన్ ఓవర్లో సామ్సన్ వరుసగా 2 సిక్స్‌లు బాదగా, కిషన్ మరో సిక్స్ కొట్టాడు. రచిన్ వేసిన 14వ ఓవర్లోనైతే సామ్సన్ వరుసగా 6, 6, 6తో చెలరేగిపోగా, కిషన్ కూడా 23 బంతుల్లోనే అర్ధ సెంచరీని చేరుకున్నాడు. అయితే ఎట్టకేలకు తర్వాతి 16--19 వరకు నాలుగు ఓవర్ల పాటు భారత్‌ను కట్టడి చేయడంలో కివీస్ సఫలమైంది. నీషమ్ వేసిన ఒకే ఓవర్లో సామ్సన్, కిషన్, సూర్యకుమార్ (0) అవుట్ కాగా... పాండ్యా (18)ను



హెన్రీ అవుట్ చేశాడు. ఈ నాలుగు ఓవర్లలో కలిపి 28 పరుగులే వచ్చాయి. అయితే నీషమ్ వేసిన చివరి ఓవర్లో దూబే (8 బంతుల్లో 26 నాటౌట్; 3 ఫోర్లు, 2 సిక్స్‌లు) చెలరేగిపోయాడు. దాంతో స్కోరు 250 దాటింది.


## సీఫెర్ట్ మినహా...

తమ జట్టుకు శుభారంభం అందించడంలో కివీస్ ఓపెనర్లు విఫలమయ్యారు. పాండ్యా ఓవర్లో 2 సిక్స్‌లు, 2 ఫోర్లు బాది సీఫెర్ట్ జోరు ప్రదర్శించినా... మరోవైపు జట్టు వరుసగా వికెట్లు కోల్పోయింది. 4 బంతుల వ్యవధిలో అలెన్ (9), రచిన్(1) అవుట్ కాగా, ఫిలిప్స్‌ను (5) అక్షర్ బౌల్డ్ చేశాడు. పవర్‌ప్లేలో జట్టు 52 పరుగులు చేయగలిగింది. వరుణ్ ఓవర్లో 2 సిక్స్‌లతో 23 బంతుల్లో సీఫెర్ట్ హాఫ్ సెంచరీ పూర్తయింది. అయితే నాలుగు బంతుల వ్యవధిలో చాప్‌మన్ (3), సీఫెర్ట్‌లు వెనుదిరగడంతో సగం టీమ్ పెవిలియన్ చేరింది. మిచెల్ (17), సాంట్నర్ కొద్దిసేపు పోరాడగలిగారు. అయితే బుమ్రా అద్భుత బంతితో సాంట్నర్‌ను అవుట్ చేయడంతో కివీస్ ఓటమి లాంఛనమే అయింది.

## స్కోరు వివరాలు

భారత్ ఇన్నింగ్స్: సామ్సన్ (సి) (సబ్) మెక్‌కోన్‌కీ (బి) నీషమ్ 89; అభిషేక్ (సి) సీఫెర్ట్ (బి) రచిన్ 52; ఇషాన్ కిషన్ (సి) చాప్‌మన్ (బి) నీషమ్ 54; పాండ్యా (సి) సాంట్నర్ (బి) హెన్రీ 18; సూర్యకుమార్ (సి) రచిన్ (బి) నీషమ్ 0; తిలక్ (నాటౌట్) 8; దూబే (నాటౌట్) 26; ఎక్స్‌ట్రాలు 8; మొత్తం (20 ఓవర్లలో 5 వికెట్లకు) 255. వికెట్ల పతనం: 1-98, 2-203, 3-204, 4-204, 5-226. బౌలింగ్: హెన్రీ 4-0-49-1, ఫిలిప్స్ 1-0-5-0, డఫీ 3-0-42-0, ఫెర్గూసన్ 2-0-48-0, సాంట్నర్ 4-0-33-0, రచిన్ రవీంద్ర 2-0-32-1, నీషమ్ 4-0-46-3.

# 'కోడ్ అదిరింది.. లాజిక్ అడగ్గానే ఫ్యూజులు అవుట్'



సాఫ్ట్‌వేర్ రంగంలో ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ విప్లవం సృష్టిస్తోంది. సంక్లిష్టమైన కోడింగ్‌ను నిమిషాల్లో పూర్తి చేస్తూ, డెవలపర్ల పనిని మరింత సులభతరం చేస్తోంది. అయితే ఇదే ఏఐపై అతిగా ఆధారపడటం వల్ల తలెత్తుతున్న పరిణామాలు ఇప్పుడు ఐటీ వర్గాల్లో హాట్ టాపిక్‌గా మారాయి. తాజాగా ఒక సాఫ్ట్‌వేర్ ఇంజనీర్ తాను రాసిన (ఏఐ సాయంతో) కోడ్‌ను వివరించలేక తోటి ఉద్యోగుల ముందు అభాసుపాలైన ఘటన వెలుగులోకి వచ్చింది. సాధారణంగా సాఫ్ట్‌వేర్ కంపెనీల్లో డెవలపర్లు తాము రాసిన కోడ్‌ను రివ్యూ కోసం 'పుల్ రిక్వెస్ట్' రూపంలో సమర్పిస్తుంటారు. ఈ క్రమంలోనే ఒక ప్రముఖ టెక్ కంపెనీకి చెందిన డెవలపర్ ఒక ఫంక్షన్‌కు సంబంధించిన కోడ్‌ను తన టీమ్ లీడర్‌కు పంపాడు. ఆ కోడ్ అద్భుతంగా పని చేస్తోంది. ఎటువంటి ఎర్రర్స్ లేవు. అయితే ఆ కోడ్ వెనుక ఉన్న లాజిక్‌ను వివరించాల్సిందిగా సీనియర్ ఎడిటర్ కోరడంతో అసలు విషయం బయటపడింది. ఆ డెవలపర్ నుంచి ఎటువంటి సమాధానం రాలేదు. నిశ్శబ్దం రాజ్యమేలింది. చివరకు తల దించుకుని తాను ఆ కోడ్‌ను 'క్లాడ్' అనే ఏఐ టూల్ నుంచి నేరుగా కాపీ-పేస్ట్ చేశానని తెలిపాడు. ఈ ఉదంతాన్ని సదరు టీమ్ లీడర్ 'ఎక్స్' వేదికగా పంచుకోవడంతో ఇది కాస్తా వైరల్‌గా మారింది. 'అతనికి కోడింగ్ రాదని కాదు.. కానీ తాను స్వయంగా రాయకపోవడం వల్ల అందులోని లాజిక్‌ను విశ్లేషించలేకపోయాడు. ఏఐ ఇచ్చింది.. పంపేశాడు.. అంతే!' అంటూ ఆమె పేర్కొన్నారు. ప్రస్తుతం 50 శాతం కంటే ఎక్కువ పుల్ రిక్వెస్టుల్లో ఏఐ ప్రమేయం ఉంటోందని పరిశ్రమ వర్గాలు అంటున్నాయి. స్టాక్ ఓవర్‌ఫ్లో వంటి వెబ్‌సైట్ల నుంచి గతంలో కోడ్ తీసుకునేవారని, కానీ అప్పట్లో కనీసం ఆ కోడ్ ఎలా పనిచేస్తుందో అర్థం చేసుకునే ప్రయత్నం చేసేవారని సీనియర్లు గుర్తుచేస్తున్నారు. ఇప్పుడు ఏఐ టూల్స్ నేరుగా పరిష్కారాన్ని అందిస్తుండటంతో, యువ డెవలపర్లు మౌలిక సూత్రాలను విస్మరిస్తున్నారనే ఆందోళన వ్యక్తమవుతోంది. కోడ్ పని చేస్తే చాలు, అది ఎలా ఉన్నదనేది ముఖ్యం కాదు అనే ధోరణి భవిష్యత్తులో సాఫ్ట్‌వేర్ మెయింటెనెన్స్‌లో తీవ్ర ఇబ్బందులకు దారితీస్తుందని నిపుణులు హెచ్చరిస్తున్నారు. ఏఐని ఒక సహాయకారిగా చూడాలే తప్ప, అది ఇచ్చే సమాచారాన్ని కళ్లు మూసుకుని వాడటం వృత్తిపరమైన ఎదుగుదలకు ఆటంకమని టెక్ నిపుణులు సూచిస్తున్నారు.

### పేట 4వ అంబేద్కర్ జాతర నూతన కమిటీ ఎన్నిక

# నూతన అధ్యక్షులు యు మహేష్



నారాయణపేట మార్చి 9:(లోకల్ గైడ్ ):నారాయణపేట జిల్లా కేంద్రం లో ప్రతి సంవత్సరం నిర్వ హించే అంబేద్కర్ జాతర కోసం 2026 సంవత్సరానికి గాను 4వ అంబేద్కర్ జాతర నూతన కమిటీని ఏర్పాటు చేశారు. జాతర కార్యక్రమా లను సమర్థవంతంగా నిర్వహించేందుకు కమిటీ సభ్యులను ఎన్నుకున్నారు.నూతన కమిటీ అధ్యక్షుడిగా యు. మహేష్ ఎన్నిక కాగా, ఉపాధ్యక్షులుగా గడ్డం కృష్ణయ్య (మక్తల్), రవి, నర్సిములు, రాజు, చిన్ని కృష్ణలు ఎన్నికయ్యారు. ప్రధాన కార్యదర్శిగా టీ మాధవ్, ఆడికే చిన్నయ్య , బాధ్యతలు చేపట్టారు.సహాయ కార్యదర్శులుగా నారాయణ, మాగనూర్ కృష్ణ, గోపాల్, సింగారం హన్మంతు, లక్ష్మణ్‌నాయక్ ,కె కృష్ణయ్య ,లుఎంపికయ్యారుకోశాధికారులుగా చంటి, హన్మంతు ఎన్నికయ్యారు. గౌరవ అధ్యక్షులుగా భరత్, వడ్డెప్ప, గ్యాంగ్ హన్మంతు, గజలప్పలను ఎంపిక చేశా రు.ప్రచార కార్యదర్శులుగా అశోక్ చక్రవర్తి, తేజ కృష్ణ, ధర్మేంద్రనియమితులయ్యారు. సోషల్ మీడియా బాధ్య తలను సల్లా వెంకటేష్‌కు అప్పగించగా, ప్రింట్ మీడి యా విభాగంలో బొర్రా బాల్ రాజ్, హన్మంతు, సోఫి, లిం గం పనిచేయనున్నారు.మహిళా విభాగం అధ్యక్షు రాలిగా పి. ఈశ్వరమ్మ, ఉపాధ్యక్షురాలిగా అన్న మ్మతో పాటు పద్మ, అనిత, సాయి లక్ష్మిలను నియమిం చారు. మహిళా విభాగం ప్రధాన కార్యదర్శిగాహాజమ్మ, సహాయ కార్యదర్శులుగా రూపిక, నవీనలను ఎన్నుకు న్నారు. కోశాధికారిగా నాగ మ్మ బాధ్యతలు చేపట్టారు.జాతరను ఘనంగా నిర్వ హించేందుకు కమిటీ సభ్య లు కృషి చేస్తామనితెలిపారు.

## రాష్ట్ర స్థాయిలో పథకాలు సాదించాలి : రమణ



నారాయణపేట మార్చి 9(లోకల్ గైడ్ ): అథ్లెటిక్స్ లో బాగా రాణించి రాష్ట్ర స్థాయిలో పథకాలు సాధించాలని అథ్లెటిక్స్ అసోసియేషన్ కార్యదర్శి రమణ అన్నారు.సోమవారంనారాయణపేట మినీ స్టేడి యంలో నిర్వహించిన 3 వ జిల్లా స్థాయి కార్నివలి రిలే అథ్లెటిక్స్ పోటీలను జెండా ఊపి పట్టణ బీజేపీ పట్టణ అధ్యక్షులు పోషల్ వినోద్, కాంగ్రెస్ నాయకులు వెంక టేష్ గౌడ్ ప్రారంబించారు.ఈ సందర్భంగా అథ్లెటిక్స్ అసోసి యేషన్ కార్యదర్శి రమణ మాట్లాడుతూ జిల్లా స్థాయిలో గెలుపొందిన క్రీడాకారులు ఈ నెల 15 న హన్మకొండలో జరగబోయే రాష్ట్ర స్థాయి పోటీలలో పథ కాలు సాదించి జిల్లాకు మంచి పేరు తీసుకురావా లన్నారు. ఈ కార్యక్రమంలో పీడీ బీరప్ప, అక్తర్ పాషా, సత్యం తదితరులు పాల్గొ న్నారు.

## ప్రజలు సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలి: సీఐ శివశంకర్



నారాయణపేట మార్చి 9(లోకల్ గైడ్ ): సైబర్ నేరాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని నారాయణపేట సి ఐ శివశంకర్తెలిపారు.సోమవారంనారాయణపేట రూరల్ పోలీస్ స్టేషన్ పరిధిలోని అప్పక్పల్లి గ్రామంలో ప్రజలకు సైబర్ నేరాలు, మత్తు పదా ర్థాల నివారణ, దొంగతనాల నివారణపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సీఐ శివ శంకర్ మాట్లాడుతూ ప్రస్తు తం రోజురోజుకు సైబర్ నేరాలు పెరుగుతున్నాయని, అపరిచిత వ్యక్తుల నుండి వచ్చే ఫోన్ కాల్స్, ఓటీపీలు, బ్యాంకు వివరాలు ఎవరితోనూ పంచుకోవద్దని సూచించారు. బ్యాంకు అధికారులు లేదా ఇతర సంస్థల పేరుతో కాల్ చేసి డబ్బులు మోసం చేసే ఘటనలు ఎక్కువగా జరుగుతున్నందున ప్రజలు జాగ్రత్తగా ఉండాలని తెలిపారు. ఏవైనా సైబర్ మోసాలు జరిగితే నేరం జరిగిందని తెలిసిన మొదటి గంట లోపల (గోల్డెన్ అవర్) లో వెంటనే 1930 హెల్ప్‌లైన్ లేదా డయల్ 100 లేదా లోకల్ పోలీస్ స్టేషన్‌కు సమాచారం ఇవ్వాలని సూచించారు.అలాగే యువత మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని, గంజాయి వంటి నిషేధిత పదార్థాల వినియోగం, రవాణాపై పోలీసులు కఠిన చర్యలు తీసుకుంటారని హెచ్చరిం చారు. గ్రామాల్లో అనుమా నాస్పద వ్యక్తులు కనిపిం చినా, దొంగతనాలకు అవకాశం ఉన్న పరిస్థితులు ఉన్నా వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలని ప్రజలకు సూచించారు.గ్రామాల్లో శాంతి భద్రతలు కాపాడటంలో ప్రజల సహకారం ఎంతో ముఖ్య మని, పోలీసులతో కలిసి పనిచేస్తే నేరాలను తగ్గిం చవచ్చని తెలిపారు.ఈ కార్యక్రమంలో రూరల్ ఎస్సై రాముడు, పోలీసు సిబ్బంది, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## అభివృద్ధి పనులను కొనసాగిస్తూ పెండింగ్ ఫైళ్లను త్వరగా పూర్తి చేయండి -కలెక్టర్ సి. నారాయణ రెడ్డి.



రంగారెడ్డి జిల్లా బ్యూరో, ( లోకల్ గైడ్ ): ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రజాపాలన – ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా అభివృద్ధి పనులను కొనసాగిస్తూ కార్యాలయాలలో పెండింగ్ ఫైళ్లను వెంటనే పరిష్కరించాలని రంగారెడ్డి జిల్లా కలెక్టర్ సి.నారాయణ రెడ్డి అధికారులను ఆదేశించారు. సోమవారం జిల్లాలోని శంషాబాద్ మున్సిపల్ పరిధిలో చేపట్టిన ప్రజాపాలన – ప్రగతి ప్రణాళిక కార్యక్రమాన్ని జిల్లా కలెక్టర్ సి.నారాయణ రెడ్డి పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ శంషాబాద్ లోని మున్సిపల్ కమ్యూనిటి హాల్ ను, బస్తి దవాఖాను సందర్శించి ప్రజాపాలన – ప్రగతి ప్రణాళికలో భాగంగా అక్కడ చేపట్టిన పనులను పరిశీలించారు. బస్తీ దవాఖానకు వచ్చే వారికి అందిస్తున్న వైద్యం వివరాలు, మందుల వివరాలు డాక్టర్లను, సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. బస్తీ దవాఖానలో చేస్తున్న రక్త పరీక్షలు, అందిస్తున్న వైద్య సేవలపై దవాఖానకు వచ్చిన వారిని అడిగి తెలుసుకున్నారు. పరీక్షలు నిర్వహించిన వివరాలు రిజిస్టర్ నందు నమోదు చేస్తున్న విధానాన్ని పరిశీలించారు. వివరాల నమోదులో ఎలాంటి పొరపాట్లు జరగకుండా జాగ్రతగా నిర్వహించాలని సూచించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జూన్ 12వ తేదీ వరకు ప్రజాపాలన – ప్రగతి ప్రణాళిక కార్యక్రమాన్ని క్షేత్రస్థాయిలో సమర్థవంతంగా అమలు చేయాలని తెలిపారు. గ్రామ, మండల, నియోజకవర్గ, జిల్లా స్థాయిలలో 99 రోజుల పాటు కార్యచరణ అమలు చేయాలని, పారిశుధ్యం పై ప్రత్యేక దృష్టి సారించాలని, ప్రభుత్వ కార్యాలయాలలో పెండింగ్ లో ఉన్న ఫైళ్లను పూర్తిగా పరిష్కరించాలని తెలిపారు. ప్రభుత్వ శాఖల అధికారులు వారి పరిధిలోని అంశాలపై ప్రణాళికలు సిద్ధం చేసి దశల వారీగా పూర్తి చేయాలని తెలిపారు. జిల్లాలోని ప్రతి కార్యాలయంలో ప్రజపాలన ప్రగతి ప్రణాళిక పనులు పక్కాగా అమలు చేయాలని, పరిసరాలు పరిశుభ్రంగా ఉండేలా చూడాలని, ప్రతి కార్యాలయంలో అవసరమైన చోట ఏమైనా మరమ్మత్తులు,పెయింటింగ్ పనులు ఉంటే పూర్తి చేయాలని, ఎక్కడ ఎలాంటి నిర్లక్ష్యానికి తావులేకుండా ప్రతి ఒక్కరూ బాధ్యతగా పని చేయాలని సూచించారు. రోజు వారీగా సేకరించిన తడి, పొడి చెత్తను సెక్రిగేషన్ కేంద్రాలకు తరలించాలని, నీటి నిల్వలు లేకుండా, దోమలు పెరగకుండా తగు జాగ్రత్తలు చేపట్టాలని సూచించారు. కలెక్టర్ వెంట శంషాబాద్ మున్సిపల్ జోనల్ కమిషనర్ చంద్రకళ, రాజేందర్ నగర్ ఆర్డీఓ వెంకట్ రెడ్డి, శంషాబాద్ మున్సిపల్ కమిషనర్ సుమన్ రావు, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి లలితా దేవి, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.



# మహిళా శక్తి అనంతం బిజెపి రాష్ట్ర ఉపా ధ్యక్షులు కళ్యాణ్




నారాయణపేట మార్చి 9:(లోకల్ గైడ్ ): సృష్టికి మూలం మహిళ అని భారతీయ జనతా పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షులు డాక్టర్ కళ్యాణ నాయక్ అన్నారు. మహి ళలను గౌరవించడం భారతీయ సంప్రదాయమని పేర్కొన్నారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవం పురస్కరించుకొని నవ యువత యువజన సంఘం ఆధ్వర్యంలో కోటకొండలో ఘనంగా కార్యక్రమం నిర్వహించారు. సోమవారం గ్రామ పంచాయతీ కార్యాలయం ఎదుట గల స్వామి వివేకానంద విగ్రహానికి పూలమాలలు వేసి, మహిళా దినోత్సవాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా గ్రామంలో నూతనంగా ఎన్నికైన మహిళ ప్రజాప్రతినిధులను ప్రత్యేకంగా సత్కరించారు. పూలమాల వేసి, శాలువాతో సత్కరించి, మిఠాయిలు తినిపించి, పూల వర్షం కురిపించారు. రాజకీయ పార్టీలకు అతీతంగా అన్ని రాజకీయ పార్టీల ప్రజాప్రతినిధులు హాజరయ్యారు. ముఖ్యంగా కోటకొండ సర్పంచ్ వెంకట రాములు గౌడ్, పరిసర గ్రామాలైన అభంగాపూర్ సర్పంచ్ రవి, తిరుమలపూర్ సర్పంచ్ లక్ష్మయ్య ,బొమ్మను పాడు సర్పంచ్ రాజు, ఊటుకుంట తండా సర్పంచ్ వెంకట్ నాయక్ కార్యక్రమానికి హాజరయ్యారు. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన సర్పంచులను కూడా నవ యువత నాయకులు ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా బిజెపి రాష్ట్ర ఉపాధ్యక్షులు కళ్యాణ్ మాట్లాడుతూ . మహిళల స్వావలంబన కోసం, మహిళల ఆత్మగౌరవం కోసం ప్రధాని నరేంద్ర మోడీ కృషి చేస్తున్నారని చెప్పారు. దేశ స్వాతంత్రానంతరం చట్టసభలలో మహిళలకు 33% రిజర్వేషన్ అమలు చేసిన ఘనత నరేంద్ర మోడీని వివరించారు. భారత ఇతిహాసాలలో సైతం మహిళల స్థానం అగ్రగామి అని, మహిళలు లేనిదే సృష్టి లేదని వివరించారు. మహిళా అభ్యున్నతి కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలన్నారు. రాజకీయాలతో పాటు నేడు సమాజంలో వస్తున్న అనేక విభిన్న రంగాలలో కూడా ప్రతిభ చూపి మహిళలు రాణించాలన్నారు. వంటింటికే పరిమితం కాకుండా, ఆకాశంలో సగం అని చెప్పారు. పురుషులకు పోటీగా అన్ని రంగాలలో కూడా దీటుగా పనిచేస్తున్న మహిళలను ప్రోత్సహిస్తేనే కుటుంబ అభివృద్ధి సాధ్యమని అన్నారు. మహిళల సహకారం లేనిదే సమాజం ముందుకు సాగదని, ప్రతి పురుషుడి విజయం వెనకాల ఒక మహిళ ఉంటుందన్నారు. తల్లిగా, భార్యగా, గృహిణిగా తన కర్తవ్యాన్ని నిర్వర్తిస్తుందని చెప్పారు. అనంతరం భారతీయ జనతా పార్టీ సంగారెడ్డి జిల్లా ఇన్చార్జ్, నారాయణపేట జిల్లా మాజీ అధ్యక్షులు పగడాకుల శ్రీనివాసులు మాట్లాడుతూ.. సరిగ్గా ఆరు సంవత్సరాల క్రితం కోటకొండలో మార్చి 8, 2020 తేదీన స్వామి వివేకానంద విగ్రహం ప్రారంభించడం ఒక చరిత్ర అని చెప్పారు. అది శు భదినము అని, కోటకొండ గ్రామంలో అంతటి బహిరంగ సభ, అంతటి వేడుక కనివిని ఎరుగని స్థాయిలో నిర్వహించడం నవ యువత నాయకుల గొప్పతనం అని కొనియాడారు. అప్పటి హిమాచల్ ప్రదేశ్ గవర్నర్ బండారు దత్తాత్రేయ చేత స్వామి వివేకానంద విగ్రహాన్ని ఆవిష్కరించడం కోటకొండలో మరుపురాని, తిరుగురాని మహోన్నత అద్భుత ఘట్టం అని గుర్తు చేశారు. దాని గురించి ఎన్ని సార్లు చెప్పుకున్నా, ఎంత చెప్పుకున్నా ఆత్మవిశ్వాసం పెరుగుతుందని చెప్పారు. నాటి మధుర స్మృతులు నిలిచే ఉంటాయన్నారు. ఎటువంటి రాజకీయ నాయకుల సహకారం లేకున్నప్పటికీ, కార్యక్రమాన్ని న భూతో న భవిష్యత్ అనే రీతిలో తీర్చిదిద్దడం యువతకు స్ఫూర్తిదాయకమని అన్నారు. అదేవిధంగా విగ్రహాన్ని ఆవిష్కరించిన రోజే తాను నారాయణపేట జిల్లా బిజెపి అధ్యక్షుడిగా బాధ్యతలు స్వీకరించడం నా అదృష్టమని అన్నారు. విగ్రహ ఆవిష్కరణకు, పార్టీలో తన బాధ్యతలకు అవినాభావ సంబంధం ఉందని ఆనందం వ్యక్తం చేశారు.

### నికార్సైన కార్యకర్తకే బిజెపి జిల్లా అధ్యక్ష బాధ్యత : బాలస్వామి

నిజమైన, నికార్సైన సిద్ధాంతంతో స్వామి వివేకానంద సిద్ధాంతాన్ని ఆచరించడం వల్లే నారాయణపేట తొలి బీజేపీ జిల్లా అధ్యక్ష బాధ్యత చేపట్టినట్లు పగడాకుల శ్రీనివాస్ ని నవ యువత వ్యవస్థాపక అధ్యక్షులు బాలస్వామి ప్రశంసించారు. ఒక మహాకార్యం సఫలీకృతం కావాలంటే భగవంతుడి ఆశీర్వాదం ఉండాలని, అదేవిధంగా కల్మషం లేని మనస్తత్వం కలిగి ఉండాలన్నారు. రామాయణ మహాభారతాలలో కూడా పాండవులకు, శ్రీరాముడికి ఇబ్బందులు తప్పలేదని అన్నారు .కానీ, ఇబ్బందులు పెట్టిన వారు కాలగర్భంలో కలిసిపోయారని, కష్టాలు పడ్డ పాండవులు, రాముడు చరిత్రలో దేవుళ్ళుగా మిగిలిపోయారని చెప్పారు. దేవతలకు సైతం రాక్షసుల వల్ల ఇబ్బందులు కలిగాయని, అమృతం చిలుకుతున్న సందర్భంలో రాక్షసుల బెడద తప్పలేదని చరిత్ర ఉదహరించారు. అంతిమంగా ఏ చరిత్ర చూసుకున్న కూడా మంచి వాళ్లకు ఇబ్బందులు తప్ప లేదన్నారు. చరిత్ర సృష్టించడం నవ యువత యువజన సంఘం లక్ష్మని, రాబోవు రోజులలో కోటకొండలో చెరిగిపోని శాశ్వతమైన పనులు కూడా చేపట్టేందుకు ముందుంటామన్నారు. తమ కార్యంలో ఎవరిని కాపీ కొట్టలేమని, నకిలీ పనులు అసలే చేయలేమని బాలస్వామి ఘాటుగా స్పందించారు. మంచితనం చేతకానితనం కాదని స్పష్టం చేశారు. నవ యువత అంటే చరిత్రకు ఆధ్యులం..బాధ్యులం అని బాలస్వామి స్పష్టం చేశారు. రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ కోటకొండ సీనియర్ నాయకులు స్రుతి కిషన్ రావు గారు మాట్లాడుతూ ధర్మకార్యంలో యువత ముందుకు సాగాలన్నారు. క్రమశిక్షణ గల కార్యకర్తలు విద్యార్థులతోనే ఊరు దేశం బాగుపడుతుందని చెప్పారు. అంతకుముందు స్వామి వివేకానంద విగ్రహానికి పూలమాలవేసి, కొబ్బరికాయలు కొట్టి అంజలి ఘటించారు. కార్యక్రమంలో నవ యువత యువజన సంఘం నాయకులు పగుడాకుల రవి,ఎంగలి సిద్దు, చర్లపల్లి అంజి, కమ్మరి మహేష్, చెవుల రవి , డాక్టర్ సురేందర్, ఎంగలి నవీన్, చుక్క గోవిందు, చుక్క రాజు, సాకలి రామకృష్ణ, కావలి నరసింహులు, కంచె కుమార్, వేపూరు కాంతు రెడ్డి, చుక్క ఆశప్ప, గ్రామ పెద్దలు పాల్గొన్నారు

## మున్సిపల్ చైర్మన్ ను సన్మానించిన భైంసా డివిజన్ ఆర్టిస్టులు.

ఫ్లెక్సీలను రద్దుచేసి ఉపాధి కల్పించాలని విన్నపం.

నిర్మల్ : లోకల్ గైడ్ :నూతనంగా ఎన్నికైన భైంసా మున్సిపాలిటీ చైర్మన్ తుముల దత్తాత్రిని వారి నివాసములో భైంసా డివిజన్ ఆర్టిస్ట్ యూనియన్ ఆధ్వర్యంలో చిత్ర (కళా)కారులు సోమవారం మర్యాదపూర్వకంగా కలిసి సన్మానించారు. శాలువా పుష్పగుచ్చాలతో సన్మానించి ఛత్రపతి శివాజి విగ్రహమును అందించి అభినందించారు. ఈ సందర్భంగా చిత్ర (కళ) కారులు మాట్లాడుతూ మీ గెలుపుతో పట్టణమంతా ఆనందించారని అన్నారు. ఫ్లెక్సీలు రావడంతో మా కళాకారుల ఉపాధి కోల్పోయామని, ఆవేదన వ్యక్తం చేశారు, ఫ్లెక్సీలను రద్దుచేసి మా కళాకారులకు ఉపాధి కల్పించాలని, పట్టణంలో పెయింటింగ్ పనులు కల్పించాలని కోరారు. ఈ సందర్భంగా చైర్మన్ తూముల దత్తాత్రి సానుకూలంగా స్పందించారు.ఈ కార్యక్రమంలో సూరి ఆర్ట్స్ భైంసా, శంకర్ ప్రభు ఆర్ట్స్ పార్డి (బి),లక్ష్మణ్ ఆర్ట్స్ కుబీర్, నరేంద్ర ఆర్ట్స్ లింబా(కె),గణు ఆర్ట్స్ వాలేగాం,సతీష్ ఆర్ట్ చాక్ పెల్లి, అహ్మద్ ఆర్ట్స్ భైంసా పి. డబ్ల్యూ పి ఏ ఏ రాష్ట్ర వాల్ పెయింటింగ్ ఎగ్జిక్యూటివ్ మేంబర్ గుద్దేటి ఆంజనేయులు, తదితరులు ఆర్టిస్టులు పాల్గొన్నారు.

## ఖమ్మంలో మినీ సరస్ మేళా ప్రారంభం

ఖమ్మం :లోకల్ గైడ్ :జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ, సెర్ప్ మరియు నాబార్డ్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న "సరస్ ఆజీవికా క్రాఫ్ట్స్ మినీ సరస్ మేళా" ను ఖమ్మం నగర మేయర్ శ్రీమతి పునుకొల్లు నీరజ సోమవారం ప్రారంభించారు.గ్రామీణ మహిళల స్వయం సహాయక సంఘ సభ్యులు తయారు చేసిన చేతి పనులు, హస్తకళా వస్తువులు, ఆహార పదార్థాలు తదితర ఉత్పత్తులను ఈ మేళాలో ప్రదర్శనతో పాటు అమ్మకాలకు ఉంచినట్లు నిర్వాహకులు తెలిపారు. గ్రామీణ మహిళలకు ఆర్థికంగా ఉపాధి అవకాశాలు కల్పించడమే ఈ మేళా ప్రధాన ఉద్దేశ్యమని మేయర్ పేర్కొన్నారు.ఈ మినీ సరస్ మేళా మార్చి 9 నుండి మార్చి 14 వరకు ప్రతిరోజూ ఉదయం 9 గంటల నుంచి రాత్రి 9 గంటల వరకు వి.డి.ఓస్ కాలనీ లోని ఆర్గానిక్ రైతు బజారు (ఏసీపీ కార్యాలయం పక్కన) వద్ద నిర్వహించబడుతుంది.ఈ కార్యక్రమంలో స్థానిక కార్పొరేటర్ మిక్కిలినేని మంజుల నరేందర్, మెప్మా సుజాత, డిఆర్డిఏ అధికారులు తదితరులు పాల్గొన్నారు. జిల్లా కలెక్టర్ మరియు జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ చైర్మన్ ఆధ్వర్యంలో ఈ మేళా నిర్వహిస్తున్నట్లు అధికారులు తెలిపారు.ఖమ్మం నగర ప్రజలు పెద్ద సంఖ్యలో వచ్చి గ్రామీణ మహిళల ఉత్పత్తులను కొనుగోలు చేసి ప్రోత్సహించాలని నిర్వాహకులు కోరారు.

# ప్రజల జీవన ప్రమాణాల మెరుగుదలకు బ్యాంకులు తోడ్పాటు అందించాలి

**అదనపు కలెక్టర్ శ్రీనివాస రెడ్డి**

**బ్యాంకర్లతో డీసీసీ, డి.ఎల్.ఆర్.సి. సమావేశం నిర్వహించిన అదనపు కలెక్టర్**




ఖమ్మం, మార్చి -09: లోకల్ గైడ్ :ప్రజల జీవన ప్రమాణాల మెరుగుదలకు బ్యాంకులు తోడ్పాటు అందించాలని అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డి అన్నారు.అదనపు కలెక్టర్, కలెక్టరేట్ ప్రజ్ఞ సమావేశ మందిరంలో సోమవారం బ్యాంకర్లతో డీసీసీ, డిఎల్ఆర్సి సమావేశం నిర్వహించారు.వ్యవసాయ రంగ రుణాల పంపిణీ, విద్యా రుణాలు, హౌసింగ్ రుణాలు, ఎంఎస్ఎంఈ రుణాల పంపిణీ, పీఎం విశ్వ కర్మ పథకం, పీఎం ఉపాధి కల్పన, ముద్ర పథకాల అమలు, స్వశక్తి మహిళా సంఘాల రుణ పంపిణీ లక్ష్యం వంటి పలు అంశాలపై అదనపు కలెక్టర్ బ్యాంకర్లతో చర్చించి పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డి మాట్లాడుతూ మూడవ త్రై మాసికం ముగిసే నాటికి ఆర్బిఐ మార్గదర్శకాల ప్రకారం జిల్లాలో ప్రయారిటీ రంగం నందు నిర్దేశించుకున్న రుణ పంపిణీ లక్ష్యంలో 78.53 శాతం చేరుకున్నట్లు అదనపు కలెక్టర్ తెలిపారు. ప్రయార్టీ రంగ రుణాల పంపిణీ అంశంలో ఆశించిన స్థాయిలో పురోగతి సాధించని బ్యాంకులు చివరి త్రైమాసికంలో లక్ష్యాలను చేరుకునేందుకు కృషి చేయాలన్నారు. ప్రైవేట్ రంగ బ్యాంకులు ప్రయార్టీ సెక్టార్ రుణ లక్ష్యాలు చేరుకోవాలని అదనపు కలెక్టర్ సూచించారు. 2025-26 ఆర్థిక సంవత్సరానికి జిల్లాలో 97 కోట్ల రూపాయల విద్య రుణాలు పంపిణీ చేయాలని లక్ష్యం పెట్టుకున్నప్పటికీ ఇప్పటి వరకు కేవలం 22.56 కోట్లు మాత్రమే పంపిణీ చేశామని అన్నారు. యువతకు, విద్యార్థులకు విద్య రుణాల పట్ల అవగాహన కల్పించాలని అదనపు కలెక్టర్ సూచించారు.పంట రుణాల పంపిణీలో బ్యాంకర్లు 74.57 శాతం పురోగతి సాధించారని, గత సమావేశంలో తీసుకున్న నిర్ణయం ప్రకారం వ్యవసాయ ఇన్ ఫ్రా రుణాల పంపిణీ కొంత మెరుగుపడి 46.66 శాతానికి చేరుకుందని, చివరి త్రైమాసికం ముగిసే లోపు వీలైనంత మేరకు అగ్రి ఇన్ ఫ్రా రుణాలు అందించాలని అన్నారు. వ్యవసాయ ఇన్ ఫ్రా పెంపుదలకు బ్యాంకులు ఎటువంటి రుణాలు మంజూరు చేస్తాయి, వాటిని ఎలా రైతులు వినియోగించుకోవాలో అవగాహన కల్పించాలని అదనపు కలెక్టర్ వ్యవసాయ అధికారులకు సూచించారు. ఎం.ఎస్.ఎం.ఈ లకు 2025-26 లో 2968.3 కోట్ల రుణాల పంపిణీ లక్ష్యం కాగా, డిసెంబర్ చివరి నాటికి 1800.27 కోట్ల రుణం పంపిణీ చేయడం జరిగిందని అన్నారు. యువతకు స్వయం ఉపాధి అవకాశాలు పెంచే పథకాలపై అవగాహన కల్పించి రుణాలు అందించాలని అన్నారు. డిసెంబర్ చివరి నాటికి పీఎంఈజిపి క్రింద 211 యూనిట్లను మార్జిన్ మనీ 10 కోట్ల 62 లక్షలతో ఏర్పాటు చేయడం ద్వారా 2321 మందికి ఉపాధి అవకాశాలు లభించాయని తెలిపారు.మెప్మా ద్వారా ఎం.సి.పి. జనరేట్ చేసిన మహిళా సంఘాలకు రుణ పంపిణీ ప్రక్రియ బ్యాంకర్లు పూర్తి చేయాలన్నారు. జిల్లాలో స్వశక్తి మహిళా సంఘాల ఎన్.పి.ఏ. 1.89 ఉందని, దీనిని తగ్గించేందుకు చర్యలు తీసుకోవాలని, రుణ రికవరి నోటిసులు జారీ చేయాలని, మొండి బకాయిల వసూళ్లకు పటిష్ట కార్యాచరణ అమలు చేయాలని అదనపు కలెక్టర్ ఆదేశించారు. పీఎం స్వానిధి క్రింద వీధి వ్యాపారులకు సకాలంలో రుణాల పంపిణీ పూర్తి చేయాలన్నారు.పీఎం విశ్వకర్మ పథకం సంబంధించి శిక్షణ అందించిన తర్వాత బ్యాంకుల వద్ద పెండింగ్లో ఉన్న 169 అభ్యర్థులకు రుణం అందించేందుకు అవసరమైన కార్యాచరణ చేపట్టాలన్నారు.అనంతరం అదనపు కలెక్టర్ 2026-27 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి పొటెన్షియల్ లింక్డ్ క్రెడిట్ ప్లాన్ ను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఎల్డిఎం రవిప్రసాద్, ఈడి ఎస్సీ కార్పొరేషన్ నవీన్ బాబు, ట్రైబల్ వెల్ఫేర్ డిప్యూటీ డైరెక్టర్ ఎన్. విజయలక్ష్మీ, పరిశ్రమల శాఖ ఏడి ఈ. నకుల్ రెడ్డి, డీఎస్సీఓ ఏపీఎం జె. సరస్వతి, ఆర్‌బీఐ ఎల్‌డీఓ గోమతి, నాబార్డ్ డీడీఎం సుజీత్ కుమార్, వివిధ బ్యాంకుల కంట్రోలర్లు, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# ప్రజావాణి అర్జీలను పెండింగ్ లో పెట్టకుండా ఎప్పటికప్పుడు పరిష్కరించాలి-

**జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) కె.చంద్రా రెడ్డి.**



రంగారెడ్డి జిల్లా బ్యూరో, ( లోకల్ గైడ్ ): ప్రజావాణి లో వచ్చిన అర్జీలను పెండింగ్ లో పెట్టకుండా ఎప్పటికప్పుడు పరిష్కరించాలని రంగారెడ్డి జిల్లా అదనపు కలెక్టర్ కే. చంద్రారెడ్డి అన్నారు. సోమవారం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయ సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి జిల్లాలోని వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన ఫిర్యాదుదారులు అందజేసిన అర్జీలను జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) కె.చంద్రా రెడ్డి జిల్లా రెవెన్యూ అధికారి సంగీతతో కలసి స్వీకరించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ ప్రజా సమస్యల సత్వర పరిష్కారం కోసం నిర్వహిస్తున్న ప్రతి సోమవారం ప్రజావాణి కార్యక్రమంలో ప్రజలు అందించే వినతులను సంబంధిత శాఖల జిల్లా అధికారులు తక్షణమే స్పందిస్తూ వెంటనే పరిష్కరించాలని ఆదేశించారు. అర్జీలను పెండింగ్ లో పెట్టకుండా ఎప్పటికప్పుడు పరిశీలన జరుపుతూ పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు.రెవెన్యూ శాఖ 19, ఇతర శాఖలకు 80, మొత్తం 99 దరఖస్తులు అందాయి. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల జిల్లా అధికారులు, మున్సిపల్ అధికారులు, మండల తహశీల్దారులు, కలెక్టరేట్ సూపరింటెండెంట్లు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



## భారత కమ్యూనిస్టు పార్టీ ఆధ్వర్యంలో మండల సమితి సమావేశం.




మిర్యాలగూడ మార్చి 9 (లోకల్ గైడ్ తెలంగాణ)భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ మండల సమితి సమావేశం వై పద్మ అధ్యక్షతన జరిగింది . ఈ సమావేశానికి సిపిఐ పార్టీ జిల్లా కార్యవర్గ సభ్యులు బంటు వెంకటేశ్వర్లు ముఖ్య అతిథులుగా మాట్లాడుతూ భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ పేద ప్రజల పక్షాన ఉండి వారి సమస్యల పట్ల అనునిత్యం ప్రజా పోరాటాలు నిర్వహిస్తుందని వారన్నారు కేంద్ర ప్రభుత్వం నిత్యవసర వస్తువుల ధరలు అదుపు చేయడంలో ఘోరంగా వైఫల్యం చెందిందని సామాన్య మానవుడు ఏమి కొనేటట్టు లేదు ఏం తినేటట్లు లేదు అన్న చందంగా నిత్యవసర వస్తువుల ధరలు రోజురోజుకు విపరీతంగా పెరిగిపోతున్నాయని ఆవేదన వ్యక్తం చేసినారు ఈరోజు కేంద్ర ప్రభుత్వం గ్యాస్ ధరలు అదుపు చేయకుండా రేట్లు పెంచడం ఎంతవరకు సమంజసం అని వారన్నారు అదేవిధంగా రాష్ట్ర ప్రభుత్వం ఇందిరమ్మ ఇండ్లను మొదటి కేసులు కొంతమందికి ఇల్లు రావడం జరిగినది ఇప్పటికీ గ్రామీణ ప్రాంతాలలో ఇండ్లు నిర్మాణం చేసుకొనుటకు చాలామంది ఎదురుచూస్తున్నారు వెంటనే యుద్ధ ప్రాతిపదిక పైన గ్రామీణ ప్రాంతాలకు ఇందిరమ్మ ఇండ్లు వచ్చే విధంగా చూడాలని వారన్నారు మన మిర్యాలగూడ ప్రాంతానికి ఆనుకొని ఉన్న పందిళ్ళపల్లి చెరువు ను మినీ ట్యాంక్ బండ్ చేస్తామని గత ప్రభుత్వం కొంత బడ్జెట్ శాంక్షన్ చేసింది మరి ఈ ప్రభుత్వం వచ్చిన కానుంచి ఆ మినీ ట్యాంక్ బండి విషయంలో చొరవ తీసుకొని చెరువు చుట్టూ రోడ్డు నిర్మాణం చేయాలని వారన్నారు గతంలో చెరువు చుట్టూ హద్దురాలు బాధటం జరిగిందని ఆ హద్దురాలను చెరువు కానుకోనున్నటువంటి రైతులు పుక్కిళ్ల ద్వారా హద్దురాలను తొవ్వి చెరువు లోపటికి బాతినారని వారన్నారు వెంటనే మరల చెరువు చుట్టూ కొలతలు వేసి 40 సంవత్సరాల క్రితం చెరువు ఉన్నదో ఆ హద్దుల ద్వారా చెరువు చుట్టూ రింగ్ రోడ్డు వేయవలసిన బాధ్యత ఈ ప్రభుత్వంపై ఉన్నదని వారన్నానేను.రు అవసరమనుకుంటే హైడ్రా ద్వారా చెరువును ట్రాన్సక్షన్స్ వాళ్ళు ఎవరైతే ఉన్నారో ఆక్రమించుకున్నటువంటి చెరువును తొలగించాలని వారు అన్నారు యూరియాను ఆన్లైన్ ద్వారా బుకింగ్ యాప్ ను రద్దు చేయాలని నేరుగా అధికారుల ద్వారా రైతులకు యూరియా అందించాలని వారు అన్నారు ఈ సమావేశంలో రైతు సంఘం జిల్లా సహాయ కార్యదర్శి బిల్లా కనకయ్య సిపిఐ పార్టీ మండల కార్యదర్శి అంజనపల్లి రామలింగం మహిళా సమైక్య నాయకురాలు ఎర్రబోతు పద్మ, ఎస్కే షమీం,బంటు రాజేశ్వరి,గోగుల యాదగిరి, గువ్వల మట్టయ్య, సాలె జగన్, లక్ష్మమ్మ,సైదమ్మ, తదితరులు పాల్గొన్నారు.

## మియాపూర్‌లో అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు



శేరిలింగంపల్లి, (లోకల్ గైడ్ ప్రతినిధి కృష్ణ): మియాపూర్ డివిజన్‌లో అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని యలమంచి ఉదయ్ కిరణ్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి పలు కాలనీలకు చెందిన మహిళలు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు. ఈ సందర్భంగా సంగీతం, సామాజిక సేవ, ఐటీ, న్యాయ వృత్తి తదితర రంగాలలో ప్రతిభ కనబరిచిన సుమారు 60 మంది మహిళలను శాలువాలతో సత్కరించి "మహిళా ప్రతిభా పురస్కారాలు" అందజేశారు. అనంతరం కేక్ కటింగ్ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా యలమంచి ఉదయ్ కిరణ్ మాట్లాడుతూ.. సమాజ అభివృద్ధిలో మహిళల పాత్ర కీలకమని, మహిళల సంక్షేమానికి తాను ఎల్లప్పుడూ అండగా ఉంటానని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాలనీ ప్రతినిధులు, మహిళలు, ట్రస్ట్ సభ్యులు కార్యక్రమంలో కాలనీ అసోసియేషన్ ప్రతినిధులు ఎండి షా, భాస్కర్ రెడ్డి, లోకేష్, కేశవ్, ప్రసాద్, రమేష్, శంకర్, రాణి, కవిత, శశి. యలమంచి నవ్యశ్రీ తో పాటు టీమ్ సభ్యులు శరత్, రాధాకృష్ణ, రమేష్, వంశీ, ప్రవీణ్, రాజేష్ చౌదరి, నాగసాయి, సాయి నిఖిల్, రాజేష్, సతీష్, వినోద్, నాని, వినయ్, శివ తదితరులు హాజరయ్యారు. ఈ కార్యక్రమం మహిళా సాధికారత, ఐక్యతను పెంపొందించే దిశగా విజయవంతంగా నిర్వహించారు.

## శీతాకాల ప్రత్యేక శిబిరం. పరిసరాల పరిశుభ్రత




మిర్యాలగూడ మార్చి 9 (లోకల్ గైడ్,తెలంగాణ ) కేఎన్ఎం ప్రభుత్వ డిగ్రీ కళాశాల మిర్యాలగూడెం ఎన్ఎస్ఎస్ యూనిట్ 1 ఎన్ఎస్ఎస్ యూనిట్ 2 ఆధ్వర్యంలో శీతాకాల ప్రత్యేక శిబిరం మూడవ రోజు మిర్యాలగూడ మండలం గూడూరు కృష్ణాపురం గ్రామాలలో మురుగు కాలువల పరిశుభ్రత చర్యలు క్లీన్ అండ్ గ్రీన్ ప్రోగ్రామ్ నిర్వహించడం జరిగింది గూడూరు కార్యక్రమంలో భాగంగా గ్రామ సర్పంచ్ కృష్ణయ్య గారు ముఖ్యఅతిథిగా పాల్గొని విద్యార్థుల శ్రమశక్తి ద్వారానే పల్లెల అభివృద్ధి సాధ్యమని గ్రామాల్లో అపరిశుభ్రమైన సమస్యలన్నీ వేగంగా పరిష్కారం కావడానికి విద్యార్థుల సేవలు అమూల్యమని వారు అభివర్ణించారు ఈ కార్యక్రమంలో గ్రామ ఉపసర్పంచ్ సత్యం కళాశాల ప్రిన్సిపల్ భీమర్జున్ రెడ్డి, నాగరాజు, డాక్టర్ రవీందర్. ప్రవీణ్ రెడ్డి,శ్రీను, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్స్ శ్రీనివాసరావు డాక్టర్ స్వప్న కళాశాల అధ్యాపక అధ్యాపకేతరులు ఎన్ఎస్ఎస్ వాలంటరీలు పాల్గొన్నారు.

## వేములపల్లి మండలంలోని శెట్టిపాలెం గ్రామంలో. ఇందిరమ్మ ఇళ్ళు, సీసీ రోడ్లు ప్రారంభించిన.

ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి



మిర్యాలగూడ మార్చి 9 (లోకల్ గైడ్ తెలంగాణ) వేములపల్లి మండలం శెట్టి పాలెం గ్రామంలోని లబ్ధిదారుల పలు నూతన ఇందిరమ్మ ఇళ్ళను శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి, ఎమ్మెల్సీ శంకర్ నాయక్ రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు.ఈ సందర్భంగా లబ్ధిదారులు వారి కుటుంబ సభ్యులు ప్రజా ప్రభుత్వానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేసారు.. అనంతరం పలు సీసీ రోడ్డు పనులకు కొబ్బరికాయ కొట్టి ప్రారంభించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రజా ప్రభుత్వం ఏర్పాటైనా రెండున్నర సంవత్సరాలలో మన మిర్యాలగూడ నియోజకవర్గంలో 3500 ఇందిరమ్మలి ఇళ్లను నిర్మించి పేద కుటుంబాల సొంత ఇంటి కలను నెరవేర్చాము అని అన్నారుఅతిత్వరలోనే మిర్యాలగూడ పట్టణంలో కూడా 2500 ఇళ్లకులి శ్రీకారం చుట్టబోతున్నాము అని అన్నారు..గత ప్రభుత్వంలో పేద ప్రజల సంక్షేమం పక్కకు పెట్టి కమిషన్ ల కోసం రాష్టాన్ని అప్పుల కుప్పగా చేసింది అని అన్నారు.. ప్రజా ప్రభుత్వంలో పేద కుటుంబాలకు సన్నబియ్యం, నూతన రేషన్ కార్డులు, 200 యూనిట్ల ఉచిత విద్యుత్, ఇందిరమ్మ ఇళ్ళు లాంటి అనేక సంక్షేమాలను పేద ప్రజలకు అందించి వారి అందరి ఆశీస్సులతో మొన్న జరిగిన సర్పంచ్ ఎన్నికల్లో, నిన్న జరిగిన మున్సిపాలిటీ ఎన్నికల్లో ప్రజా ప్రభుత్వానికి నిరాజనాలు పలికి అధిక స్థానాల్లో ఆశీర్వధించారు అని అన్నారు.ఈ కార్యక్రమంలో గ్రామ శాఖ, మండల నాయకులు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు..



## తెలంగాణ ఉద్యమంలో 'దరువు' పాత్ర అభినందనీయం

-టీయూడబ్ల్యూజే రాష్ట్ర అధ్యక్షుడు విరాహత్ అలీ




హైదరాబాద్, (లోకల్ గైడ్ ప్రతినిధి కృష్ణ): తెలంగాణ ఉద్యమ సమయంలో ఆత్మబలిదానాలు చేసిన విద్యార్థుల త్యాగాలను ప్రపంచానికి తెలియజేయడం లో, పాలకుల కళ్లు తెరిపించ డంలో దరువు సాంస్కృతిక వేదిక చేసిన కృషి అభినంద నీయమని తెలంగాణ స్టేట్ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్స్ (టీయూడబ్ల్యూజే) రాష్ట్ర అధ్యక్షుడు కె.విరాహత్ అలీ అన్నారు. ఉత్తమ సాహిత్యం, ఆలోచింపజేసే పాటల ద్వారా తెలంగాణ సమాజంలో ఉద్యమ చైతన్యం కలిగించడంలో ఈ సంస్థ కీలక పాత్ర పోషించిందని ఆయన కొనియాడారు. దరువు సాంస్కృతిక సంస్థ 25 సంవత్సరాలు పూర్తిచేసుకున్న సందర్భంగా ఏప్రిల్‌లో నిర్వహించనున్న దరువు జాతర కార్యక్రమానికి సంబంధించిన పోస్టర్ ఆవిష్కరణ సోమవారం హైదరాబాద్‌లోని బషీర్‌బాగ్ ప్రెస్ క్లబ్‌లో జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన విరాహత్ అలీ మాట్లాడుతూ..ఇరవై ఐదేళ్ల క్రితం పోరాటాల గడ్డ అయిన సిద్ధిపేట ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఆవిర్భవించిన దరువు సంస్థ, ఉస్మానియా యూనివర్సిటీతో పాటు తెలంగాణలోని అనేక విశ్వవిద్యాలయాలలో వేలాది మంది విద్యార్థులలో ఉద్యమ చైతన్యం నింపి, లక్షలాది మంది ప్రజల ఆదరణ పొందిందని తెలిపారు. సంస్థ వ్యవస్థాపక అధ్యక్షుడు దరువు ఎల్లన్న మాట్లాడుతూ..దరువు సాంస్కృతిక వేదికకు 25 ఏళ్లు పూర్తయిన సందర్భంగా "దరువు జాతర" పేరిట ఏప్రిల్ 20న హైదరాబాద్‌లోని రవీంద్ర భారతిలో భారీ సాంస్కృతిక సభ నిర్వహించనున్నట్లు చెప్పారు. సంస్థ అధ్యక్షుడు దరువు అంజన్న మాట్లాడుతూ.. ఈ కార్యక్రమానికి పలువురు కళాకారులు, ఉద్యమకారులు, ప్రముఖులు హాజరుకానున్నట్లు వెల్లడించారు. ఈ కార్యక్రమంలో దరువు సంస్థ ప్రతినిధులు దుర్గం భాస్కర్, వరంగల్ రవి, దరువు రమేష్, తిరుమల, అందె కృష్ణ, కిందిపాక యాదగిరి, తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత అరెస్ట్



(ఖమ్మం: లోకల్ గైడ్)ఖమ్మం జెడ్పీ సెంటర్ లో ఆందోళన చేస్తున్న కల్వకుంట్ల కవిత గారితో పాటు ధర్మ సమాజ్ పార్టీ అధ్యక్షుడు విశారదన్ మహరాజ్, వెలుగుమట్ల బాధితుల అరెస్ట్‌మహిళా కానిస్టేబుళ్లు లేకుండానే కవిత గారితో పాటు పలువురు మహిళల అరెస్టు.. పోలీసుల తీరుపై ఆగ్రహం వ్యక్తం చేసిన జాగృతి నాయకులు సిద్దిక్ మరియు ఆరిఫ్ ఖమ్మం రూరల్ పోలీస్ స్టేషన్ తరలిపు

## టీడబ్ల్యూజేఎఫ్ ఏ రాజకీయ పార్టీకి అనుబంధం కాదు

జర్నలిస్టుల సమస్యలపై

పోరాటం కొనసాగుతుంది..మామిడి సోమయ్య



హైదరాబాద్,(లోకల్ గైడ్) తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్ (టిడబ్ల్యూజేఎఫ్) ఏ రాజకీయ పార్టీకి లేదా ఏ మీడియా సంస్థకు అనుబంధం కాదని ఆ సంఘం వ్యవస్థాపక అధ్యక్షుడు, రాష్ట్ర కన్వీనర్ మామిడి సోమయ్య స్పష్టం చేశారు. సంఘంపై కొందరు చేస్తున్న తప్పుడు ప్రచారాలను ఆయన తీవ్రంగా ఖండించారు. సోమవారం హైదరాబాద్‌లో నల్గొండ జిల్లాకు చెందిన సీనియర్ జర్నలిస్ట్ గోలి విజయకుమార్‌తో పాటు పలువురు జర్నలిస్టులు టిడబ్ల్యూజేఎఫ్‌లో చేరగా, వారికి మామిడి సోమయ్య సభ్యత్వం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..జర్నలిస్టులను అయోమయానికి గురి చేయడానికే కొందరు ఈ సంఘం తమదేనని తప్పుడు ప్రచారం చేస్తున్నారని, అలాంటి ప్రచారాలను జర్నలిస్టులు నమ్మవద్దని కోరారు. సంఘం వ్యవస్థాపక సభ్యులు రాష్ట్రంలోని అన్ని జిల్లాలలో పర్యటిస్తూ సంఘం బలోపేతానికి కృషి చేస్తున్నారని తెలిపారు. అయితే కొందరు మాజీ నాయకులు సంఘాన్ని విచ్ఛిన్నం చేయడానికి ప్రయత్నిస్తున్నారని ఆయన ఆరోపించారు. అన్ని జిల్లాలలో మహాసభలను త్వరితగతిన పూర్తి చేసి, త్వరలో రాష్ట్ర మహాసభలను భారీ స్థాయిలో నిర్వహించాలని నిర్ణయించినట్లు తెలిపారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి రెండేళ్లు గడిచినా జర్నలిస్టుల ప్రధాన సమస్యలు ఇంకా పరిష్కారం కాలేదని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ప్రత్యేకంగా జర్నలిస్టులకు కొత్త అక్రిడేషన్ కార్డులు ఇవ్వడంలో రాష్ట్ర ప్రభుత్వం విఫలమైందని విమర్శించారు. సిఎం రేవంత్ రెడ్డి తక్షణమే స్పందించి జర్నలిస్టుల సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో రాష్ట్రవ్యాప్తంగా జర్నలిస్టుల ఉద్యమానికి టిడబ్ల్యూజేఎఫ్ సిద్ధమవుతుందని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఫెడరేషన్ రాష్ట్ర కో-కన్వీనర్ తన్నీరు శ్రీనివాస్, హైదరాబాద్ జిల్లా కన్వీనర్ రవికుమార్, సూర్యాపేట జిల్లా అధ్యక్షుడు పాల్వాయి జానయ్య తదితరులు పాల్గొన్నారు.

## భారీ ఎత్తున గంజాయి పట్టివేత



శంషాబాద్, మార్చి 9: ( లోకల్ గైడ్;:శంషాబాద్ ఎయిర్పోర్టులో కస్టమ్స్ అధికారులు భారీఎత్తున గంజాయి స్వాధీనం చేసుకున్నారు. ఈ ఘటన సోమవారం వెలుగు చూసింది. అధికారుల వివరాలు ప్రకారం... హవోయ్ వయా కౌలాలంపూర్ టు హైదరాబాద్ వచ్చిన ఎయిర్ ఏషియా-విమానం ఎ కె 069 లో నుంచి దిగిన ఇద్దరు ప్రయాణికులపై అనుమానం రావడంతో వారిని అదుపులోకి తీసుకొని విచారించారు తనిఖీ చేశారు. వారి వద్ద 9.10 కిలోల గంజాయి లభించింది. దీని విలువ 3.18 కోట్లు ఉంటుందని అంచనా. ఈ మేరకు వారిద్దరిని అరెస్టు చేసి కేసు చేస్తున్నట్లు తప్పక సరికాదు తెలిపారు.

## గ్రామ అభివృద్ధి ప్రజా ఆరోగ్యమే నా లక్ష్యం

-ప్రజా పాలన -ప్రగతి ప్రణాళిక లో చీపురు పట్టిన సర్పంచ్ టోనీ

-సీజనల్ వ్యాధుల నుండి ముందస్తు తగుచర్యలు



ఖమ్మం జిల్లా, కారేపల్లి : లోకల్ గైడ్, మార్చి 9 : కారేపల్లి మండలం కారేపల్లి సర్పంచ్ మేదరి వీర ప్రతాప్ ( టోనీ ) రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, పంచాయతీ రాజ్, గ్రామీణ అభివృద్ధి శాఖ మంత్రి , జిల్లా కలెక్టర్, ఎమ్మెల్యే మాలోత్ రాందాస్ నాయక్ చే ప్రతిష్టమ్మకంగా చేపట్టిన గ్రామ పంచాయతీ లా అభివృద్ధి కై 99 రోజుల కార్యాచరణ ప్రణాళికలో భాగంగా సర్పంచ్ టోనీ సోమవారం నాడు పంచాయతీ పాలకవర్గం సభ్యులతో స్థానిక అంబేద్కర్ సెంటర్ నుండి డోర్నకల్ బైపాస్ రహదరిలో గా గంగమ్మ తల్లీ గుడి ముందున్న రహదారికీ ఇరువైపులా చెత్త చెదారం , ముళ్ళ పొదలను సర్పంచ్ టోనీ చేతికీ కొడవలి, చీపురు పట్టి పాలకవర్గం సభ్యులతో ఉద్పటం జరిగింది. అదేవిధంగా రానున్న వర్ష కాలాన్ని దృష్టిలో పెట్టుకోని 99 వ రోజుల ప్రోగ్రాం లో ప్రణాళికగా రహదారుల వెంబడి ఉన్న బ్రిడ్జి పైపులైన్ లో ఆగివున్న వ్యర్థలను క్లీన్ చేయింఛీ కాలువలను జె సీ బి సహాయంతో మురుగు నీరు రహదారుల వెంబడి ఆగకుండా కాలువను నేర్పించడం జరిగింది. పెద్ద పెద్ద ముళ్ళ పొదలను శుభ్రం చేయించి రహదారి వెంబడి ప్రయాణం చేసే బాటసారులతో అభినందనలు స్వీకరిస్తూ ఏమాత్రం తలోగ్గకుండా గ్రామ అభివృద్దే , ప్రజల ఆరోగ్యమే నాకు ముఖ్యం అంటూ చేతిలో చీపురు పట్టి రహదారి వెంబడి శుభ్రంగా ఉండే విధంగా సభ్యులచే పని పూర్తి చేసినాడు. ఈ కార్యక్రమం లో గ్రామ పంచాయతీ కార్యదర్శి గుగులోత్ నెహ్రు, పాలకవర్గ సిబ్బంది , పంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## బైక్ ఢీకొనడంతో వ్యక్తి మృతి బాధితుల వద్దకే వెళ్లి ఎఫ్ ఐ ఆర్ నమోదు

సిఐ శివ శంకర్



నారాయణపేట మార్చి 9:(లోకల్ గైడ్ ):నారాయణపేట మండలం లోని షేర్నపల్లి గ్రామానికి చెందిన గోవిందోళ్ల నర్సింగప్ప (47) రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన ఘటన జరి గింది.దాంతో బాధితులఇంటి వద్దకే వెళ్లి పోలీసులు ఎఫ్ ఐ ఆర్ నమోదు చేశారు.కుటుం బ సభ్యులు తెలిపిన వివరా ల ప్రకారం నర్సింగప్ప రోజు వారీ కూలీ పనుల కోసం కొల్లంపల్లి గ్రామానికి వెళ్లి తిరిగి వస్తుండగా ఈనెల 8 సాయంత్రం సుమారు 6:30 గంటలకు కొల్లంపల్లి స్టేజి సమీపంలోని వడెప్ప అన్న పూర్ణ రైస్ మిల్ వద్ద రోడ్డుపై నడుచుకుంటూ వెళ్తుండగా, నారాయణపేట నుండి వచ్చి న స్ప్లెండర్ ప్లస్ బైక్ (టీఎ0 6ఖీణ 7563) అతివేగంగా వచ్చి వెనుక నుండి ఢీకొట్టింది.ఈ ప్రమాదంలో నర్సింగప్ప తలకు తీవ్ర గాయాలు కావడంతో మొద ట నారాయణపేట ప్రభుత్వ ఆసుపత్రికి, అనంతరం మెరు గైన చికిత్స కోసం మహబూ బ్‌నగర్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా సోమవారం ఉదయం సుమారు 6:30 గంటలకు చికిత్స పొందుతూ మృతి చెందారు. బైక్ నడిపి న వ్యక్తి నారాయణపేటకు చెందిన శ్రీనుగా గుర్తించినట్లు కుటుంబ సభ్యులు తెలిపా రు.ఈ ఘటనపై సమాచారం అందుకున్న నారాయణపేట సర్కిల్ ఇన్స్పెక్టర్ శివశంకర్, రూరల్ ఎస్సై రాముడు సంఘటన స్థలానికి వెళ్లి బాధిత కుటుంబ సభ్యుల నుండి ఫిర్యాదు స్వీకరించి ఆన్-సైట్‌లోనే ఎఫ్ ఐ ఆర్ నమోదు చేసి కేసును బి ఎం ఎస్ చట్టం కింద నమోదు చేసినట్లు తెలిపారు.పోలీస్ స్టేషన్‌కు రాలేని పరిస్థితిలో ఉన్న బాధితుల వద్దకే వెళ్లి ఎఫ్ ఐ ఆర్ నమోదు చేయ డం ద్వారా న్యాయం ఆల స్యం కాకుండా చర్యలు తీసు కున్నామని, ప్రజలకు ఎలాం టి సమస్య వచ్చినా వెంటనే స్పందించడం పోలీస్ శాఖ బాధ్యత అని అధికారులు తెలిపారు.ప్రజల భద్రత కోసం నారాయణపేట జిల్లా పోలీసులు ఎప్పుడూ సిద్ధం గా ఉంటారని, అవసరమైన సందర్భాల్లో స్వయంగా ప్రజల వద్దకే వెళ్లి న్యాయం జరిగేలా చర్యలు తీసుకుం టామని తెలిపారు.

# పాలకొండ పెద్ద చెరువును చేరబట్టారు..!

- రోజురోజుకీ కుచించుకుపోతున్న చెరువు ఆయకట్టు
- చెరువు శిఖం భూమిని వ్యవసాయ భూమిగా మార్చే ప్రయత్నం చేస్తున్న కొందరు
- నిమ్మకు నీరెత్తినట్టు వివరిస్తున్న ఇరిగేషన్ అధికారులు
- బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో ప్రారంభమైన ఆక్రమణలు ఇంకా కొనసాగుతున్న పరిస్థితి
- ఇరు పార్టీల మధ్యలోకారి ఒప్పందమా లేక ప్రజలను మభ్యపెట్టే ప్రయత్నమా
- చెరువు ఆక్రమణ విషయమై జిల్లా కలెక్టర్ కు ఫిర్యాదు చేసిన తెలంగాణ ముదిరాజ్ మహాసభ అధ్యక్షులు మెట్టుకాడి ప్రభాకర్
- ఎంతటి వారినైనా ఎంత రాజకీయ పలుకుబడి ఉన్న వదలబోమని ప్రకటన




మహబూబ్ నగర్ మార్చ్ 9 (లోకల్ గైడ్ ప్రతినిధి జీవి గౌడ్) ప్రభుత్వాలు మారుతున్నాయి ఎమ్మెల్యేలు మారుతున్నారు కానీ అక్రమార్కులు తమ పని తాము చేసుకుంటూ వెళు తున్నారు.ఎమ్మెల్యే ఎవరు వచ్చినా అధికారం ఎవరిది ఉన్నా కూడా తమ మాటే విధంగా నడుచుకుంటూ తమ మాటే శాసనం అన్న చందంగా ముందుకు సాగుతున్నారు. దానికి ఉదాహరణ మహబూబ్ నగర్ కార్పొరేషన్ పరిధిలోని ఎనిమిదవ డివిజన్ పరిధిలోకి వచ్చే పాలకొండ పెద్ద చెరువు ఆక్రమణ. వివరాల్లోకి వెళితే తెలంగాణ ముదిరాజ్ మహాసభ జిల్లా అధ్యక్షులు మెట్టు కాడి ప్రభాకర్ సోమవారం ప్రజావాణి సందర్భంగా మహబూబ్నగర్ జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్ కార్యాలయంలో చెరువుల ఆక్రమణ విషయమై అందులోనూ ముఖ్యంగా పాలకొండ పెద్ద చెరువు ఆక్రమణ విషయమై ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా 119.01 ఎకరాలు ఆయకట్టు ఉన్న పెద్ద చెరువు ప్రతిరోజు ఆక్రమణకు గురవుతూ కూచించకపోతోంది అంటూ ఫిర్యాదులో పేర్కొన్నారు. చెరువుకు చుట్టుపక్కల కూడా కొంతమంది అక్రమార్కులు చెరువుని వ్యవసాయ భూమిగా మార్చే ప్రయత్నం చేస్తున్నారు అంటూ ఫిర్యాదు చేశారు. వెంటనే సంబంధిత ఇరిగేషన్ అధికారులు కానీ



ప్రజా ప్రతినిధులు కానీ స్పందించి తగు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో తెలంగాణ ముదిరాజ్ మహాసభ ఆధ్వర్యంలో తీవ్ర ఆందోళన కార్యక్రమాలు చేయడం జరుగుతుందని హెచ్చరించారు. అక్రమార్కులు చెరువులను ఆక్రమిస్తూ మత్స్యకారులకు ఉపాధి లేకుండా చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. పాలకొండ పెద్ద చెరువుతోపాటు బోయపల్లి లోని కొత్తచెరువు, అడివాని కుంట, కొత్త కుంట,మల్లమ్మ కుంట,వడ్డం చెరువు, భూసోనికుంట, గాండ్లోని చెరువు,మహబూబ్నగర్ పట్టణ పరిధిలోని ఈర్లకుంట, ఎర్రకుంట,పెద్ద చెరువు, పాలకొండ పరిధిలోని పటేల్ చెరువు,ఉర చెరువు,ఎదిర శివారులోని ఊరకుంట, వల్యానికుంట,చంచల్ కుంట, చిన్నవానికుంట,రవి కుంట టక్కన్న కుంట,తుర్కకుంట,డివిటిపల్లి శివారులోని సల్లకుంట, అప్పన్నపల్లి శివారులోని గంగోసుగుంట,కొత్త కుంట, సిరిపోని కుంట,ఏనుగొండ శివారులోని చిప్పడోని పల్లి కుంట,కోరం గడ్డ కుంట,మంగలికుంట మార్జేరికుంట,మోదంకుంట తదితర చెరువులు కూడా పూర్తిస్థాయిలో ఆక్రమణకు గురవుతున్నాయని ఫిర్యాదు చేశారు వెంటనే ఆక్రమణదారులపై తగు చర్యలు తీసుకుని చెరువులను కాపాడాలని ఈ సందర్భంగా కోరారు.

Edited, Printed, Published & Owned by CH.RAM REDDY Published from CRR publications, D.No.1-144/1, Near Apple Hospital Mothinagar, Balanagar Mandal, Ranga Reddy Dist.Telangana State and printed atGayatri Printers, near Apple Hospital Mothinagar, Balanagar Mandal, Rangareddy Dist,Telangana state.RNI NO:APBIL/2013/50718 Editor CH.RAM REDDYEMAIL: Localguide9999@gmail.com eb:www.localguidenews.com,contact:8977761499